WWW.SAKSHYAM.COM

ప్రజాహితమే మా అభిమతం

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
ఆదివారం, 30 మార్చి 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 89
పేజీలు: 08 | వెల: రూ.2:00



పాఠకులకు, ప్రకటనకర్తలకు , శ్రేయోభిలాషులకు

## ఉగాది శుభాకాంక్షలు

ఉగాది సందర్భంగా నేడు పత్రికా కార్యాలయానికి సెలవు. కావున రేపు(సోమవారం) సంచిక వెలువడదు. పునర్దర్శనం మంగళవారం.



## ఆఫ్‌షోర్ మైనింగ్ అనుమతులు వద్దు

### ప్రధాని మోడీకి రాహుల్ లేఖ

న్యూఢిల్లీ,మార్చి29(సాక్ష్యం): ఆఫ్‌షోర్ మైనింగ్ అనుమతిపై లోక సభా ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ లీడర్ రాహుల్‌గాంధీ ప్రధాని మోదీకి లేఖ రాశారు. కేరళ, గుజరాత్, అండమాన్ నికోబార్ దీవుల తీరం వెంబడి ఆఫ్‌షోర్ మైనింగ్‌కు అనుమతి ఇవ్వాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు- లేఖలో పేర్కొన్నారు. కేంద్రం నిర్ణయంతో లక్షలాది మంది మత్స్యకారుల జీవనోపాధి, జీవన విధానంపై

మిగతా 2 లో..



## రెండురోజుల్లో రైతు భరోసా నిధులు జమ

### ఖమ్మంలో వ్యవసాయమంత్రి తుమ్మల వెల్లడి

ఖమ్మం,మార్చి29(సాక్ష్యం): మరో రెండు రోజుల్లో రైతు భరోసా నిధులు 90 శాతం మంది రైతుల ఖాతాల్లో జమ అవుతాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు చెప్పారు. శనివారం మంత్రి ఖమ్మంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, హైదరాబాద్ ఓఆర్ఆర్ లోపల వ్యవసాయ భూములు

మిగతా 2 లో..

# హిమాచల్ నుంచి విద్యుత్ కొనుగోళ్లు

### సీఎం సుఖ్వీందర్ సమక్షంలో ఎంవోయూ
### నిరంతరంగా విద్యుత్ లభ్యతే కారణమన్న భట్టి



సిమ్లా,మార్చి29(సాక్ష్యం): తెలంగాణలో వేగంగా పెరుగుతోన్న విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని అవసరమైన విద్యుత్ కొనుగోలుకు ప్రభుత్వం సిద్దమయ్యింది. ఈ మేరకు హిమాచల్‌తో ఒప్పందాన్ని చేసుకుంది. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఛత్తీస్‌ఘడ్‌తో ఒప్పందం చేసుకోగా ఇప్పుడు హిమాచల్‌తో ప్రభుత్వం ఎంవోయూ కుదుర్చుకుంది. తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ- 2025' ప్రకారం పర్యావరణ పరిరక్షణకు హిమాచల్ ప్రదేశ్‌తో విద్యుత్ ఒప్పందం చేసుకోవడం జరిగిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. విద్యుత్ భద్రతను పెంచుకునే అంశంలో రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్ర భాగస్వామ్యంతో ఆర్థికంగా మేలైనది, స్వచ్ఛమైన విద్యుత్‌ను పొందేందుకు ఈ ఒప్పందం గొప్ప ముందడుగన్నారు. శనివారం ఆయన హిమాచల్ రాజధాని సిమ్లాలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖుతో సమావేశమైన భట్టి.. విద్యుత్ ఒప్పందం కుదుర్చుకున్నారు.థర్మల్ పవర్‌తో పోల్చినప్పుడు జల విద్యుత్ వ్యయం తక్కువగా ఉంటుందని భట్టి అన్నారు. అంతేకాకుండా థర్మల్ పవర్ ఉత్పత్తి ఖర్చు ఏటా పెరుగుతూ ఉండగా..

మిగతా 3 లో..



# రోడ్లకు మహర్దశ

- హైదరాబాద్‌లో లింక్ రోడ్ల నిర్మాణం
- ట్రాఫిక్ రద్దీని తగ్గించేలా నిర్మాణాలు
- భూసేకరణకు వెనుకాడకుండా రోడ్లు
- అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి
- రవీంద్రభారతిలో ఉదయం పంచాంగ శ్రవణం
- ఉగాది పురస్కారాలు అందచేయనున్న ప్రభుత్వం
- ఉగాది శుభాకాంక్షలు తెలిపిన గవ్నర్, సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,మార్చి 29(సాక్ష్యం): హైదరాబాద్ నగరంలో ప్రజావసరాలకు అనుగుణంగా లింక్ రోడ్ల నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. రోడ్ల విస్తరణకు అవసరమైన చోట బూసేకరణ చేపట్టాలని, ధర ఎక్కువైనా వెనక్కి పోవద్దని అన్నారు. ఆయా రహదారుల నిర్మాణంతో ప్రయాణికుల ఇబ్బందులు తొలగిపోవడంతో పాటు వారికి సమయం కలిసి వచ్చేలా ఉండాలని, ఈ క్రమంలో అదనపు భూసేకరణకు కొంత అధిక వ్యయమైనా వెనుకాడవద్దని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాజధాని నగరంతో పాటు హెచ్‌ఎండీఏ పరిధిలో హైదరాబాద్ రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న అనుసంధాన రహదారుల నిర్మాణం, విస్తరణపై ఐసీసీసీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా 49 రోడ్ల నిర్మాణం, విస్తరణపై ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. వివిధ ప్రాంతాల మధ్య అనుసంధానత పెంచడం, ప్రజలు ఎటువంటి అవాంతరాలు లేకుండా రాకపోకలు సాగించేందుకు వీలుగా రహదారుల నిర్మాణం ఉండాలని సీఎం ఆదేశించారు. ఈ క్రమంలో విశాల ప్రజా ప్రయోజనాలను దృష్టిలో

మిగతా 2 లో..

## కొడంగల్ ప్రజలు ఇచ్చిన శక్తితోనే పాలన


- వారి సమస్యలు తీర్చేందుకు ఎప్పుడూ సిద్దమే
- ఇఫ్తార్ విందులో పాల్గొన్న సీఎం రేవంత్

కొడంగల్,మార్చి29(సాక్ష్యం): తెలంగాణను పాలించే శక్తిని కొడంగల్ ప్రజలు తనకు ఇచ్చారని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. కొందరికి వాళ్ల కుర్చీ పోయిందన్న బాధ ఉండొచ్చు..వాళ్లను పట్టించుకోవద్దని అన్నారు. తానేం చేస్తానో... ఏం చేయనో... మీకంటే ఎక్కువగా ఎవరికీ తెలియదని చెప్పారు. శనివారం కొడంగల్‌లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. పలు భివృద్ధి కార్యక్రమాల్లో రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ముస్లింలకు ఎక్కువ అవకాశాలు కల్పించింది కాంగ్రెస్ పార్టీనే అని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. కొడంగల్‌లో ముస్లింల అభివృద్ధికి.. ఎమ్మెల్యే నిధుల నుంచి 25శాతం మంజూరు చేశామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఒక్క సంతకంతో కొడంగల్‌కు అన్నీ వస్తాయని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కొడంగల్‌లో ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఒక్క సంతకంతో కొడంగల్‌కు అన్నీ వస్తాయని... మీరు వెళ్లి ఎవరినో అడగాల్సిన పని లేదని అన్నారు. చిట్టీ రాసిస్తే చాలు తాను కొడంగల్‌కు వచ్చి అన్నీ సమస్యలు పరిష్కరిస్తానని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# వెయ్యి పైనే..

## వేయి దాటిన మృతుల సంఖ్య

- మయన్మార్‌లో వరుస భూకంపాలు
- భూ ప్రకంపనలతో వణికిపోతున్న జనాలు
- ముమ్మరంగా సహాయక చర్యలు
- భారత్ సాయం అందచేత
- ఆపరేషన్ బ్రహ్మాగా నామకరణం



న్యూఢిల్లీ,మార్చి29(సాక్ష్యం): మయన్మార్, థాయ్‌లాండ్‌లో సంభవించిన భూకంపం తీవ్ర విషాదాన్ని మిగలల్చింది. మయన్మార్‌లో మరోమారు శనివారం భూకంపం సంభవించడంతో ప్రజలు వణికిపోయారు. ఇప్పటి వరకు భూకంపంతో 1600మందికి పైగా మృతి చెందినట్లు తెలుస్తోంది. మయన్మార్, థాయ్‌లాండ్ దేశాలను శుక్రవారం రెండు అత్యంత శక్తిమంతమైన భూకంపాలు కుదిపేసిన విషయం తెలిసిందే. నిమిషాల వ్యవధిలోనే చోటు చేసుకున్న భూ ప్రకంపనలతో మయన్మార్, థాయ్ దేశాలు వణికిపోయాయి. రోడ్లు, వంతెనలు, ఎయిర్‌పోర్ట్‌లు దెబ్బతిన్నాయి. అనేక భవనాలు నేలమట్టమయ్యాయి. ఈ విపత్తులో భారీగా ప్రాణ, ఆస్తి నష్టం సంభవించింది. ముఖ్యంగా మయన్మార్ ఈ విపత్తుకు తీవ్రంగా ప్రభావితమైంది. మృతుల సంఖ్య కూడా అక్కడ భారీగానే ఉంది.

మిగతా 2 లో..

### ఫోన్ ట్యాపింగ్ కేసులో శ్రవణ్‌కుమార్‌ను విచారించిన అధికారులు

హైదరాబాద్, మార్చి28(సాక్ష్యం): ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న ఐన్యూస్ ఎండీ శ్రవణ్‌కుమార్ మొన్నటి వరకు

మిగతా 3 లో..

## పదో పేపర్ల తరలింపులో పోస్టల్ సిబ్బంది నిర్లక్ష్యం

- జవాబు పత్రాలు డ్యామేజ్
- ఆందోళనలో విద్యార్థులు.. తల్లిదండ్రులు

ఖమ్మం, మార్చి29(సాక్ష్యం): ముఖ్యమైన పరీక్షల్లో అధికారులు ఎన్ని చర్యలు తీసుకుంటున్నా.. ఎక్కడో ఒకచోట కొందరు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దీంతో అధికారులు, విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే పదో తరగతి పరీక్షలకు సంబంధించిన సైన్స్ పేపర్ 1 ఆన్సర్ షీట్లను తరలించడంతో పోస్టల్ సిబ్బంది నిర్లక్ష్యంపై విద్యార్థులు, తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కనీస జాగ్రత్తలు పాటించకుండా టెన్త్ పరీక్షల ఆన్సర్ పేపర్లు తరలిస్తుండటంతో అవి నలిగి పోయి డ్యామేజ్ అయ్యాయి. దీంతో పదో తరగతి విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎంతో జాగ్రత్తగా, భద్రంగా తీసుకెళ్లాల్సిన పదో తరగతి ఆన్సర్ పేపర్లను చిత్తు కాగితాల మాదరిగా మూటగట్టి తీసుకెళ్లడం పట్ల విద్యార్థులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్‌కు సంబంధించిన ప్రశ్నాపత్రాలను ఎంతో జాగ్రత్తగా తీసుకెళ్లాల్సి ఉండగా.. ఈ విధంగా పోస్టల్ సిబ్బంది నిర్లక్ష్యంగా

మిగతా 3 లో..

## సన్నబియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయం

- దేశంలో తెలంగాణలో మాత్రమే పంపిణీ
- సన్నబియ్యంతో అదనంగా 2800 కోట్ల భారం
- నేడు సిఎం రేవంత్ చేతుల మీదుగా ప్రారంభం
- పౌరసరఫరాల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి




సూర్యాపేట,మార్చి29(సాక్ష్యం): సన్నబియ్యం పంపిణీ రాష్ట్ర చరిత్రలో నిలిచి పోయే కార్యక్రమమని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఉగాది రోజున ఇది ప్రారంభం కానుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. ఉగాది రోజు ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు మొత్తం కేబినెట్, ఎంపీలు హాజరు కాబోతున్నారని తెలిపారు. ప్రతి కార్యకర్త కుటుంబ సమేతంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నాలని చెప్పారు. శనివారం మెల్లచెరువు,

మిగతా 3 లో..

## పాతబస్తీలో రంజాన్ సందడి

- జోరుగా షాపింగ్ చేసిన ప్రజలు
- రాత్రిపూట వెలుగులో షాపంగ్ మజా
- పాతబస్తీలో భారీ బందోబస్తు



హైదరాబాద్,మార్చి29(సాక్ష్యం): ముస్లిం సోదరులు రంజాన్ పర్వదినంసందర్భంగా హైదరాబాద్ మార్కెట్లు కళకళలాడాయి. గత వారం పదిరోజులుగా హైదరాబాద్ మార్కెట్లు రాత్రిళ్లు కళకళలాడాయి. వెలుగులు విరజిమ్ము కాంతుల్లో పండగ సందడి నెలకొంది. ఇలా కొనుగోళ్లతో హైదరాబాద్ మార్కెట్లు కళకలలాడాయి. అర్ధరాత్రి వరకూ దీపాల వెలుగులో పాతబస్తీ పులకించింది. పండుగ షాపింగ్ చేసుకోవడానికి ముస్లింలు ప్రాధాన్యం ఇస్తారు. అర్ధరాత్రి దాటాక నగరంలో మార్కెట్లు జనరద్దీతో కిటకిటలాడాయి. పండుగకు ఒక్క రోజు మాత్రమే మిగిలి

మిగతా 2 లో..

# సంపాదకీయం

## విశ్వావసు ఉగాదికి స్వాగతం !

యుగం ఆరంభం కనుక ఉగాది అన్న అనర్థంలో కొత్త సంవత్సరానికి ఉగాది అని పిలుచుకోవడం పరిపాటి అయ్యింది. మన తిథి, వార, నక్షత్రాలు, గణాలు అన్నీ కూడా ఉగాదితోనే మొదలవుతాయి. అందుకే తెలుగువారికి ఉగాది చాలా ప్రత్యేకమైన పండగ అని చెప్పవచ్చు. చైత్రశుక్ల పాడ్యమినాడు విశాలవిశ్వాన్ని బ్రహ్మదేవుడు సృష్టించాడు కనుక సృష్టి ఆరంభించిన సంకేతంగా ఉగాది జరుపుకుంటామని అంటారు. ఈ విశ్వావసునామ సవంత్సరం.మొత్తంగా 60 వసంతాలు ఉంటాయి. ప్రభవతో మొదలై 60 ఏళ్ల తర్వాత మళ్లీ ప్రభవ వస్తుంది. ప్రస్తుతం మనం విశ్వావసులోకి ప్రవేశిస్తున్నాం. ఉగాది అంటే యుగారంభం అని పురాణ ప్రవచనం. మనకు కొత్త వత్సరం ఉగాదితోనే ప్రారంభం అవుతుంది. బ్రహ్మదేవుడు ఇదే రోజున విశ్వాన్ని సృష్టించాడని పురాణోక్తి. భారతీయ సంప్రదాయం ప్రకారం చైత్ర శుక్ల పాడ్యమి నాడు.. అంటే ఉగాది రోజున సృష్టి జరిగిందని పురాణ ఐతిహ్యం. వేదాలను హరించిన సోమకుని వధించి మత్స్యావ తారి యైన విష్ణువు వేదాలను బ్రహ్మకు అప్పగించిన శుభతరుణ పురస్కారంగా విష్ణువు ప్రీత్యర్థం 'ఉగాది' ఆచరణలోకి వచ్చిందన్న పురాణ ప్రచారం కూడా ఉంది. ఏది ఏమైనా జడప్రాయమైన జగత్తులో చైతన్యాన్ని రగిలించి మానవాళిలో నూతనాశయాలను అంకురింప చేసే శుభదినం ఉగాదిని చూడాలి. శిశిర ఋతువు ఆకురాలు కాలం. శిశిరం తరువాత వసంతం వస్తుంది. చెట్లు చిగుర్చి ప్రకృతి శోభాయమానంగా వుంటుంది. కోయిలలు కుహూకుహూ అని పాడుతాయి.ఉగాది రోజు నుండే తెలుగు సంవత్సరం మొదల వుతుంది కాబట్టి ఇది తెలుగువారి మొదటి పండుగ. ఉగాది అని చెప్పాలి. ఉగాది రోజున కొత్తగా పనులు ప్రారంభించుట పరిపాటి. అయితే ద్వాదశ రాసులు ఎలా ఉన్నా ఉగాది నుంచి అంతా మంచే జరుగాలని కోరుకుంటూ ముందుకు సాగడం ఆనవాయితీగా వస్తోంది. చైత్ర శుక్ల పాడ్యమి రోజున బ్రహ్మదేవుడు తన సృష్టి ముగించాడనీ, అదే యుగారంభమనీ చెబుతారు. అయితే, ఆ రోజునే సృష్టి ప్రారంభమయిందనీ అందుకే ఆ రోజు యుగాదిగా పరిగణన పొందిందనీ అంటారు. ఉగస్య ఆది అనేదే ఉగాది. ఉగ అనగా నక్షత్ర గమనం.జన్మ ఆయుష్షు అని అర్థాలు. వీటికి 'ఆది' అనగా మొదలు ఉగాది. అనగా ప్రపంచం జన్మ ఆయుష్షులకు మొదటిరోజు కనుక ఉగాది అయింది. ఇంకొకవిధంగా చెప్పాలంటే, 'యుగం' అనగా రెండు లేక జంట అని కూడా అర్థం. ఉత్తరాయణ, దక్షిణాయనములనబడే ఆయన ద్వయ సంయుతం యుగం సంవత్సరం కాగా, ఆ యుగానికి ఆది యుగాది అయింది. అదే సంవత్సరాది. ఉగాది వసంతాలకు గల అవినాభావ సంబంధం, సూర్యునికి సకల ఋతువులకు ప్రాతః సాయంకాలాది త్రికాలములకు ఉషాదేవత యే మాతృస్వరూపం. ఆ రోజున ప్రాతః కాలమున లేచి ఇళ్లు, వాకిళ్లు, శుభ్ర పరచుకుంటారు. ఇంటి గుమ్మాలకు మామిడి తోరణాలు కట్టి అలంక రిస్తారు. తలంటి స్నానం చేసి, కొత్త బట్టలు ధరించి, ఉగాది పచ్చడితో దినచర్య ప్రారంభిస్తారు. ఉగాది పచ్చడి ఈ పండుగకు ప్రత్యేకమైంది. షడ్రుచుల సమ్మేళనం. తీపి, పులుపు, ఉప్పు, కారం, చేదు, వగరు అనే ఆరు రుచులు కలసిన ఉగాది పచ్చడి తెలుగువారికి ప్రత్యేకం. సంవత్సరం పొడుగునా ఎదురయ్యే మంచి చెడులను, కష్ట సుఖాలను సంయమనంతో స్వీకరించాలన్న సందేశాన్ని ఉగాది పచ్చడి మనకు తెలియజేస్తుంది.. విశ్వావసు నామ సంవత్సరం ఆదివారం నాడు వస్తోంది. కాబట్టి రాజు సూర్యుడుగా పరిగణించాలి. సూర్యుడు మేషరాశిలోకి సంక్రమించే వారాన్ని బట్టి మంత్రిని, సింహరాశిలోకి ప్రవేశించే వారం ఆధారంగా సేనాధిపతిని, కర్కాటక సంక్రమణం చేసే వారాన్ని బట్టి సస్యాధిపతిని, ధనూరాశిలోకి వచ్చే వారం ఆధారంగా ధాన్యాధిపతిని, మిథున సంక్రమణ జరిగే వారాధిపతిని అర్ఘాధిపతిగా, తులలో ప్రవేశించే రోజును బట్టి రసాధిపతిని, మకరరాశిలో ప్రవేశించే వారం ఆధారంగా నీరసాధిపతిని.. ఇలా నవ నాయకులను నిర్ణయిస్తారు. సూర్యుడు.. ఆరుద్ర నక్షత్రంలోకి ప్రవేశించే వారం అధిపతి ఆధారంగా మేఘాధిపతిని నిర్ణయిస్తారు. నవనాయకులను బట్టి.. సంవత్సర ఫలితాలను పంచాగకర్తలు అంచనా వేస్తారు. సంవత్సరాది ఏ వారం వస్తుందో.. ఆ వారానికి అధిపతిని రాజుగా నిర్ణయిస్తారు. రాజు, మంత్రి, సేనాధిపతి పరిపాలనను నిర్ణయిస్తారు. సస్యాధిపతిని బట్టి వర్షపాతం, ధాన్యాధిపతిని బట్టి ధాన్యవృద్ధి, అర్ఘాధిపతిని ఆధారంగా నవ్వులు, మినుములు మొదలైన వాటి దిగుబడి, మేఘాధిపతి ఆధారంగా వర్షాలు, పంటలు ధరలు, రసాధిపతిని బట్టి పులుపు, చేదు మొదలైన పదార్థాల ధరల హెచ్చుతగ్గులు నిర్ణయిస్తారు. ఉగాది అంటేనే రానున్నకాలానికి విషయాలు తెలుసుకునే అవకాశం ఉంటుంది. కాలచక్ర పరిభ్రమణం ఆధారంగా నవనాయకుల నిర్ణయం జరుగుతుంది. ఆ విశేషాలను జ్యోతిషశాస్త్రం తెలియ జేస్తుంది. ప్రతి సంవత్సరానికీ రాజు, మంత్రి, సేనాధిపతి, సస్యాధిపతి, ధాన్యాధిపతి, అర్ఘ్యాధిపతి, మేఘాధిపతి, రసాధిపతి, నీరసాధిపతి అని తొమ్మిదిమంది నాయకులు ఉంటారు. వీరినే నవనాయకులు అంటారు. ఇక ఇళ్లలో కూడా పంచాంగానికి పూజలు చేయడం కూడా ఆనవాయితీగానే వస్తోంది. చంద్రుడి నక్షత్ర యోగాన్ని అనుసరించి చాంద్రమానం, సూర్య సంక్రమణాల ప్రకారం సౌరమానం, గురూదయాన్ని ఆధారంగా చేసుకొని బార్హస్పత్య మానం లెక్కిస్తారు. ఎవరి పరంపరాగతమైన, ప్రాంతాను సౌర మానాలు వారికి ప్రమాణాలు. ఇందులో వైరుధ్యాలేమీ లేవు. గణనలో విభిన్నత్వం ఉన్నా ఫలాల్లో, పంచాంగాల పద్ధతుల్లో పెద్దగా భేదమేదీ ఉండదు. ఈ పండగ రోజంతా కొత్త వాతావరణం స్ఫురిస్తూ ఉంటుంది. నూతనశోభ సర్వత్రా వెల్లి విరుస్తుంది. ప్రకృతిలోని చెట్టు, పుట్ట అంతా ఆనంద మయంగా, ఆహ్లాదకరంగా కనిపిస్తుంది. అలాంటి శుభవేళ మానవాళి అంతా ప్రకృతి పులకింతకు అనుగుణంగా మధురానుభూతులను పరస్పరం పంచుకోవాలన్న ఓ మహత్తర సమసమాజ స్థాపన లక్ష్యం ఉగాది పండగ వెనుక దాగి ఉంది. శాలివాహన చక్రవర్తి చైత్రశుక్లపాడ్యమి నాడే పట్టాభి షిక్తుడై తన శౌర్యపరాక్రమాలతో శాలివాహన యుగకర్తగా భాసిల్లిన కారణాన ఆ యోధాగ్రని స్మృత్యర్థం ఉగాది ఆచరింపబడుతుందని చారిత్రక వృత్తాంతం.

# రోడ్లకు మహర్దశ


మొదటిపేజీ తరువాయి..

ఉంచుకోవాలని సీఎం అన్నారు. అనుసంధాన రహదారుల నిర్మాణం, ప్రస్తుతం ఉన్న రహదారుల విస్తరణ విషయంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు శ్రీనివాసరాజు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ కార్యదర్శులు వి.శేషాద్రి, చంద్రశేఖర్‌రెడ్డి, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి దానకిశోర్ తదితరులు పాల్గొన్నారు విశ్వావసు ఉగాది వేడుకలు రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం పదిగంటలకు రవీంద్రభారతిలో జరుగనున్నాయి. ఈ మేరకు సాంస్కృతిక శాఖ ఏర్పాట్లు చేసింది. పంచాంగ శ్రవణంతో పాటు, ఉగాది పురస్కారాలను సిఎం రేవంత్ రెడ్డి అందచేయనున్నారు. వివిధ రంగాలకు చెందిన వారికి ప్రభుత్వం పురస్కారాలు ప్రకటించింది. ఉగాది వేడుకల నిర్వహణ గురించి వివిధ శాఖల అధికారులతో దేవాదాయ ధర్మాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీమతి శైలజ రామయ్యర్ చర్చించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ రేవంత్ రెడ్డి, గౌరవ మంత్రివర్యులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీమతి శాంతికుమారి , ఇతర ప్రముఖులు హాజరుకానున్నారు. ఈ సందర్భంగా ఉగాది పచ్చడి పంపిణీ, పంచాగ శ్రవణం, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి.. ఇదిలావుంటే ఉగాదిని పురస్కరించుకుని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తెలుగు ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. సిఎం రేంవత్ రెడ్డి సహా మంత్రులు, ఇతర నాయకులు ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. విపక్షనేత మాజీ సిఎం కెసిఆర్ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.



# వెయ్యి పైనే..

మొదటిపేజీ తరువాయి..



తాజా సమాచారం ప్రకారం రెండు దేశాల్లో భూకంపం కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 1,000 దాటింది. మయన్మార్‌లో కనీసం 1002 మంది మరణించినట్లు మయన్మార్ మిలిటరీ అధికారులు ఓ ప్రకటనలో వెల్లడించారు. మరో, 2376 మంది గాయపడినట్లు పేర్కొన్నారు. శిథిలాల కింద వందల మంది చిక్కుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ప్రభావిత ప్రాంతాల్లో ముమ్మర సహాయ చర్యలు కొనసాగుతున్నట్లు వెల్లడించారు. శిథిలాల తొలగింపు తరవాత మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా.. బ్యాంకాక్ లో 10 మంది మరణించగా.. ఓ భారీ భవంతి కూలిన ఘటనలో దాదాపు 100 మంది నిర్మాణ కార్మికులు గల్లంతయ్యారు. అయితే రెండు దేశాల్లో మరణాల సంఖ్య 10 వేలు దాటే అవకాశం ఉన్నదని అమెరికా ఏజెన్సీ అంచనావేసింది. భూకంపం కారణంగా కూలిన 30 అంతస్థుల భవంతి కింద మరో 43 మంది చిక్కుకుపోయారు. వీరిని వెలికి తీసేందుకు సహాయకచర్యలు జరుగుతున్నాయి. అయితే మయన్మార్‌లో భూకంపం సంభవించిన వెంటనే ప్రధాన నరేంద్ర మోదీ ఆ దేశాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఇప్పటికే భారత్ నుంచి ఆ దేశానికి సహాయపు సామాగ్రిని విమానంలో పంపించారు. భూవిలయంతో వణికిపోయిన మయన్మార్‌ను తాజాగా మరిన్ని ప్రకంపనలు కలవరపెడుతున్నాయి. శుక్రవారం అత్యంత తీవ్రతతో పలుసార్లు కంపించగా.. శనివారం కూడా ప్రకంపనలు వస్తున్నాయి. ఉదయం 11.53 సమయంలో 4.3తీవ్రతతో భూమి కంపించింది. మధ్యాహ్నం 2.30 గంటల తర్వాత 3.8 తీవ్రతతో ఒకసారి, తాజాగా 2.50 గంటల సమయంలో 4.7 తీవ్రతతో మరోసారి ప్రకంపనలు వచ్చినట్లు– భారత్‌లోని నేషనల్ సెంటర్ ఫర్ సెస్మాలజీ వెల్లడించింది. భూకంప



బాధిత దేశాన్ని ఆదుకునేందుకు అంతర్జాతీయ సమాజం తమవంతు సాయాన్ని పంపిస్తున్న సమయంలో తాజా ప్రకంపనలు ఆందోళనకు గురిచేస్తున్నాయి. మయన్మార్‌లోని ఓ ప్రాంతంలో భూకంపం తర్వాత భూమిలో నుంచి నీళ్లు ఉబికి వస్తుండటం విస్మయానికి గురిచేసింది. ఒక్కోసారి వందల అడుగులు బోరు వేసినా దొరకని నీళ్ల భూకంపం దెబ్బకు పొంగుకుంటూ వస్తున్నాయని ఈ వీడియో చూసిన వాళ్లంతా నోరెళ్లబెట్టారు. అయితే.. భూకంపం వల్ల వాటర్ లైన్స్ పగిలిపోయి ఇలా అయి ఉండొచ్చని.. అంతేతప్ప ఇవి భూమి లోపల నుంచి వస్తున్న నీళ్లు కావని ఎక్కువ మంది నెటిజన్లు అభిప్రాయపడ్డారు. భూ ఫలకాల్లో మార్పులు సంభవించినప్పుడల్లా భూకంపాలు సంభవిస్తుంటాయి. నేపాల్, టిబెట్, భూటాన్, చైనాలోని ఎత్తైన ప్రాంతాలపై దీని ప్రభావం ఉంటుంది. భవిష్యత్‌లోనూ భూకంప ప్రమాదాలు పొంచి ఉన్నాయని సైంటిస్టులు హెచ్చరిస్తున్నారు. పలుచోట్ల ఎత్తైన ఆలయాలు, గోపురాలు కుప్పకూలాయి. మండాలెలో ఇర్రవడ్డీ నదిపై ఉన్న అతి పురాతన అవా బ్రిడ్జి కూలిపోయింది. ప్రకృతి విలయంతో వణికిన మయన్మార్, థాయ్‌లాండ్‌లను ఆదుకునేందుకు ప్రపంచ దేశాలు ముందుకొస్తున్నాయి. ఇప్పటికే భారత్.. 'ఆపరేషన్ బ్రహ్మ' కింద మయన్మార్‌కు 40 టన్నుల సహాయక సామగ్రిని పంపించింది. టెంట్లు, దుప్పట్లు–, స్లీపింగ్ బ్యాగులు, జనరేటర్లు ఆహార ప్యాకెట్లను అందించింది. 80 మంది ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని కూడా పంపించింది. అటు–అమెరికా, ఇండోనేషియా, చైనాలు కూడా అవసరమైన సాయం అందిస్తామని ప్రకటించాయి.

## ఆఫ్‌షోర్ మైనింగ్ అనుమతులు వద్దు

మొదటిపేజీ తరువాయి..

ప్రభావం చూపుతుందని రాహుల్ అన్నారు. పర్యావరణ ప్రభావాన్ని అంచనా వేయకుండా ఆఫ్‌షోర్ మైనింగ్‌కు టెండర్లు వేసిన తీరుపై తీర ప్రాంతాల్లోని మత్స్యకారులు తీవ్ర నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం మత్స్యకారుల ఉపాధిని దెబ్బకొట్టడమే అన్నారు. ఆఫ్ షోర్ మైనింగ్ వల్ల సముద్ర జీవులకు ముప్పు వాటిల్లుతుందన్నారు. పగడపు దిబ్బలకు తీవ్రనష్టం, చేపల నిల్వ కూడా తగ్గుదల వంటి ప్రతికూల



ప్రభావాలు ఎదుర్కోవాల్సిఉంటు-ందని అధ్యయనాలు చెబుతున్నాయన్నారు రాహుల్. ఈ క్రమంలో 13 ఆఫ్ షోర్ బ్లాకులకు లైసెన్స్ మంజూరుకు గనుల శాఖ టెండర్లు పిలవడం ఏకపక్ష చర్య అని రాహుల్ అన్నారు. దీనిపై మత్స్యకారులనుంచి ఆందోళనలు, నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. 13 బ్లాక్‌లలో కొల్లాం తీరంలో మైనింగ్ నిర్మాణ ఇసుక కోసం మూడు బ్లాక్‌లు చేపల పెంపకం, ఆవాసాలు ఉన్నాయి. గ్రేట్ నికోబార్ దీవుల తీరంలో పాలీమెటాలిక్ నోడ్యూల్స్ కోసం మూడు బ్లాక్‌లు సముద్ర జీవవైవిధ్య హాట్‌స్పాట్ లుగా ఉన్నాయి. ఆ ప్రాంత ప్రజలతో ఎలాంటి సంప్రదింపులు లేకుండానే తీరప్రాంత సమాజంపై దీర్ఘకాలిక సామాజిక ,ఆర్థిక ప్రభావాన్ని అంచనా వేయకుండానే -టె-ండర్లు పిలిచారు. దీనిని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు లోక్ సభా ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ.

## రెండురోజుల్లో రైతు భరోసా నిధులు జమ

మొదటిపేజీ తరువాయి..

పరిశీలించడం జరుగుతుందని, అవి మినహా మిగతా వ్యవసాయ భూములకు రైతుబంధు నిధులు మరో రెండు రోజుల్లో జమ అవుతాయని చెప్పారు. ఉగాది రోజున ఖమ్మం జిల్లాలో పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు- మంత్రి చెప్పారు. కొత్తగూడెం పట్టణంలో ఎయిర్ పోర్టు నిర్మించాలని



కేంద్రమంత్రిని కలిసి కోరటం జరిగిందని, ఈ ప్రాంతంలో ఎయిర్ పోర్టు ఏర్పాటు- చేస్తే దక్షిణ అయోధ్య గా భాసిల్లుతున్న భద్రాచలం దివ్య క్షేత్రం మరింత ప్రాచుర్యం పెరుగుతుందన్నారు. ఖమ్మం, వరంగల్, హైదరాబాద్, ఆదిలాబాద్ మీదుగా జాతీయ రహదారుల నిర్మాణం వేగంగా జరుగుతోందన్నారు. యాదాద్రి భద్రాద్రి జాతీయ రహదారి వల్ల గోదావరి పరివాహక ప్రాంతాలు మరింత అభివృద్ధి చెందుతాయన్నారు.

## పాతబస్తీలో రంజాన్ సందడి

మొదటిపేజీ తరువాయి..

ఉండడంతో చార్మినార్ పరిసరాలలో బట్టలు, చెప్పులు ఇతర వస్తువులు చౌకగా లభిస్తుండడంతో ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చారు. దీంతో పాతబస్తీలోని మార్కెట్లన్నీ కొనుగోలుదారులతో కిటకిటలాడాయి. రంజాన్ కొనుగోళ్లు చివరి దశకు చేరుకోవడంతో క్రయవిక్రయాలు జోరందుకున్నాయి. వ్యాపారులు కొనుగోలుదారులను ఆకర్శించేలా ఏర్పాట్లు చేసుకున్నారు. రంజాన్ పండుగ సందడితో ముస్లిం సోదరుల కొనుగోళ్ళతో చార్మినార్ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. పాతబస్తీలోని ప్రతి బస్తీ, ప్రతి వాడలో ఇదే పరిస్థితి. అఫ్జల్‌గంజ్ నుంచి బార్కస్ వరకు ప్రధాన రహదారులలో ఉండే దుకాణాలే కాకుండా గల్లీల్లో ఉండే చిన్నచిన్న దుకాణాలు కూడా రద్దీగానే మారుతున్నాయి. రాత్రి 10 గంటల నుంచి ఇంకా ఎక్కువగా కొనుగోళ్ళు పెరుగుతుండడం, తెల్లవారు జామున 4గంటల సమయంలో కూడా దుకాణాలు కొనుగోలుదారులతో కిక్కిరిసి ఉండడం విశేషం. సహజంగా పాతబస్తీలో ప్రజల అలవాట్లు, సంస్కృతి విభిన్నంగా ఉంటుంది. పెళ్ళిళ్లు, శుభకార్యాలు, షాపింగ్‌లు ఏవైనాసరే ఇక్కడ రాత్రిపూటే మొదలవుతాయి. ఇది తరతరాలుగా వస్తున్న పాతబస్తీ సంస్కృతి. పురుషులు పగటిపూట ఉద్యోగాలు, వ్యాపారాలు చేసుకొని సాయంత్రం ఇంటికి చేరుకుంటాయి. మహిళలు పగలు ఇంటి




పనులు చూసుకొని సాయంత్రం ఇఫ్తార్ ముగించుకుని తీరిగ్గా షాపింగ్‌కు బయలుదేరి తెల్లవారుజాము వరకు తమకు కావాల్సిన వస్తువులు కొనుగోలు చేసుకుంటారు. రాత్రిపూట షాపింగ్ మధురానుభూతులను మిగులుస్తుందని చెబుతారు. పండుగకు ధరించే వస్త్రాలతోపాటు, పాదరక్షలు, అత్తర్లు, పండుగ రోజు తయారు చేసే సేమియా, డ్రైఫ్రూట్స్, పండుగ పూట ఇంటికి వచ్చే అతిథుల మనసును గెల్చుకునేందుకు అందమైన గృహాలంకరణ వస్తువుల కొనుగోళ్ళు జోరుగా సాగుతున్నాయి. పాతబస్తీనుంచే కాకుండా నగరం నలుమూలల నుంచి కొనుగోలుదారులు తరలివస్తుండడంతో చార్మినార్ పరిసర ప్రాంతాలన్నీ ఇసుక వేస్తే రాలనంత జనంతో కిక్కిరిసిపోతున్నాయి. మధ్యాహ్నం 11 గంటల నుంచి తెల్లవారుజాము వరకు దుకాణాలన్నీ తెరిచే వుంటున్నాయి. చార్మినార్, లాడ్‌బజార్, మదీన, గుల్జార్ హౌజ్‌లలోని వందలాది షోరూమ్‌లలో అన్నిరకాల వస్తువులు లభ్యమవుతున్నాయి. దీంతో అన్నిరకాల దుకాణాలు కొనుగోలుదారులతో కిక్కిరిసి కనిపిస్తున్నాయి. చార్మినార్ పరిసరాలలో అడుగడుగునా తాత్కాలిక దుకాణాలు వెలిశాయి. మామూలు రోజుల్లో ఇతర వ్యాపారాలు చేసుకునేవారు కూడా రంజాన్ మాసంలో రోడ్డు పక్కన రెండు టేబుళ్ళు వేసుకొని ఏదో ఒక వస్తువును అమ్ముతున్నారు. రంజాన్ పండుగ సందర్భంగా నగరంలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈనెల 31న ఈదుల్ ఫితర్ ప్రత్యేక ప్రార్థనలు చేయడానికి భారీ సంఖ్యలో ముస్లింలు తరలిరానున్న మీరాలం ఈద్గా, మక్కామసీదు, పాతబస్తీలోని చౌక్ మసీదు, వజీర్‌అలీ మసీదు, హాఫీజ్‌డంకా మసీదు, అఫ్జల్‌గంజ్ జామా మసీదు, సిద్దిఅంబర్ బజార్ మసీదులతోపాటు మాసాబ్‌ట్యాంక్‌లోని హాకీ స్టేడియం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సెవెన్ టూంబ్స్, లంగర్‌హౌజ్, సికింద్రాబాద్, మాదన్నపేట్, కొత్తపేట్, కులీకుతుబ్‌షా స్టేడియం, ఎన్టీఆర్ స్టేడియంలతో పాటు వివిధ ఈద్గాలు, మైదానాల్లో ప్రత్యేక నమాజ్‌లు సాగుతాయి. రంజాన్ పండుగ భారత్‌లో సోమవారం జరుగనుందని సమాచారం. తెలంగాణలో కూడా అదేరోజు జరపాలని మతపెద్దలు నిర్ణయించారు. పండగ నిర్ధారణకు హేతువైన నెలవంక దర్శనంతో ఈదుల్ ఫితర్‌కు సిద్దం అవుతారు. ఈ క్రమంలో సోమవారం రోజున పండుగను జరుపుకోవడానికి సిద్దంగా ఉన్నారు. స్లిం ఉలేమాలు, ముఫ్తీలతో కూడిన రుహితే హిలాల్ కమిటీ నిర్ణయం మేరకు దీనిని జరుపుకుంటారు. వివిధ ప్రాంతాల నుంచి చంద్రవంకకు సంబంధించి సమాచారం సేకరించారు. సూర్యుడు అస్తమించిన తరువాత రాష్ట్రంలోని వివిధ జిల్లాలు, పొరుగు రాష్ట్రాలకు చెందిన పలు ప్రాంతాల నుంచి ముస్లింలు ఫోన్లు చేసి చంద్రవంక దర్శనం గురించి తెలుసుకుంటారు. ఈ విషయాన్ని ధ్రువీకరించుకున్న తరువాత కమిటీ పండగ ఏరోజు జరుగుతుందని ప్రకటిస్తారు. సౌదీఅరేబియా, దుబాయ్ తదితర గల్ఫ్‌దేశాల్లో కూడా ఇదే పద్దతిన పండుగను జరుపుకునే అవకాశాలు ఉన్నాయి.

## నాగర్‌కర్నూల్ ర్యాగింగ్ కలకలం

నాగర్‌కర్నూల్, మార్చి29(సాక్ష్యం): ర్యాగింగ్‌పై ఎన్ని చర్యలు తీసుకుంటున్నా కొన్నిచోట్ల ర్యాగింగ్‌లకు పాల్పడుతూనే ఉన్నారు. దీంతో విద్యార్థులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈక్రమంలోనే ఈ నెల 25న రాజస్థాన్‌కు చెందిన మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిపై సీనియర్ విద్యార్థులు ర్యాగింగ్ చేశారు. అతని సెల్‌ఫోన్ తీసుకుని వీడియోలు సెండ్ చేసుకున్నారని అనంతరం తనపై దాడి చేశారని పోలీస్ స్టేషన్‌లో బాధిత విద్యార్థి ఫిర్యాదు చేశారు. ఈ ర్యాగింగ్ ఘటనపై కాలేజీ వైస్ ప్రిన్స్‌పాల్ సుగుణ స్పందించారు. ర్యాగింగ్ జరిగింది వాస్తవమేనని విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చామన్నారు. వచ్చేనెల 2న వారితో సమావేశం ఏర్పాటు చేశామని చెప్పారు. ర్యాగింగ్ చేసిన విద్యార్థులకు కౌన్సెలింగ్ నిర్వహించామని, మళ్లీ ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని ప్రిన్స్‌పాల్ సుగుణ తెలిపారు. తెలంగాణలోని నాగర్‌కర్నూలు జిల్లా, ప్రభుత్వ మెడికల్ కాలేజీలో జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. మూడు రోజుల క్రితం రాత్రి సమయంలో ఫస్టియర్ ఇయర్ విద్యార్థిపై సీనియర్ విద్యార్థులు ర్యాగింగ్‌కు పాల్పడ్డారు. అతనిపై వికృత చేష్టలకు పాల్పడ్డారు. దీనిపై బాధిత విద్యార్థి కాలేజీ ప్రిన్స్‌పాల్, పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. మెడికల్ కాలేజీల్లో చాలా వరకు జరుగుతున్నాయి. అయితే బయటకు రావడంలేదు. ఈ కాలేజీలో మొదటి సంవత్సరం విద్యార్థి ధైర్యం చేసి ఫిర్యాదు చేశాడు. ఈ ఘటన గోప్యంగా ఉంచేందుకు యత్నించినప్పటికీ.. వెలుగులోకి వచ్చింది. పోలీసులు దీనిపై విచారణ చేస్తున్నారు. బాధితుడు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో తనకు మెడికల్ కాలేజీ హాస్టల్‌కు తీసుకెళ్లి ర్యాగింగ్ చేశారని.. గోడ కుర్చీ వేయిం చడంతోపాటు.. లేని గ్యాస్ సిలిండర్‌ను ఉన్నట్లు ఫీలవుతూ మోయాలని అవహేళన చేసినట్లు తెలిపాడు. అయితే.. సీనియర్ల టాస్క్‌ను మధ్యలో ఆపేసినందుకు లెదర్ బెల్ట్‌తో దాడి చేశారని వెల్లడించాడు. ముఖంపై పిడిగుద్దులు గుద్దడంతో నోటి నుంచి రక్తం బయటకు వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశాడు. అంతేకాదు.. మొబైల్ ఫోన్ లాక్కొని పర్సనల్ ఫోటోలు, వీడియోలు షేర్ చేసుకొని తనను బ్లాక్ మెయిల్ చేశారని విద్యార్థి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొనడం సంచలనం సృష్టించింది. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి మెడికల్ కాలేజ్‌కు వెళ్లి ఆరా తీశారు.

# సన్నబియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయం

మొదటిపేజీ తరువాయి..

చింతలపాలెం, మఠంపల్లి, మండలాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతల సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెల్లరేషన్ కార్డ్ దారులకు మూడు రంగుల కార్డ్.. ఉన్నతులకు గ్రీన్ కార్డ్ అందజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైందని అన్నారు. రాష్ట్రంలో 84శాతం జనాభాకు మేలు చేసే కార్యక్రమం చేపట్టబోతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఉగాది రోజున ఆదివారం హుజూర్‌నగర్ వేదికగా ఈ పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు. ఏప్రిల్ 1 నుంచి అర్హులందరికీ రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేస్తామని చెప్పారు. రాష్ట్రంలో కొత్తగా మరో 30 లక్షల మందిని రేషన్‌కు అర్హులుగా గుర్తించబోతున్నట్లు వెల్లడించారు. పేదలకు త్వరలో ఉప్పు, పప్పు, చింతపండు వంటి సరకుల్ని కూడా రేషన్‌దుకాణాల ద్వారా అందిస్తామని చెప్పారు. దొడ్డుబియ్యం స్థానంలో సన్నబియ్యం పంపిణీ వల్ల రాష్ట్రంపై రూ.2,800 కోట్ల అదనపు భారం పడనుంది. ఆ భారాన్ని భరించాలని కేంద్రాన్ని కోరామని అన్నారు. దేశంలోనే పేదలకు సన్నబియ్యం అందిస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని అన్నారు. దేశంలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న తొలి రాష్ట్రంగా తెలంగాణ చరిత్రలో నిలవబోతోందని పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో దాదాపు 84 శాతం మంది పేదలకు ఉచితంగా సన్నబియ్యం అందించబోతున్నామని చెప్పారు. ప్రతి లబ్ధిదారుడు 6 కిలోల బియ్యం ఇస్తాం. తెలంగాణ వ్యాప్తంగా ఎక్కడైనా రేషన్ తీసుకోవచ్చన్నారు కూడా తెలిపారు. అధికారుల వద్ద ఉన్న జాబితాలో పేరుంటే కార్డులేకపోయినా రేషన్ తీసుకోవచ్చన్నారు. నా సుదీర్ఘ రాజకీయ అనుభవంలో ఇంత మంచి సంక్షేమ పథకాన్ని చూడలేదన్నారు. రేషన్‌కార్డుపై ప్రధాని ఫొటో గురించి ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోలేదని అన్నారు. కొత్తగా జారీచేసే వాటితో కలిపి రాష్ట్రంలో రేషన్‌కార్డుల సంఖ్య కోటికి, లబ్ధిదారులు 3.10 కోట్ల మంది అవుతారని అంచనా వేస్తున్నట్లు వెల్లడించారు. సన్న బియ్యాన్ని రాష్ట్ర అవసరాలకే వాడతాం. ఎఫ్‌సీఐకి ఇవ్వం. దొడ్డు బియ్యం మాత్రమే ఇస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వివరించారు.

# హిమాచల్ నుంచి విద్యుత్ కొనుగోళ్లు

మొదటిపేజీ తరువాయి..

హైడల్ విద్యుత్ ఉత్పత్తి ఖర్చు క్రమంగా తగ్గుతూ వస్తోందన్నారు. ఎక్కువ జీవనదులు ఉన్న రాష్ట్రం కావడంతో సంవత్సరంలో 9 నుంచి 10 నెలల పాటు నిరంతర హైడల్ పవర్ ఉత్పత్తికి అనువుగా ఉంటుందని అన్నారు. ఇక్కడ విద్యుత్ సరఫరా అధికంగా ఉండడమే ఒప్పందానికి కారణమన్నారు. ఈ ఒప్పందం ద్వారా తెలంగాణ ప్రజలకు తక్కువ ధరకు, పర్యావరణ హితమైన విద్యుత్తును అందించేందుకు అవకాశం ఉంటుంది. ఈ ప్రాజెక్టులను తెలంగాణ జెన్‌కో నామినేషన్ విధానంలో చేపడుతుందని భట్టి తెలిపారు. తెలంగాణలో నిరంతర విద్యుత్తుకు అంతరాయం లేకుండా అవసరమైన మేరకు కొనుగోలు చేస్తున్నామని అన్నారు. ప్రజలపై భారం పడకుండా కూడా జాగ్రత్తలు తీసుకున్నామని డిప్యూటి సిఎం భట్టి అన్నారు.



# బీసీ రిజర్వేషన్ బిల్లుపై బీజేపీ రివర్స్‌గేర్

హైదరాబాద్, మార్చి29(సాక్ష్యం): బీసీలకు 42శాతం రిజర్వేషన్ల బిల్లుపై తెలంగాణ బీజేపీ రివర్స్ గేర్ వేసింది. అయితే ఈ బిల్లు ఇప్పటికే శాసన సభలోను, శాసన మండలిలో ఆమోదం పొందింది. ఇప్పటి దాకా విద్య ఉద్యోగ, రాజకీయ అవకాశాల్లో బీసీలకు అమల్లో ఉన్న 29 శాతం రిజర్వేషన్లను 42 శాతానికి రిజర్వేషన్లను పెంచుతూ రేవంత్ సర్కార్ నిర్ణయం తీసుకుంది. దీని కోసం రాష్ట్రవ్యాప్తంగా కుల గణన నిర్వహించింది. ఈ గణనలో 56.36 శాతం బీసీలు రాష్ట్రంలో ఉన్నట్లు తేలింది. ఈ మేరకు బీసీలకు 42శాతం రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టినపుడు బీజేపీ ఎమ్మెల్యేలు మద్దతు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లును ఆమోదించదని కొన్ని పార్టీలు ప్రచారం చేస్తున్నాయన్నారు. అది తప్పుడు ప్రచారమని బీసీ రిజర్వేషన్ల బిల్లుపై చర్చ సందర్భంగా బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ స్పష్టం చేశారు. అసెంబ్లీలో బీసీ బిల్లుకు మద్దతు తెలిపిన తెలంగాణ బీజేపీ నేతలు ఇప్పుడు మాట మారుస్తున్నారు. రాష్ట్ర బీజేపీ వైఖరి మార్చుకోవడం వెనక అమిత్ షా ఎఫెక్ట్ ఉందని ప్రచారం జరుగుతోంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులతో ఢిల్లీ వెళ్లిన రాష్ట్ర బీజేపీ నేతలు కేంద్ర హెూంమంత్రి అమిత్ షాను కలిశారు. ఆ సమావేశంలో బీజేపీ కేంద్ర పార్టీ విధానానికి వ్యతిరేకంగా బీసీ బిల్లుకు ఎలా మద్దతు ప్రకటించారని అమిత్ షా ప్రశ్నించారని సమాచారం..తెలంగాణ బీజేపీ నేతలపై షా ఎఫెక్ట్ పడటంతో ముస్లింలను బీసీల్లో కలిపి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ బిల్లు రూపొందించడం తప్పని తెలంగాణ బీజేపీ నేతలు అభ్యంతరం తెలుపుతున్నారు. మొత్తానికి బీసీ రిజర్వేషన్ల బిల్లుకు అసెంబ్లీలో సంపూర్ణ మద్దతు తెలిపిన తెలంగాణ బీజేపీ అమిత్ షా ఎఫెక్ట్‌తో ఇప్పుడు ఇరకాటంలో పడినట్లు కనిపిస్తోంది.

## ముమ్మరంగా కొనసాగుతున్న ఎస్ఎల్‌బీసీలో గాలింపు చర్యలు

నాగర్‌కర్నూల్, మార్చి29(సాక్ష్యం): ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో చిక్కుకున్న వారిని వెలికితీసేందుకు రెస్క్యూ బృందాలు నిర్విరామంగా కృషిచేస్తున్నాయి. ప్రమాదం జరిగి 36 రోజులు గడుస్తున్నా.. ఇప్పటికీ ఇద్దరు ఇంజనీర్ల మృతదేహాలు మాత్రమే లభించాయి. మిగిలిన ఆరుగురి కోసం తీవ్రంగా శ్రమిస్తున్నారు. రోజు మాదిరిగానే శనివారం ఉదయం సైతం ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్, సింగరేణి, ఆర్మీ, కేరళ పోలీస్ క్యాడవార్ డాగ్స్ వంటి రిస్క్యూ టీంలు సహాయ చర్యలు చేపట్టేందుకు సొరంగంలోకి వెళ్లాయి. ఇంత శ్రమిస్తున్న శ్రమకు తగిన ఫలితం దక్కడం లేదన్న ఆవేదనతో అధికారులు, రెస్క్యూ బృందాలు, కార్మికులు ఉన్నారు. సొరంగంలోకి ఉబికి వస్తున్న నీటి ఊటను నిలువరిస్తే తప్ప సహాయక చర్యలు ముందుకు సాగవనేది రెస్క్యూ బృందాలు చర్చించుకుంటున్నట్టు తెలుస్తుంది. ప్రత్యేక అధికారి శివశంకర్ ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్ష నిర్వహిస్తూ సలహాలు సూచనలు చేస్తూ అత్యాధునిక పరికరాలతో సహాయక చర్యలు చేపడుతున్నప్పటికీ టన్నెల్లో చిక్కుకున్న కార్మికులను బయటకు తేలేకపోతున్నారు. జీఎస్ఐ అధికారుల సూచనలకు అనుగుణంగా ప్రమాద ప్రదేశం నుంచి 30 మీటర్ల వరకు బారికేడింగ్ చేశారు. టెలిటెల్, బాక్స్ క్రీప్ స్ట్రక్చర్ లాంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా నిరంతరం పర్యవేక్షణ జరుపుతున్నా మృతదేహాలు బయటకు తీయలేకపోతున్నామనే నిరాశ రెస్క్యూ బృందాలో నెలకొంటుంది. ప్రమాద ప్రదేశం సమీపంలో మట్టి కింద ఉన్న లోకో ట్రైన్ క్యాబిన్లను తొలగించి లోకో ఇంజిన్‌ను బయటకు తీసేందుకు ప్రయత్నిస్తున్నారు. శనివారం ఆ పనులు పూర్తయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.



రాజధాని కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్
ఇం.నెం. 3-4-1005/2/1, ఇంద్రాని కాంప్లెక్స్, బర్కత్‌పుర, హైదరాబాద్-500027.

అనుబంధము -IV (రూల్ 8 (1) చూడుము)
స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (2002 యొక్క 54) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లో రూల్ 9తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ రాజధాని కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, బర్కత్‌పు, హైదరాబాద్ వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు తేది: 06.01.2025తో డిమాండ్ నోటీసులో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించమని **రుణగ్రహీత మరియు తనఖాదారు: శ్రీమతి పాల్వాయి స్రవంతి రెడ్డి భర్త శ్రీ బి. వంశీధర్ రెడ్డి,** విల్లా నెం. 160, లెజెండ్ చిమ్స్, కోకాపేట, రాజేంద్రనగర్, రంగారెడ్డి జిల్లా-500075, **2. రుణగ్రహీత మరియు తనఖాదారు: శ్రీమతి పాల్వాయి సృజమణి భర్త శ్రీ లేట్ గోవర్ధన్ రెడ్డి,** ఇం.నెం. 8-2-293/159/ఎ/3, రోడ్ నెం. 12, ఎంఎల్ఎ కాలనీ, బంజారాహిల్స్, హైదరాబాద్-500034. **3. రుణగ్రహీత మరియు తనఖాదారు: శ్రీ పాల్వాయి స్రవణ్ కుమార్ రెడ్డి తండ్రి శ్రీ లేట్ గోవర్ధన్ రెడ్డి,** ఇం.నెం. 8-2-293/159/ఎ/3, రోడ్ నెం. 12, ఎంఎల్ఎ కాలనీ, బంజారాహిల్స్, హైదరాబాద్-500034. **4. రుణగ్రహీత మరియు తనఖాదారు: శ్రీ పాల్వాయి శాంతన్ తండ్రి శ్రీ లేట్ గోవర్ధన్ రెడ్డి,** ఇం.నెం. 8-2-293/159/ఎ/3, రోడ్ నెం. 12, ఎంఎల్ఎ కాలనీ, బంజారాహిల్స్, హైదరాబాద్-500034. **5. పైన పేర్కొన్న అన్ని రుణగ్రహీతలకు హామీదారు: శ్రీ బి. వంశీధర్ రెడ్డి,** విల్లా నెం. 160, లెజెండ్ చిమ్స్, కోకాపేట, రాజేంద్రనగర్, రంగారెడ్డి జిల్లా-500075 వారిని నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడానికి, మీరు 31.12.2024 నాటికి చెల్లించాల్సిన బకాయిలను రుణ ఖాతాలలో క్రింద పేర్కొన్న విధంగా ఖాతా సంఖ్యను చూడగలరని నోటీసు జారీచేసినారు.

| క్ర. సం. | రుణం తేది | సదుపాయ స్వభావం/పరిమితి | 31.12.2024 నాటికి రావలసిన బకాయి మొత్తం |
|---|---|---|---|
| 1 | 12-10-2022 | RML 200230081000741 రూ. 50,00,000/- | రూ. 47,68,819.00 |
| 2 | 12-10-2022 | RML 200230081000753 రూ. 50,00,000/- | రూ. 47,48,039.00 |
| 3 | 12-10-2022 | RML 200230081000761 రూ. 50,00,000/- | రూ. 47,62,387.00 |
| 4 | 12-10-2022 | RML 200230081000778 రూ. 50,00,000/- | రూ. 48,16,884.00 |
| | | రావలసిన బకాయి మొత్తం | రూ. 1,90,96,129.00 |

వడ్డీతో సహా మరియు పైన పేర్కొన్న మొత్తం 01.01.2025 నుండి చెల్లించే తేదీ వరకు అంగీకరించిన రేటు ప్రకారం మరింత వడ్డీని డిమాండ్ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు తిరిగి చెల్లించమని కోరడమైనది.
కాని సదరు రుణగ్రహీతలు/ హామీదారులు/ చట్టబద్ధవారసులు పైన తెలిపిన బకాయి మొత్తమును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్‌ని రూల్ 9తో చదవబడు సదరు (చట్టము) లోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ తెలిపిన షెడ్యూల్లోని ఆస్తిని **29 మార్చి, 2025న లాంఛనముగా స్వాధీనము** చేసుకున్నారని రుణగ్రహీతలకు/ హామీదారులకు/చట్టబద్ధవారసులకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి పైన తెలిపిన రుణగ్రహీతలను/హామీదారులను/చట్టబద్ధవారసులను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే రాజధాని **కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, బర్కత్‌పుర,** హైదరాబాద్ వారికి చెందవలసిన బకాయి మొత్తం **రూ. 1,90,96,129.00 (రూపాయలు ఒక కోటి తొంభై లక్షల తొంభై ఆరు వేల నూట ఇరవై తొమ్మిది మాత్రమే)** మరియు 01.01.2025 నుండి వడ్డీ క్రింద వర్తించును.
**తనఖా పెట్టిన ఆస్తులు: శ్రీమతి పాల్వాయిసృకమణి మరియు ఇతరలకు చెందిన షెడ్యూల్ ఆస్తి (సేల్ డీడ్ నెం. 9123/2005)**
తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డిజిల్లా, గండిపేట మం॥, బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ క్రింద పీరన్ చెరువు గ్రా॥, "స్నేహిత హిల్స్ ఫేజ్-2" వద్ద సర్వే నెం. 24, పార్ట్ నెం. 27, 700 చ॥గ॥లు లేదా 585.2 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 250 యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం. 249, **దక్షిణం:** 30' వెడల్పు రోడ్డు, **తూర్పు:** ప్లాట్ నెం. 238, **పడమర:** 40' వెడల్పు రోడ్డు.

తేది: 29.03.2025 ప్రదేశం: హైదరాబాద్
పి. ఆదినారాయణ రెడ్డి
అధీకృత అధికారి/చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్
రాజధాని కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, బర్కత్‌పుర, హైదరాబాద్

ICICI Home Finance
కార్పొరేట్ ఆఫీస్: ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ICICI HFC టవర్, అంధేరి - కుర్లా రోడ్, అంధేరి (ఈస్ట్), ముంబై- 400059, ఇండియా
బ్రాంచ్ ఆఫీస్: గ్రౌండ్ ఫ్లోర్, ఉషా కిరణ్ కాంప్లెక్స్, ఎస్.డి. రోడ్, సికింద్రాబాద్-500003
[రూల్ 8(6)కి సంబంధించిన నిబంధనను చూడండి]
స్థిరాస్తుల విక్రయానికి నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002రూల్ 8(6)తో చదవబడిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 అనుసరించి స్థిరాస్తుల విక్రయం కోసం ఇ-వేలం విక్రయ ప్రకటన.
దిగువ వివరించిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖాగా/ఛార్జ్ చేయబడిందని సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కి దీని ద్వారా నోటీసు ఇవ్వబడింది, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకోవడం జరిగింది, ఇవ్వబడిన సంక్షిప్త వివరాల ప్రకారం, **"ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా"** మరియు **"ఏదయితో ఉందో అది"** అనే వాటిపై విక్రయించబడతాయి.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/ సహ రుణగ్రహీతలు/ హామీదారులు/ చట్టపరమైన వారసుల పేరు లోన్ అకౌంట్ నం. | సెక్యూర్డ్ అసెట్(లు)కు తెలిసినంతవరకు ఎన్‌కంబ్రెన్స్, ఇంకా ఏవైనా | మొత్తం బకాయి | రిజర్వ్ ధర / ఎర్నెస్ట్ మని డిపాజిట్ | ప్రాపర్టీ తనిఖీ తేదీ మరియు సమయం | వేలం తేదీ & సమయం | వేలం తేదీకి ఒక రోజు ముందు | SARFAESI స్టేజి |
|---|---|---|---|---|---|---|---|---|
| (ఎ) | (బి) | (డి) | (సి) | (ఇ) | (ఎఫ్) | (జి) | (హెచ్) | (ఐ) |
| 1. | పెరుక ప్రసున్న (రుణగ్రహీత) పెరుక విజయలక్ష్మి (సహ రుణగ్రహీత) లోన్ అకౌంట్ నెం. LHDSK00001360502 | ఫ్లాట్ నం. 302, మూడవ అంతస్తు, లక్ష్మి నివాస్ మున్సిపల్ నం. 1-11-110/98/1 శ్యాంలాల్ బిల్డింగ్, బేగంపేట్, హైదరాబాద్ | రూ. 19,05,954/- మార్చి 26, 2025 | రూ. 23,22,000/- / రూ. 2,32,200/- | ఏప్రిల్ 30, 2025 ఉ॥ 11:00 గం॥లు మ॥ 03:00 గం॥లు | మే 06, 2025 మ॥ 02:00 గం॥లు మ॥ 03:00 గం॥లు | మే 05, 2025 సా॥ 05:00 గం॥ల లోపు | భౌతిక స్వాధీనం |

ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ వాల్యూట్రస్ట్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ (URL Link-https://BidDeal.in)లో నిర్వహించబడుతుంది. తనఖాదారులు/ నోటీసుకు మే 05, 2025 సాయంత్రం 05:00 గంటలలోపు వరకు తదుపరి వడ్డీతో మొత్తం బకాయిలు చెల్లించడానికి చివరి అవకాశం ఇవ్వబడింది. లేనట్లయితే ఈ సెక్యూర్డ్ అసెట్స్ పై షెడ్యూల్ ప్రకారం విక్రయించబడతాయి.
కాబోయే బిడ్డర్(లు) ఆర్టికల్ పైన పేర్కొన్న ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ బ్రాంచ్ ఆఫీస్ అడ్రస్‌లో మే 05, 2025 సా॥ 4:00 గం॥లలోపు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) RTGS/డిమాండ్ డ్రాఫ్ట్ (DD) (కాలమ్ (ఇ) ని చూడండి) సమర్పించాలి. కాబోయే బిడ్డర్(లు) తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ ఫారమ్ & బిడ్ నిబంధనలు మరియు షరతుల ఫారమ్ యొక్క సంతకం కాపీని కూడా ఆర్టికల్ పైన పేర్కొన్న ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ బ్రాంచ్ ఆఫీస్ చిరునామాలో మే 05, 2025న సాయంత్రం 05:00 గంటలలోపు సమర్పించాలి. ఆర్టికల్ పైన పేర్కొన్న బ్రాంచ్ ఆఫీస్ అడ్రస్‌లో చెల్లించవలసిన "ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్. - వేలం"కు అనుకూలంగా జాతీయ/షెడ్యూల్డ్ బ్యాంక్ నుండి ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ డిమాండ్ డ్రాఫ్ట్ (DD) ఉండాలి.
తనిఖీ, వేలం లేదా టెండర్ల సమర్పణ యొక్క నిబంధనలు మరియు షరతులకు సంబంధించి ఏవైనా మరిన్ని వివరణల కోసం, దయచేసి ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌ని 9920807300లో సంప్రదించండి.
అధీకృత అధికారికి ఇతర కారణాలను అందించకుండా ఏదైనా లేదా అన్ని బిడ్‌లను తిరస్కరించే హక్కు ఉంది. విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి https://www.icicihfc.comని సందర్శించండి.
తేదీ : మార్చి 30, 2025
ప్రదేశం : బేగంపేట
అధీకృత అధికారి, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
CIN Number:- U65922MH1999PLC120106

## ఫోన్ ట్యాపింగ్ కేసులో శ్రవణ్‌కుమార్‌ను విచారించిన అధికారులు

మొదటిపేజీ తరువాయి..

విదేశాల్లో ఉండి విచారణకు హాజరు కాలేదు. ఈక్రమంలో ఆయన ముందస్తు బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోవగా కోర్టు మంజూరు చేసింది. ఈక్రమంలో దేశానికి వచ్చిన ఆయనను పోలీసులు విచారించారు. స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ ఇన్వెస్టిగేట్ చేస్తున్నారు. 2 గంటలుగా శ్రవణ్ రావును విచారించారు. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుతో శ్రవణ్ రావుకు ఉన్న సంబంధాలపై ఆరా తీసింది. ఎన్నికల సమయంలో కొందరు కీలక రాజకీయ నేతల ఫోన్లు ట్యాప్ చేయాలనే ఆదేశాలు ఎవరి ద్వారా వచ్చేవి అని శ్రవణ్‌ను పోలీసులు ప్రశ్నించినట్టుగా తెలిసింది. దుబ్బాక, మునుగోడు ఉప ఎన్నికల్లో భారీ మొత్తంలో నగదు స్వాధీనం వెనుక అప్పటి టాస్క్‌ఫోర్స్‌ను మీరు అప్రమత్తం చేశారా.. విదేశాల నుంచి ఫోన్ ట్యాపింగ్ చేసేందుకు సాంకేతిక పరికరాలు కొనుగోలు చేశారా.. ఆ ఆదేశాలు మీకు ఇచ్చింది ఎవరు.. అని ప్రశ్నలు అని ప్రశ్నల వర్షం కురిపించినట్లు తెలుస్తోంది. ఫోన్ ట్యాపింగ్‌లో ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్ రావు టీమ్స్ ఏర్పాటు వెనుక మీ పాత్ర ఏంటి.. ప్రభుత్వంతో ప్రత్యక్ష ప్రమేయం లేని మీరు అసలు ఫోన్ ట్యాపింగ్‌లో ఎందుకు ఇన్వాల్వ్ అయ్యారు.. అంటూ పలు భిన్న కోణాల్లో శ్రవణ్ రావును సిట్ బృందం విచారణ చేపట్టింది.



SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032
పరిపాలనా కార్యాలయం: 6వ అంతస్తు (లెవల్ 2), భవనం నెం.Q2, ఆరం క్యూ పార్క్, జనరేషన్.4/1, TTC, థానే బేలాపూర్ రోడ్, ఘన్సోలి, నవీ ముంబై-400710
జోనల్ ఆఫీస్ చిరునామా: -శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, జోనల్ ఆఫీస్, వైరా రోడ్, SBI బిల్డింగ్స్, ఖమ్మం-507001

సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 కింద రూల్ 8(6) ప్రకారం 30 రోజుల తర్వాత అమ్మకం గురించి తెలియజేస్తూ రుణగ్రహీతకు అమ్మకపు నోటీసు

To, **1)విజయ్ కుమార్ వడ్డెం** S/o శేషగిరిరావు, వయస్సు:44 సంవత్సరాలు, Occu: విజయ్ గ్రానైట్ ఇండస్ట్రీస్, R/o: ఫ్లాట్ నం.502, 5వ అంతస్తు, సంస్కృతి అపార్ట్‌మెంట్స్, Vdo's కాలనీ, ఖమ్మం. పిన్ కోడ్:507158, సెల్:9666688231. **2) వడ్డెం రేణుకా దేవి** W/o విజయ్ కుమార్, వయస్సు: 42 సంవత్సరాలు, R/o: H.no.2-13, పోస్ట్ ఆఫీస్ లైన్, ముదిగొండ, ఖమ్మం. పిన్ కోడ్:507158, సెల్:9705404318. **3) రెడ్డిబోయిన శ్రీనివాసరావు** S/o సైదులు, వయస్సు: 42 సంవత్సరాలు, Occu: సా మిల్లు, R/o: H.No.8-2-57, బాలాజీ నగర్, ఖానాపురం హవేలీ, ఖమ్మం. పిన్ కోడ్:507002, సెల్:9849400488.
సర్/మేడమ్,
విషయం: సెక్యూరిటైజేషన్ మరియు ఫైనాన్షియల్ ఆస్తుల పునర్నిర్మాణం మరియు సెక్యూరిటీ వడ్డీ అమలు చట్టం, 2002 ప్రకారం సెక్యూరిటీ వడ్డీ (అమలు) నియమాలు, 2002 తో చదవండి సెక్యూర్డ్ క్రెడిటర్ కు రావాల్సిన మొత్తాన్ని తిరిగి పొందేందుకు వడ్డెం విజయ్ కుమార్, వడ్డెం రేణుకా దేవి (రుణగ్రహీత %ఉ% హామీదారు) కు చెందిన ఆస్తుల అమ్మకం గురించి ఉద్దేశించిన అమ్మకపు నోటీసు,
**రిఫరెన్స్: లోన్ అగ్రిమెంట్ నం.KHMAMTF1506250001.**
1. మీకు తెలియజేయాలనుకుంటున్నది ఏమిటంటే, మేము M/s. శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ అని పిలువబడేది) మా రిజిస్టర్డ్ ఆఫీస్ శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14A, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై- 600032 వద్ద ఉంది, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తులో (లెవల్ 2), భవనం నెం.Q2, ఔరం Q పార్క్, జనరల్ 4/1, TTC, థానే బేలాపూర్ రోడ్, ఘన్సోలి, నవీ ముంబై-400710 మరియు దాని జోనల్/బ్రాంచ్ ఆఫీసులలో ఒకటి ఖమ్మం (ఖమ్మం I) లోని వైరా రోడ్ వద్ద ఉంది, ఇది ఈ క్రింది నోటీసును జారీ చేస్తుంది.
2. సెక్యూర్డ్ క్రెడిటర్ - శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, 18-08-2023 తేదీన డిమాండ్ నోటీసు జారీ చేసింది మరియు అది 08-09-2023న సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) కింద పోస్ట్ చేయబడింది, 18-08-2023 నాటికి రూ.6114199/- (అరవై ఒక లక్షల పద్నాలుగు వేల నూట తొంభై తొమ్మిది రూపాయలు మాత్రమే) బకాయిలను అందులో నిర్దేశించిన సమయంలోపు తదుపరి వడ్డీ / ఖర్చులతో చెల్లించమని మిమ్మల్ని కోరడం జరిగింది. నిర్దేశించిన వ్యవధిలోపు మీరు చెప్పిన నోటీసును పాటించడంలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడిన చట్టంలోని సెక్షన్ 13(4) కింద 20.02.2024న అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ సెక్యూర్డ్ ఆస్తులను సింబాలిక్ స్వాధీనం చేసుకున్నారు. మరియు ఆ తరువాత కూడా అధీకృత అధికారి సెక్షన్ 14(1) కింద గౌరవనీయులైన CJM ఖమ్మం ముందు Cr l. MP No: 87/2024 వద్ద చట్టంలోని సెక్షన్ 14 కింద కార్యనిర్వాహక సహాయంతో 24.03.2025న ఆస్తులను భౌతికంగా స్వాధీనం చేసుకున్నట్లుగా పిటిషన్ కూడా దాఖలు చేశారు.
3. సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనం చేసుకున్న తర్వాత కూడా, మీరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించలేదు, ఈ నోటీసు అందిన తేదీ/ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజుల తర్వాత, ప్రత్యేక ఇ-వేలం అమ్మకపు నోటీసు ద్వారా పబ్లిక్ ఇ-వేలం నిర్వహించడం ద్వారా క్రింద పేర్కొన్న ఆస్తిని విక్రయించడం అవసరం అయింది. ఇ-వేలం తేదీ మరియు సమయం ఆస్తి యొక్క రిజర్వ్ ధర మరియు ఇ-వేలం నిర్వహించాల్సిన సర్వీస్ ప్రొవైడర్ వివరాలతో పాటు మీకు విడిగా తెలియజేయబడుతుంది.
4. కాబట్టి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ కు చెల్లించాల్సిన మొత్తాన్ని, తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మరియు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ చేసిన ఖర్చులతో సహా అమ్మకపు నోటీసు ప్రచురించే తేదీకి ముందు చెల్లించమని మేము మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాము. ఆస్తి అమ్మకానికి సంబంధించి తదుపరి చర్యలు తీసుకోబడవు మరియు చట్టంలోని సెక్షన్ 13 (8) కింద నిర్దేశించిన విధంగా మీరు మీ ఆస్తిని తిరిగి పొందవచ్చు.
నోటీసు తేదీ నుండి 30 (ముప్పై) రోజుల పైన పేర్కొన్న చట్టబద్ధమైన వ్యవధిలోపు మీరు మొత్తం బకాయిలను చెల్లించడంలో విఫలమైతే లేదా నిర్లక్ష్యం చేస్తే, పైన పేర్కొన్న రుణ సౌకర్యానికి సంబంధించి మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ చెల్లించాల్సిన బకాయిలను వసూలు చేయడానికి కింద సంతకంకందారుకు పైన పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తిని విక్రయించడం తప్ప వేరే మార్గం ఉండదని దయచేసి గమనించండి.
ఈ ఉద్దేశ్య అమ్మకపు నోటీసును సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్), 2002లోని నియమం 8(6)కి అనుగుణంగా జారీ చేస్తున్నారు.
మా ఆర్థిక సంస్థకు అందుబాటులో ఉన్న ఇతర హక్కులు మరియు పరిష్కారాలకు పక్షపాతం లేకుండా ఈ నోటీసు మీకు జారీ చేయబడింది
**ఆస్తి షెడ్యూల్: ఐటమ్ నెం.1):** ఓపెన్ హౌస్ ప్లాట్లు 14 నుండి 25 వరకు మొత్తం 1849.75 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్నాయి, సర్వే నం.160/a/3 నుండి ఖమ్మం జిల్లాలోని ముదిగొండ గ్రామం మరియు మండలంలో ఉంది, దీని సరిహద్దు: తూర్పు వైపు: వడ్డెం వెంకటేశ్వర్లు భూమి, పడమర వైపు: 25 అడుగుల ప్రతిపాదిత రహదారి, ఉత్తరం వైపు: 25 అడుగుల ప్రతిపాదిత రహదారి, దక్షిణం వైపు: వడ్డెం వెంకటేశ్వర్లు భూమి.
**ఐటమ్ నెం.2):** ముదిగొండ గ్రామం మరియు ఖమ్మం జిల్లా మండలంలోని ఓపెన్ హౌస్ ప్లాట్లు 26 నుండి 32,60 మరియు 61 వరకు సర్వే నం.160/a/3 నుండి మొత్తం 1896.66 చదరపు గజాలు, సరిహద్దులు: తూర్పు వైపు: 25 అడుగుల ప్రతిపాదిత రహదారి, పడమర వైపు: 25 అడుగుల ప్రతిపాదిత రహదారి మరియు ప్లాట్ నెం.62 మరియు 68, ఉత్తరం వైపు: 25 అడుగుల ప్రతిపాదిత రహదారి, దక్షిణం వైపు: వడ్డెం వెంకటేశ్వర్లు భూమి మరియు ప్లాట్ నెం.62.
తేది: 28.03.2025
ప్రదేశం: ముదిగొండ, ఖమ్మం
సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
MANAPPURAM HOME FINANCE LTD.
ఇంతకుముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
మనప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, యూనిట్ 301-315, 3వ అంతస్తు, ఎ వింగ్, కనాకియా వాల్ స్ట్రీట్, అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబాయి-400093, కాంటాక్ట్ నం.022-68194000/022-66211000. బ్రాంచ్: తిరుమల టాలీస్ X రోడ్

అమ్మకం కమ్ వేలం ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 కింద క్ర.సం. 1లో పేర్కొన్న రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులకు మేము ఈ సేల్ నోటీసును జారీ చేస్తున్నాము. ఈ తేదీ నుండి 30 రోజులలోపు క్రింద పేర్కొనబడిన బకాయిలను చెల్లించాలని కోరడం జరుగుతుంది లేనిపక్షంలో దిగువ వివరణలో పేర్కొన్న సెక్యూర్డ్ ప్రాపర్టీ సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(4) యొక్క సబ్ రూల్ 6 ఆఫ్ రూల్ 8 ప్రకారం పబ్లిక్ వేలం ద్వారా విక్రయించబడుతుంది. అలాగే పేర్కొన్న చట్టం కింద క్ర.సం. 1లో పేర్కొన్న రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులకు వేలం నోటీసు ఇవ్వడం జరిగింది.

| క్ర. సం. | లోన్ అకౌంట్ నంబర్ | రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీత/లు & గ్యారంటర్/లు పేరు | స్థిరాస్తి వివరాలు | స్వాధీనతా తేది | బకాయి మొత్తం అమౌంట్ రూ. | రిజర్వ్ ధర మరియు ఇఎండి అమౌంట్ రూ. | ప్రాపర్టీ తనిఖీ తేది | వేలం తేదీ & సమయం |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | NHL0111 0014290 | అగ్గనూరు నర్సిములు, అగ్గనూరు మమత, మైనం సైదులు | ఇం.నం.: 1-47 (320811000047), గద్దికొండారం గ్రామం, తిప్పర్తి మండలం నల్గొండ జిల్లా, గద్దికొండారం నల్గొండ, P.o మామిడ్యాల, నల్గొండ, తెలంగాణ, పిన్: 508247 | 27-02-2025 | రూ. 5,63,781/- | రూ. 12,10,968/- & రూ. 3,02,742/- | 07-04-2025 | 03-05-2025 till 03:00PM |

**వేలం జరుగు ప్రదేశం:** మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్. H.NO: 2-4-95, మహిళా పోలీస్ స్టేషన్ దగ్గర, మునిసిపల్ ఆఫీస్ ఎదురుగా బోయిగల్లీ రోడ్డు, వీక్లీ బజార్, శివాజీ నగర్, తిరుమల టాలీస్ X రోడ్ నిజామాబాద్-503001
**నిబంధనలు & షరతులు:** (1) వేలంలో పాల్గొనేందుకు, ఉద్దేశించిన బిడ్డర్లు "మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్"కు అనుకూలంగా DD ద్వారా డబ్బును డిపాజిట్ చేయాలి. (2) విజయవంతమైన బిడ్డర్ తన/ఆమెకు అనుకూలంగా నిర్ణయించబడిన సేల్‌పై తక్షణమే బిడ్ మొత్తంలో 25% చెల్లించాలి, జమ చేసిన డబ్బును మినహాయించి బ్యాలెన్స్ సేల్ ధరను సేల్ కమ్యూనికేషన్ తేదీ నుండి 15 రోజులలోపు చెల్లించాలి. (3) విజయవంతమైన బిడ్డర్ చెల్లింపులను అమలు చేయడంలో డిఫాల్ట్ అయితే లేదా ఏదైనా పద్ధతిలో విక్రయ నిబంధనలకు కట్టుబడి ఉండకపోతే, ఇప్పటికే ఉన్న మొత్తం డిపాజిట్ జప్తు చేయబడుతుంది మరియు అతను / ఆమెకు అటువంటి జప్తు చేసిన మొత్తంపై ఎటువంటి క్లెయిమ్ ఉండదు. (4) ఏదైనా కారణం చేత, పబ్లిక్ వేలం రోజున, రిజర్వ్ ధర కార్యరూపం దాల్చకపోతే, రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీత/కి ఎలాంటి తదుపరి నోటీసు ఇవ్వకుండా టెండర్/ప్రైవేట్ ఒప్పందం కోసం పిలిచే హక్కు అధీకృత అధికారికి ఉంది. గ్యారెంటర్/లు మరియు సాధారణ ప్రజలు, సంబంధిత ఆస్తిని ఆ తర్వాత అనుకూలమైన తేదీలో ఎదుర్కోవడానికి. (5) విక్రయం "ఎక్కడ ఎలా ఉన్నదో అక్కడ అలాగే" మరియు "ఏదయితో ఉందో అది" ప్రాతిపదికన, ఆసక్తి గల వ్యక్తులు ఆస్తి యొక్క టైటిల్ మరియు ప్రభుత్వం నుండి / సెమీ గవర్నమెంట్ శాఖ ఏదైనా ఉంటే, క్లెయిమ్‌లు/బకాయిల గురించి ఆస్తిని ప్రభావితం చేసే ఏదైనా వారి స్వంత స్వతంత్ర విచారణలు చేయాలి. ఈ ఆస్తులపై చెల్లించాల్సిన మరియు బకాయిలు ఏవైనా చట్టబద్ధమైన లేదా ఇతర బకాయిలు కొనుగోలుదారులు/బిడ్డర్లు మాత్రమే భరించవలసి ఉంటుంది. ఆస్తిని బదిలీ చేయడానికి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలు, బదిలీ రుసుము మొదలైన వాటితో సహా అన్ని రకాల ఖర్చులు కొనుగోలుదారు మాత్రమే భరించాలి మరియు కంపెనీ ఏ విధంగానూ బాధ్యత వహించదు. (6) అధీకృత అధికారి ఎటువంటి నోటీసు లేకుండా ఈ ప్రకటన/అమ్మకం యొక్క నిబంధనలు మరియు షరతులను జోడించడం లేదా తొలగించడం వంటి వాటికి ఎలాంటి కారణం చెప్పకుండానే అన్ని లేదా ఏవైనా బిడ్‌లను అంగీకరించడానికి లేదా తిరస్కరించడానికి లేదా వేలాన్ని వాయిదా వేయడానికి / రద్దు చేయడానికి హక్కును కలిగి ఉంటారు. (7) EMD మొత్తాన్ని చెల్లించడానికి ఉద్దేశించిన బిడ్డర్ వేలం తేదీకి ముందు కార్యాలయ సమయంలో కంపెనీ వద్ద ఉన్న ఆస్తి పత్రాల కాపీలను ధృవీకరించవచ్చు. (8) ఇది పైన వివరించిన ఆస్తిని విక్రయించే ఆఫర్ కాదని, వేలం/బిడ్డింగ్‌లో పాల్గొనడం ద్వారా కొనుగోలు చేయడానికి ఆఫర్ చేయడానికి ప్రజలకు ఆహ్వానం మాత్రమేనని దయచేసి గమనించండి.
తేది: 30/03/2025, ప్రదేశం: తెలంగాణ
సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
MANAPPURAM HOME FINANCE LTD.
ఇంతకుముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
మనప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, యూనిట్ 301-315, 3వ అంతస్తు, ఎ వింగ్, కనాకియా వాల్ స్ట్రీట్, అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబాయి-400093, కాంటాక్ట్ నం.022-68194000/022-66211000. బ్రాంచ్: తిరుమల టాలీస్ X రోడ్

అమ్మకం కమ్ వేలం ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 కింద క్ర.సం. 1లో పేర్కొన్న రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులకు మేము ఈ సేల్ నోటీసును జారీ చేస్తున్నాము. ఈ తేదీ నుండి 30 రోజులలోపు క్రింద పేర్కొనబడిన బకాయిలను చెల్లించాలని కోరడం జరుగుతుంది లేనిపక్షంలో దిగువ వివరణలో పేర్కొన్న సెక్యూర్డ్ ప్రాపర్టీ సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(4) యొక్క సబ్ రూల్ 6 ఆఫ్ రూల్ 8 ప్రకారం పబ్లిక్ వేలం ద్వారా విక్రయించబడుతుంది. అలాగే పేర్కొన్న చట్టం కింద క్ర.సం. 1లో పేర్కొన్న రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులకు వేలం నోటీసు ఇవ్వడం జరిగింది.

| క్ర. సం. | లోన్ అకౌంట్ నంబర్ | రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీత/లు & గ్యారంటర్/లు పేరు | స్థిరాస్తి వివరాలు | స్వాధీనతా తేది | బకాయి మొత్తం అమౌంట్ రూ. | రిజర్వ్ ధర మరియు ఇఎండి అమౌంట్ రూ. | ప్రాపర్టీ తనిఖీ తేది | వేలం తేదీ & సమయం |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | NLAP011 1011349 | షేక్ రియాజ్, తమీమ తబస్సుమ్, షేక్ అజాస్ | ఇం.నం. 19-48, హుస్నాబాద్ గ్రామం, హుస్నాబాద్ మండలం, సిద్ధిపేట్-జిల్లా, సత్య సాయిబాబా సదనం దగ్గర, పి.ఓ. హుస్నాబాద్, కరీంనగర్, తెలంగాణ, పిన్: 505467 | 27-02-2025 | రూ. 4,02,122/- | రూ. 10,83,600/- & రూ. 2,70,900/ | 07-04-2025 | 03-05-2025 till 03:00PM |

**వేలం జరుగు ప్రదేశం:** మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్. H.NO: 2-4-95, మహిళా పోలీస్ స్టేషన్ దగ్గర, మునిసిపల్ ఆఫీస్ ఎదురుగా బోయిగల్లీ రోడ్డు, వీక్లీ బజార్, శివాజీ నగర్, తిరుమల టాలీస్ X రోడ్ నిజామాబాద్-503001
**నిబంధనలు & షరతులు:** (1) వేలంలో పాల్గొనేందుకు, ఉద్దేశించిన బిడ్డర్లు "మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్"కు అనుకూలంగా DD ద్వారా డబ్బును డిపాజిట్ చేయాలి. (2) విజయవంతమైన బిడ్డర్ తన/ఆమెకు అనుకూలంగా నిర్ణయించబడిన సేల్‌పై తక్షణమే బిడ్ మొత్తంలో 25% చెల్లించాలి, జమ చేసిన డబ్బును మినహాయించి బ్యాలెన్స్ సేల్ ధరను సేల్ కమ్యూనికేషన్ తేదీ నుండి 15 రోజులలోపు చెల్లించాలి. (3) విజయవంతమైన బిడ్డర్ చెల్లింపులను అమలు చేయడంలో డిఫాల్ట్ అయితే లేదా ఏదైనా పద్ధతిలో విక్రయ నిబంధనలకు కట్టుబడి ఉండకపోతే, ఇప్పటికే ఉన్న మొత్తం డిపాజిట్ జప్తు చేయబడుతుంది మరియు అతను / ఆమెకు అటువంటి జప్తు చేసిన మొత్తంపై ఎటువంటి క్లెయిమ్ ఉండదు. (4) ఏదైనా కారణం చేత, పబ్లిక్ వేలం రోజున, రిజర్వ్ ధర కార్యరూపం దాల్చకపోతే, రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీత/కి ఎలాంటి తదుపరి నోటీసు ఇవ్వకుండా టెండర్/ప్రైవేట్ ఒప్పందం కోసం పిలిచే హక్కు అధీకృత అధికారికి ఉంది. గ్యారెంటర్/లు మరియు సాధారణ ప్రజలు, సంబంధిత ఆస్తిని ఆ తర్వాత అనుకూలమైన తేదీలో ఎదుర్కోవడానికి. (5) విక్రయం "ఎక్కడ ఎలా ఉన్నదో అక్కడ అలాగే" మరియు "ఏదయితో ఉందో అది" ప్రాతిపదికన, ఆసక్తి గల వ్యక్తులు ఆస్తి యొక్క టైటిల్ మరియు ప్రభుత్వం నుండి / సెమీ గవర్నమెంట్ శాఖ ఏదైనా ఉంటే, క్లెయిమ్‌లు/బకాయిల గురించి ఆస్తిని ప్రభావితం చేసే ఏదైనా వారి స్వంత స్వతంత్ర విచారణలు చేయాలి. ఈ ఆస్తులపై చెల్లించాల్సిన మరియు బకాయిలు ఏవైనా చట్టబద్ధమైన లేదా ఇతర బకాయిలు కొనుగోలుదారులు/బిడ్డర్లు మాత్రమే భరించవలసి ఉంటుంది. ఆస్తిని బదిలీ చేయడానికి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలు, బదిలీ రుసుము మొదలైన వాటితో సహా అన్ని రకాల ఖర్చులు కొనుగోలుదారు మాత్రమే భరించాలి మరియు కంపెనీ ఏ విధంగానూ బాధ్యత వహించదు. (6) అధీకృత అధికారి ఎటువంటి నోటీసు లేకుండా ఈ ప్రకటన/అమ్మకం యొక్క నిబంధనలు మరియు షరతులను జోడించడం లేదా తొలగించడం వంటి వాటికి ఎలాంటి కారణం చెప్పకుండానే అన్ని లేదా ఏవైనా బిడ్‌లను అంగీకరించడానికి లేదా తిరస్కరించడానికి లేదా వేలాన్ని వాయిదా వేయడానికి / రద్దు చేయడానికి హక్కును కలిగి ఉంటారు. (7) EMD మొత్తాన్ని చెల్లించడానికి ఉద్దేశించిన బిడ్డర్ వేలం తేదీకి ముందు కార్యాలయ సమయంలో కంపెనీ వద్ద ఉన్న ఆస్తి పత్రాల కాపీలను ధృవీకరించవచ్చు. (8) ఇది పైన వివరించిన ఆస్తిని విక్రయించే ఆఫర్ కాదని, వేలం/బిడ్డింగ్‌లో పాల్గొనడం ద్వారా కొనుగోలు చేయడానికి ఆఫర్ చేయడానికి ప్రజలకు ఆహ్వానం మాత్రమేనని దయచేసి గమనించండి.
తేది: 30/03/2025, ప్రదేశం: తెలంగాణ
సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
MANAPPURAM HOME FINANCE LTD.
ఇంతకుముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
మనప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, యూనిట్ 301-315, 3వ అంతస్తు, ఎ వింగ్, కనాకియా వాల్ స్ట్రీట్, అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబాయి-400093, కాంటాక్ట్ నం.022-68194000/022-66211000. బ్రాంచ్: తిరుమల టాలీస్ X రోడ్

అమ్మకం కమ్ వేలం ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 కింద క్ర.సం. 1లో పేర్కొన్న రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులకు మేము ఈ సేల్ నోటీసును జారీ చేస్తున్నాము. ఈ తేదీ నుండి 30 రోజులలోపు క్రింద పేర్కొనబడిన బకాయిలను చెల్లించాలని కోరడం జరుగుతుంది లేనిపక్షంలో దిగువ వివరణలో పేర్కొన్న సెక్యూర్డ్ ప్రాపర్టీ సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(4) యొక్క సబ్ రూల్ 6 ఆఫ్ రూల్ 8 ప్రకారం పబ్లిక్ వేలం ద్వారా విక్రయించబడుతుంది. అలాగే పేర్కొన్న చట్టం కింద క్ర.సం. 1లో పేర్కొన్న రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులకు వేలం నోటీసు ఇవ్వడం జరిగింది.

| క్ర. సం. | లోన్ అకౌంట్ నంబర్ | రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీత/లు & గ్యారంటర్/లు పేరు | స్థిరాస్తి వివరాలు | స్వాధీనతా తేది | బకాయి మొత్తం అమౌంట్ రూ. | రిజర్వ్ ధర మరియు ఇఎండి అమౌంట్ రూ. | ప్రాపర్టీ తనిఖీ తేది | వేలం తేదీ & సమయం |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | NLAP011 1009228 | ఎండీ ఖాజా నయీం, నసీమ్ సబిహా, మహ్మద్ జావీద్ | ప్లాట్ నెం 9, S.y No 689, H. నెం-4-3-251 దగ్గర, భూమ్ నగర్, పెద్దపల్లి గ్రామం, అమ్మ హాస్పిటల్ దగ్గర, కరీంనగర్, P.o పెద్దపల్లి H.o, కరీం నగర్, తెలంగాణ, పిన్: 505172 | 24-02-2025 | రూ. 6,27,678/- | రూ. 24,67,800/- & రూ.6,16,950/- | 07-04-2025 | 03-05-2025 till 03:00PM |

**వేలం జరుగు ప్రదేశం:** మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్. H.NO: 2-4-95, మహిళా పోలీస్ స్టేషన్ దగ్గర, మునిసిపల్ ఆఫీస్ ఎదురుగా బోయిగల్లీ రోడ్డు, వీక్లీ బజార్, శివాజీ నగర్, తిరుమల టాలీస్ X రోడ్ నిజామాబాద్-503001
**నిబంధనలు & షరతులు:** (1) వేలంలో పాల్గొనేందుకు, ఉద్దేశించిన బిడ్డర్లు "మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్"కు అనుకూలంగా DD ద్వారా డబ్బును డిపాజిట్ చేయాలి. (2) విజయవంతమైన బిడ్డర్ తన/ఆమెకు అనుకూలంగా నిర్ణయించబడిన సేల్‌పై తక్షణమే బిడ్ మొత్తంలో 25% చెల్లించాలి, జమ చేసిన డబ్బును మినహాయించి బ్యాలెన్స్ సేల్ ధరను సేల్ కమ్యూనికేషన్ తేదీ నుండి 15 రోజులలోపు చెల్లించాలి. (3) విజయవంతమైన బిడ్డర్ చెల్లింపులను అమలు చేయడంలో డిఫాల్ట్ అయితే లేదా ఏదైనా పద్ధతిలో విక్రయ నిబంధనలకు కట్టుబడి ఉండకపోతే, ఇప్పటికే ఉన్న మొత్తం డిపాజిట్ జప్తు చేయబడుతుంది మరియు అతను / ఆమెకు అటువంటి జప్తు చేసిన మొత్తంపై ఎటువంటి క్లెయిమ్ ఉండదు. (4) ఏదైనా కారణం చేత, పబ్లిక్ వేలం రోజున, రిజర్వ్ ధర కార్యరూపం దాల్చకపోతే, రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీత/కి ఎలాంటి తదుపరి నోటీసు ఇవ్వకుండా టెండర్/ప్రైవేట్ ఒప్పందం కోసం పిలిచే హక్కు అధీకృత అధికారికి ఉంది. గ్యారెంటర్/లు మరియు సాధారణ ప్రజలు, సంబంధిత ఆస్తిని ఆ తర్వాత అనుకూలమైన తేదీలో ఎదుర్కోవడానికి. (5) విక్రయం "ఎక్కడ ఎలా ఉన్నదో అక్కడ అలాగే" మరియు "ఏదయితో ఉందో అది" ప్రాతిపదికన, ఆసక్తి గల వ్యక్తులు ఆస్తి యొక్క టైటిల్ మరియు ప్రభుత్వం నుండి / సెమీ గవర్నమెంట్ శాఖ ఏదైనా ఉంటే, క్లెయిమ్‌లు/బకాయిల గురించి ఆస్తిని ప్రభావితం చేసే ఏదైనా వారి స్వంత స్వతంత్ర విచారణలు చేయాలి. ఈ ఆస్తులపై చెల్లించాల్సిన మరియు బకాయిలు ఏవైనా చట్టబద్ధమైన లేదా ఇతర బకాయిలు కొనుగోలుదారులు/బిడ్డర్లు మాత్రమే భరించవలసి ఉంటుంది. ఆస్తిని బదిలీ చేయడానికి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలు, బదిలీ రుసుము మొదలైన వాటితో సహా అన్ని రకాల ఖర్చులు కొనుగోలుదారు మాత్రమే భరించాలి మరియు కంపెనీ ఏ విధంగానూ బాధ్యత వహించదు. (6) అధీకృత అధికారి ఎటువంటి నోటీసు లేకుండా ఈ ప్రకటన/అమ్మకం యొక్క నిబంధనలు మరియు షరతులను జోడించడం లేదా తొలగించడం వంటి వాటికి ఎలాంటి కారణం చెప్పకుండానే అన్ని లేదా ఏవైనా బిడ్‌లను అంగీకరించడానికి లేదా తిరస్కరించడానికి లేదా వేలాన్ని వాయిదా వేయడానికి / రద్దు చేయడానికి హక్కును కలిగి ఉంటారు. (7) EMD మొత్తాన్ని చెల్లించడానికి ఉద్దేశించిన బిడ్డర్ వేలం తేదీకి ముందు కార్యాలయ సమయంలో కంపెనీ వద్ద ఉన్న ఆస్తి పత్రాల కాపీలను ధృవీకరించవచ్చు. (8) ఇది పైన వివరించిన ఆస్తిని విక్రయించే ఆఫర్ కాదని, వేలం/బిడ్డింగ్‌లో పాల్గొనడం ద్వారా కొనుగోలు చేయడానికి ఆఫర్ చేయడానికి ప్రజలకు ఆహ్వానం మాత్రమేనని దయచేసి గమనించండి.
తేది: 30/03/2025, ప్రదేశం: తెలంగాణ
సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

## పదో పేపర్ల తరలింపులో పోస్టల్ సిబ్బంది నిర్లక్ష్యం

మొదటిపేజీ తరువాయి..

వ్యవహరించడం దారుణమని మండిపడుతున్నారు. తాము రాసిన ఆన్సర్ షీట్లు ఎక్కడ చిరిగిపోయాయో అని.. వాల్యూయేషన్ చేసే సమయంలో సిబ్బంది వీటిని ఏవిధంగా పరిగణలోకి తీసుకుంటారో అని, మార్కులు ఏ విధంగా వేస్తారో అని భయపడుతున్న పరిస్థితి. కారేపల్లిలో పదో తరగతి పరీక్షలు జరిగిన తర్వాత సైన్స్ పేపర్ 1కు సంబంధించి ఆన్సర్ పేపర్లను పోస్టల్ సిబ్బంది జాగ్రత్తగా ప్యాక్ చేసి తరలించాల్సి ఉంది. అయితే ఆన్సర్ పేపర్లను సరైన విధంగా ప్యాక్ చేయకుండా పేపర్లను తరలించడం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పరీక్షలు రాసిన విద్యార్థులు కూడా భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎగ్జామ్ పేపర్లను పోలీసు భద్రతతో తీసుకెళ్లి పరీక్షా కేంద్రాల్లో ఇచ్చి, విద్యార్థుల చేత పరీక్షలు రాయిస్తారో.. అదే విధంగా పరీక్ష రాసిన పేపర్లను కూడా అంతే జాగ్రత్తగా తీసుకెళ్లాల్సి ఉంటుంది. కానీ ఆన్సర్ పేపర్లను తరలించడంతో విద్యాశాఖ అధికారులు, పోస్టల్ సిబ్బంది మాత్రం పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరించారు. డ్యామేజ్ అయిన ఆన్సర్ పేపర్ల పరిస్థితి ఏంటి అని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు.

Muthoot Homefin
ముత్తూట్ హోమ్‌ఫిన్ (ఇండియా) లిమిటెడ్
కార్పొరేట్ ఆఫీస్: యూనిట్ నెం. 19-ఎన్ఇ, 19వ అంతస్తు, ది రూబి, సేనాపతి బాపట్ మార్గ్, రూపారెల్ కాలేజ్ దగ్గర, దాదర్ (వెస్ట్), ముంబయి, మహారాష్ట్ర-400028

డిమాండ్ నోటీసు
**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3(1)తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద నోటీసు.**
ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (సదరు చట్టము) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడుతూ సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచు ముత్తూట్ హోమ్‌ఫిన్ (ఇండియా) లిమిటెడ్ (ఎంహెచ్ఐఎల్) వారి అధీకృత అధికారి అయిన క్రింది సంతకముదారు సదరు చట్టములోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన డిమాండ్ నోటీసుల ప్రకారము క్రింద తెలిపిన రుణగ్రహీత/లు (సదరు రుణగ్రహీత)లను డిమాండ్ నోటీసు/లులలో సదరు మొత్తములను తిరిగి చెల్లించవలసిందిగా కోరడమైనది.
ఇందుకు సంబంధించి ఈ నోటీసు ద్వారా మరొకసారి తెలియజేయడమేమనగా ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా రుణగ్రహీతను ఎంహెచ్ఐఎల్‌కు చెల్లించవలసిందిగా కోరుతూ క్రింద తెలిపిన బకాయి మొత్తములు, సదరు డిమాండ్ నోటీసులలో వివరణాత్మకముగా తెలిపినట్లు సాలుకు 2% చొప్పున తదుపరి వడ్డీతో రుణము తీరే వరకు మరియు/లేదా చెల్లింపు తేదీ వరకు వ్రాత పూర్వక/ఇతర రుణ ఒప్పంద పత్రముల క్రింద రుణగ్రహీతల ద్వారా అమలు పరచినారు. సదరు రుణగ్రహీతల ద్వారా ఎంహెచ్ఐఎల్ క్రింద తెలిపిన ఆస్తులను రుణ బకాయిల తిరిగి చెల్లింపుల కొరకు సెక్యూరిటీగా ఉంచినారు.

| క్ర. సం | రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/ హామీదారు పేరు/రుణ ఖాతా నెం./బ్రాంచ్ | మొత్తం రావలసిన బకాయిలు (రూ.) | డిమాండ్ నోటీసు తేది | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి) |
|---|---|---|---|---|
| 1. | జి హరి కృష్ణ/ బాషికాల వసుమతి/ 051-05100760/051-05100466/కరీంనగర్ | రూ. 11,72,225/- (రూపాయలు పదకొండు లక్షల డెబ్బై రెండు వేల రెండు వందల ఇరవై ఐదు మాత్రమే) & రూ. 18,76,041/- (రూపాయలు పద్దెనిమిది లక్షల డెబ్బై ఆరు వేల నలభై ఒక్కటి మాత్రమే) | 21-మార్చి-2025 | తెలంగాణ-501401, మేడ్చల్-మాల్కాజ్‌గిరి జిల్లా, ఎల్లమ్మ తోట మేడ్చల్, సర్వే నెం. 1057, ప్లాట్ నెం. 46/భాగము (దక్షిణం వైపు పోర్షన్), ఇం.నెం. 4-39/ఎఫ్ యావదాస్తి. |
| 2. | యెనపోతుల వెంటేష్/ అన్నపోతుల అనసూయ/ KNR-NHL-000256/ కరీంనగర్ | రూ. 6,34,754/- (రూపాయలు ఆరు లక్షల ముప్పై నాలుగు వేల ఏడు వందల యాభై నాలుగు మాత్రమే) | 20-మార్చి-2025 | ఇండివిడుయల్ హౌస్, మున్నూరుకాపు సంగం, ఇబ్రహీంనగర్ గ్రా॥, మెదక్ 502267, తెలంగాణ |

సదరు రుణగ్రహీతలు ఎంహెచ్ఐఎల్ కు పైన తెలిపిన బకాయి మొత్తము చెల్లించుటలో విఫలమైనచో సదరు చట్టము మరియు వర్తించు రూల్స్‌లో రుణగ్రహీతల బాధ్యత మరియు పర్యవసనముగా సెక్షన్ 13(4) క్రింద పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులపై చర్యలు తీసుకొనుటకు ఎంహెచ్ఐఎల్ ముందుకు సాగెదరు.
ఎంహెచ్ఐఎల్ వారి వ్రాత పూర్వక ముందస్తు అనుమతి లేకుండా పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులపై అమ్మకము, లీజు లేదా ఇతర విధములైన బదిలీ చేయుటకు సదరు చట్టము క్రింద రుణగ్రహీతలను నిషేధించడమైనది. కావున సదరు చట్టము లేదా రూల్స్‌లోని నిబంధనలను ఎవరైన వ్యక్తి ఉల్లంఘించిన లేదా ఉల్లంఘనకు పాల్పడినచో సదరు చట్టము క్రింద జైలు శిక్ష మరియు/లేదా జరిమానాకు శిక్షార్హులు.
తేది: మార్చి 30, 2025
ప్రదేశం: మేడ్చల్-మల్కాజ్‌గిరి, మెదక్
సం/- అధీకృత అధికారి
ముత్తూట్ హోమ్‌ఫిన్ (ఇండియా) లిమిటెడ్

## కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరికలు

### గులాబీ కండువా కప్పి ఆహ్వానించిన జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్

కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు నచ్చక ఆ పార్టీ నాయకులు శనివారం రోజున బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు.మండలంలోని జాల్ బాయ్ తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు సబావత్ రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు



సబావత్ హనుమంతు,సబావత్ శ్రీనివాస్, భూక్యా తిరుపతి,జరుపుల రాములు,జరుపుల రాజు,జరుపుల భీముడు,కోడవత్ తిరుపతి,కోడవత్ పరుమేశ్,కోడవత్ సూర్య,పూల్యా,ఈర్య,సంతోష్ గణేష్,దాస్య లిబీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పింగిళి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ..బీఆర్ఎస్‌లో చేరిన వారంతా కలిసి మెలిసి పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లు భూక్యా జూంలాల్ నాయక్,తాళ్ళపల్లి పోషయ్య గౌడ్ ,మాజీ సర్పంచ్ రాజు,ఏడేల్లి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తారా ప్రభుత్వ కళాశాల ఎ ఐసెట్ మరియు ఇంటిగ్రేటెడ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ కోచింగ్ ప్రోగ్రామ్ ప్రారంభం

సంగారెడ్డి జిల్లాలోతారా ప్రభుత్వ కళాశాల ఎసంగారెడ్డి, కెరీర్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో స్మార్ట్ ప్రేప్ ఐసెట్ మరియు ఇంటిగ్రేటెడ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ కోచింగ్" ప్రోగ్రామ్ ఎంబీఏ మరియు ఎంసీఏ అభ్యర్థులకు ప్రారంభించబడింది. ఈ కార్యక్రమం, పరీక్షల్లో విజయం సాధించడానికి అవసరమైన సాధనాలను విద్యార్థులకు అందించడమే లక్ష్యంగా ఉ





ంటుంది. ఈ కార్యక్రమం గణితం, ఇంగ్లీష్ మరియు టిఎస్‌కెసి విభాగాల సహకారంతో నిర్వహించబడింది. ఈ కార్యక్రమ%శీ% కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే ఏఎస్ ఎస్ రత్న ప్రసాద్ అధ్యక్షత వహించారు. విజయాన్ని సాధించడానికి కేవలం కష్టపడి పనిచేయడం మాత్రమే కాదు, స్మార్ట్ ప్రిపరేషన్.కూడా ఎంతో కీలకమని ఆయన ప్రతిపాదించారు. తన ప్రసంగంలో, ప్రిన్సిపాల్ ఆశయం మరియు సాధన మధ్య ఉన్న గ్యాప్‌ను పూరించడానికి ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు స్టూడెంట్స్‌ఎక్స్పోర్ట్ మెట్రో షాప్ మరియు తాజా పద్ధతులు విద్యార్థులకు సిద్ధమై ఉండేందుకు సహాయపడతాయని ఆయన చెప్పారు. కెరీర్ గైడెన్స్ సెల్ కన్వీనర్ డాక్టర్ ఆర్. కరుణ ఈ కార్యక్రమం యొక్క ప్రాముఖ్యతను వివరించారు మరియు కోచింగ్ యొక్క వివరాలను వివరించారు. ఈ కోచింగ్ పరీక్షా నిర్మాణం పై స్పష్టత ఇవ్వడం సమస్య పరిష్కార నైపుణ్యాలను మెరుగుపరచడం మరియు వ్యక్తిగత మద్దతు అందించడం ద్వారా విద్యార్థులకు ఎంతగానో ప్రయోజనం ఉంటుందని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫ్యాకల్టీ సభ్యులు డాక్టర్ కెసుజాత, డాక్టర్ శ్రీనివాస రావు మిస్ సంగీత భవానా మరియు నాగారాణి కూడా పాల్గొన్నారు.

## మల్కాజిగిరి నియోజకవర్గం లోని వివిధ కూడళ్లలో చలివేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

మల్కాజ్గిరి, అల్వాల్ మార్చ్ 29 (సాక్ష్యం న్యూస్):

మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలో ముఖ్య కూడళ్లలో ప్రజలకు చలివెంద్రాలను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు అల్వాల్, మల్కాజిగిరి, మచ్చ బొల్లారం, నేరెడ్ మేట్, వినాయక్ నగర్, మౌలాలి, ఈస్ట్ ఆనంద్ బాగ్, గౌతం నగర్ డివిజన్లలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన చలివెంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన ఎంఈఓ కళావతి,పెద్ది కృష్ణమూర్తి గౌడ్

జనగామ జిల్లా బ్యూరో, సాక్ష్యం న్యూస్:

జనగామ జిల్లా దేవరుప్పుల మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ ను దేవరుప్పుల పిఎసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన మండల ఎంఈఓ గుంటిపల్లి కళావతి. ఈ సందర్భంగా పెద్ది కృష్ణమూర్తి గౌడ్ మాట్లాడుతూ తను చదువుకున్న పాఠశాలకు తన వంతుగా సాయం అందించడం సంతోషంగా ఉందని,నేటి బాలలే రేపటి బావి భారత పౌరులు అని,విద్యా వెలకట్టలేనిదని,విద్యకు తోడ్పాటును అందించవలసిన అవసరం సమాజంలోని ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు.అనంతరం మండల ఎంఈఓ గుంటిపల్లి కళావతి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు విద్యార్థులకు సురక్షితమైన త్రాగునీరు అందించాలనే లక్ష్యంతో కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ వారు ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమని,మండలంలోని పాఠశాలలలో విద్యార్థులకు స్వచ్ఛమైన త్రాగు నీరు అందించేందుకు తన తనవంతు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ సిహెచ్ శ్రీనివాస్, కాంప్లెక్స్ హెచ్ఎం టి, రాజేందర్, దేవరుప్పుల హై స్కూల్ హెచ్ఎం విష్ణువర్ధన్ రెడ్డి, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం రాగి స్వప్న, ఉపాధ్యాయులు వి. చంద్రశేఖర్, డి. వెంకటేష్, డి శారద, స్కూల్ చైర్మన్ కే మల్లమ్మ, మార్పు సొసైటీ జిల్లా అడిషనల్ కోఆర్డినేటర్ తోడేటి ఆంజనేయులు, గ్రామస్తులు తోటకూరి రామచంద్రు ఉప్పుల ప్రకాష్, ఉప్పుల అనిల్ కుమార్, పత్తేపురపు శేఖర్, గొడిశాల శ్రీనివాస్, కారుపోతుల యకస్వామి, చిలుకూరి నరసయ్య, పాము యాకయ్య, సురేష్, మహేష్, ఉమేష్ చింతకింది ఎల్లయ్య, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.




## అభివృద్దే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం

### ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో ( సాక్ష్యం న్యూస్ ) :



వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్దేహా ధ్యేయంగా కృషి చేస్తానని ఎమ్మెల్యేహా నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. హన్మకొండ 10వ డివిజన్హాలానిహాచిలీ బజార్ , నబీ ఖాన వద్దహాడివిజన్ లో 75 లక్షలతోహారోడ్లు మరియు డ్రైనేజ్హా పనులకు వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి , కార్పోరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఎలాంటి అభివృద్ధికి నోచుకోనిహా10వ డివిజన్ ని కాంగ్రెస్ అధికారం చేపట్టినహాకాన్ని డివిజన్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామనిహాఇకముందు కూడా ఇంకెన్నో అభివృద్ధి పనులను చేపట్టబోతున్నామనిహా అన్నారు. పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నడుస్తుందని అన్నారు. దశల వారిగా అన్ని వార్డులలో సైడ్ డ్రైన్ , సీసీ రోడ్ల పనులను చేస్తున్నామని రోడ్డు నిర్మాణ పనుల్లో స్థానిక కాలనీ వాసులు ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. కాలనీలలో ఎటువంటి సమస్యలు ఉన్నా నా దృష్టికి తీసుకువస్తే వీలైనంత త్వరలో పరిష్కారంహాచేస్తానని తెలిపారు.హాముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోహాగ్రేటర్ వరంగల్ కు మరిన్ని నిధులు తీసుకొచ్చి వరంగల్ పశ్చిమ నియోజకవర్గాన్ని అభివృద్ధి పరుస్తానని అన్నారు. అనతరం మత్య శాఖ సొసైటీ హన్మకొండహాఅధ్యక్షులు కత్తెర సారంగపాణి ఆధ్వర్యంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి మెమొరండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో 7 వ డివిజన్ కార్పొరేటర్ వేముల వాసు , డివిజన్ అధ్యక్షుడు శోభన బోయిన కుమార్ యాదవ్హామాజీ కార్పొరేటర్ నజీమ్ జిహాన్ , నజీర్ బాయ్ , గంగు ఉపేంద్ర శర్మ , అంబటి మహేందర్ , పల్లం రమేష్ , మాడిశెట్టి సతీష్ , బొంత రాఘవులు , జాఫర్ ఖాన్ , షేక్ యాకూబ్ , సంపతి కృష్ణ , ఇతర కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు , కార్యకర్తలు, డివిజన్ వాసులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలుగుదేశం పార్టీ

సాక్ష్యం న్యూస్ సదాశివపేట

సంగారెడ్డి జిల్లా లో మెదక్ పార్లమెంటు టిడిపి కన్వీనర్ ఇల్లేందుల రమేశ్ నాయకులతో కలిసి మహనీయులు ఎన్ టిఆర్ చిత్రపటానికి పూల మాలలు వేసి తెలుగుదేశం జెండా ను ఆవిష్కరించారు. తరువాత కేక్ కట్ చేసి పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.తదనంతరం జిల్లా పరిషత్ ఆవరణలోని ఎన్టీఆర్ విగ్రహానికి మరియు సంగారెడ్డి %ఇ% రోడ్ లో ని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు





లర్పించారు.తదనంతరం ,జిల్లా పరిషత్ దగ్గర సంగారెడ్డి %శ%రోడ్ లోసుమారు 1000 మజ్జిగ ప్యాకెట్లను పలువురికి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇల్లేందు ల రమేష్ మాట్లాడుతూ పేదల కష్టాలు చూసి పేదల కోసం స్వర్గీయ ఎన్టీఆర్ఆనాడు పార్టీ ని స్థాపించారని తెలిపారు .పార్టీ స్థాపించిన 9 నెలల కాలంలో నే అధికారంలోకి వచ్చిన పార్టీతెలుగుదేశం పార్టీ అని, తెలంగాణ అభివృద్ధి లో తెలుగుదేశం పార్టీ ఎనలేని కృషి చేసిందని ఈ సందర్భంగా తెలిపారు. రానున్న రోజుల్లో తెలంగాణా లో తెలుగుదేశం పార్టీ మరింత బలపడుతుందని ఈ సందర్భంగా తెలిపారు.మాజీ జిల్లాపరిషత్ చెర్మెన్ ఆర్.శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తెలుగుదేశం బడుగుబలహీన వర్గాల కొరము పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని మహనీయులు తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ ఆనాడు పేదల కోసం సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టారని పేద ప్రజల జీవితలలో వెలుగు నింపారని తెలిపారు

పటాన్చెరు నియోజకవర్గ కన్వీనర్ కరికె సత్యనారాయణ మాట్లాడుతూ ముఖ్యంగా తెలంగాణాలో పటేల్ పట్వారీ వ్యవస్థ ను రద్దు చేసి ప్రజలను చైతన్య పరచి పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేసిన ఘనత తెలుగుదేశం పార్టీ కె చెందుతుందని కొనియాడారు ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు పార్టీ ని ముందుకు తీసుకెళుతున్నారని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో మెదక్ పార్లమెంటు టిడిపి కన్వీనర్ ఇల్లేందుల రమేష్ మాజీ జిల్లా పరిషత్ చెర్మెన్ ఆర్.శ్రీనివాస్ గౌడ్ పఠాన్ చేరు నియోజకవర్గఆడహక్ కమిటీ కన్వీనర్ కరికె సత్యనారాయణ పార్లమెంట్ ఆడహక్ కమిటీ నాయకులుబందెన్న గౌడ్ నరేందర్ చక్రవర్తి గౌడ్ మల్లేశం యాదవ్ ప్రకాష్ నాగేంద్ర నాని, హనుమంతరెడ్డి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టాలి

### ఏప్రిల్ 2న జరిగే బీసీల పోరుగర్జన కరపత్రాల ఆవిష్కరణ

నర్సంపేట మార్చి 29 ( సాక్ష్యం న్యూస్ ) :

హలో బిసి ఛలో ఢిల్లీ మేము ఎంతో మాకు అంత దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ అసెంబ్లీలో చేసిన చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే పార్లమెంటు సమావేశాల్లోనే ప్రవేశపెట్టి బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. వచ్చేనెల ఏప్రిల్ 2న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 2వ ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర జరిగే బీసీల పోరు గర్జన కరపత్రాలను నర్సంపేట పట్టణంలోని బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ కార్యాలయ ఆవరణలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లపై చేసిన చట్టాన్ని కేంద్రం ఆమోదించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పరిస్థితి అమ్మ పెట్టదు అడుక్కు తననివ్వదు అన్నట్టు ఉన్నదని కేంద్రం బీసీల లెక్కలు తీయదు రాష్ట్రాలు చేసిన లెక్కలకు ఆమోదం తెలుపదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీలు చేసిన పోరాటం మూలంగా కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్ర కులగణన చేసి బీసీలు 56 శాతంగా ఉన్నట్టు లెక్కలు తేల్చారు. ఈ లెక్కల ప్రకారం బీసీ రిజర్వేషన్లు జనాభా దామాషా ప్రకారం 56 శాతం విద్య , ఉద్యోగ , రాజకీయ రంగాలలో పెంచాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం 42 శాతం పెంచుతూ రాష్ట్ర అసెంబ్లీలో చట్టం చేసి కేంద్రానికి పంపించడం జరిగిందని తెలిపారు. బిజెపికి బీసీలపై చిత్తశుద్ధి ఉంటే తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో చేసిన బీసీల చట్టాన్ని పార్లమెంటులో ఆమోదింప చేసి తమిళనాడు తరహాలో 9వ షెడ్యూల్ చేర్చి ఆమోదం అమలు చేయాలని సూచించారు. దేశంలో బీసీ ప్రధాని ఉన్న బీసీలకు అన్యాయమే జరుగుతుందని నరేంద్ర మోడీ 11 ఏళ్ల పాలనలో కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ పెట్టలేదని విమర్శించారు. కేంద్ర బడ్జెట్లో నిధులు పెంచలేదని , జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచలేదని , చట్ట సభలలో బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించలేదని, మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా కల్పించలేదని , బీసీ ఉద్యోగులకు ప్రమోషన్ లలో బిసి రిజర్వేషన్లు కల్పించలేదని , బీసీలపై విధించిన



క్రిమిలేయర్ ను రద్దు చేయలేదని, జాతి జన గణ బిసి కులగణన చేపట్టలేదని పేరుకు మాత్రమే బీసీ ప్రధాని బీసీలకు మాత్రం అన్యాయం చేస్తూ అగ్రవర్ణాలకు పెద్దపీట వేస్తున్న చరిత్ర మోడీకే దక్కుతుందని అన్నారు. సమస్త బీసి ప్రజలారా హక్కులు అడుక్కుంటే రావు పోరాడితేనే వస్తాయి అని పూలే అంబేద్కర్ లు చెప్పినట్లుగా మన దేశంలో మన వాటా కోసం మన న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఢిల్లీ పై దండెత్తడానికి బీసీల ఉద్యమ రుచిని కేంద్రానికి రుచి చూపించడానికి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 2న జరిగే ఛలో ఢిల్లీ ఆందోళన కార్యక్రమానికి వరంగల్ జిల్లాతో పాటు నర్సంపేట నియోజకవర్గం నుండి బీసీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జీజుల సాగర్ జిల్లా కార్యదర్శి సంగెం రమేష్ నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్ ప్రచార కార్యదర్శి పృథ్వీరాజ్ నర్సంపేట మండల నాయకులు మారపాక రమేష్ పిట్టల సురేందర్ దుగ్గొండి మండల నాయకులు సంకటి శ్రీనివాస్ కదారి సురేష్ దాసరి సాయి కుమార్ కందికొండ సదయ్య తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా జడ రాములు యాదవ్ ఆధ్వర్యంలో తెలుగుదేశంపార్టీ జెండా ఆవిష్కరణ

సాక్ష్యం న్యూస్ /మర్చి 29 నల్గొండ జిల్లా ప్రతినిధి :

సమాజమే దేవాలయం ప్రజలేనా దేవుళ్ళు అనే నినాదంతో తెలుగుదేశం పార్టీని 43 సంవత్సరాల క్రితం ఇదే రోజున తెలుగుజాతి యుగ పురుషుడు నందమూరి తారక రామారావు పార్టీని స్థాపించారు స్థాపించిన 9 నెలలోనే అధికారం చేపట్టి రికార్డు సృష్టించారు

దామరచర్ల మండలం పుట్టలగడ్డ తండా, వేములపల్లి మండలం మాడుగుల పల్లి మండలం, నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వేములపల్లి పిఎసిఎస్ చైర్మన్ తెలంగాణ తెలుగుదేశం రాష్ట్ర నాయకులు జడరాముల ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు అనంతరం స్థానికులు స్వీట్స్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ అభిమానులు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు



# జీవనం షడ్రుచుల ఆస్వాదనం

## తెలుగు వారి తొలి పండుగ "ఉగాది"

## విశ్వావసు నామ సంవత్సరానికి స్వాగతం

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో ( సాక్ష్యం న్యూస్ ) : వసంత రుతువులో ప్రకృతి రమణీయంగా ఉండే తరుణంలో తెలుగువారు జరుపుకునే పండుగ ఉగాది. ప్రతి సంవత్సరం చైత్ర మాసంలో వచ్చే తొలి రోజును సంవత్సరాది పాడ్యమిగా పరిగణించి పండుగ చేసుకుంటూ ఉ ఒటాం. అదే ఉగాది. తెలుగువారి తొలి పం డుగ. చైత్రమాస శుద్ధ పాడ్యమి రోజున ఈ పర్వదినాన్ని జరుపు కుంటారు. చైత్ర శుద్ధ పాడ్యమినాడే ఈ చరాచర జగత్తును ఆ బ్రహ్మదేవుడు ప్రారంభించడానికి పూనుకు న్నాడని అందుకని ఈ రోజును యుగాదిగా పిలవడం వెనుక కారణమి దేనని పురాణాల్లో పేర్కొన బడింది. బ్రహ్మ సృష్టిని ప్రారంభించిన రోజైనందున యుగాది కాల క్రమేణ ఉగాదిగా మారింది. శ్రీ విశ్వావసు నామ సంవత్సరానికి స్వాగతం పలుకుతూ అదివారం ఉగాది వేడుకలు ఇంటింటా ఆనందోత్సవాలతో జరుపుకుంటారు. మనకు తెలుగు సంవత్సరాలు ప్రభవ మొదలుకుని అక్షయ వరకు -గల 60 సంవత్స రాలలో మనిషి తాను జన్మించిన నామ సంవత్సరాన్ని జీవితంలో ఒక్క సారో రెండు సార్లో చూస్తుంటారు వారి పూర్వజన్మ సుకృతాలను బట్టి! అందువల్లనే వారు జన్మించిన 60వ సంవత్సరం ఆ నామ సంవత్సరం వస్తుంది. కనుక ఒక పర్వదినంగా కావించి 'షష్ఠిపూర్తి' ఉత్సవాన్ని అత్యంత వైభవంగా జరుపుకుంటారు.

### ఉగాది పచ్చడి ప్రత్యేకత :

ఉగాది అన గానే మొదట గుర్తుకువచ్చేది షడ్రుచుల పచ్చడ , ఈ పచ్చడలో వేసే పదార్థాలు వాటి వెనుక పరమార్థం ఎంతో ఔచిత్యంతో కూడి ఉంటాయి. భారతీయ జీవనంలోని వైవిధ్యానికి ఈ పచ్చడే ప్రతీక.

మిగతా అన్ని పండుగలకు తీపి వస్తువులే ప్రాధా న్యం వహిస్తే ఉగాది నాడు ఈ షడ్రుచుల పచ్చడి కీలకంగా ఉ ఒటుంది. జీవితంలోని కష్ట సుఖాలు తీపి చేదు రుచుల గురించి ముందు తెలుసుకోవడమే ఈ ఉగాది పచ్చడిని సేవించడం వెనుక ఉద్దేశమని మన పెద్దలు చెబుతారు. కొత్త చింతపండు వేపపువ్వు మామిడి కాయ ముక్కలు కొత్త బెల్లం గసగసాలు చెరుకు ముక్కలు పచ్చిమిరపకాయ ముక్కలు మొదలైన వాటితో తయారు చేసే ఈ పచ్చడి వేసవి ఆరంభ వాతావరణానికి తగినదని కూడా చెబుతారు. ఇందులో షడ్రుచులు తీపి కారం పులుపు ఉప్పు చేదు వగరు అనే ఆరు రుచులు జీవితంలో రుచులకు ప్రతీకగా భావిస్తారు.

ఈ ఉగాది పచ్చడిని వైద్య పరంగా ఆలోచిస్తే వ్యాధి నిరోధక శక్తిని ఇస్తుందని ఆయుర్వేదం తెలియజేస్తుంది. ఈ ఉగాది



పర్వ శుభ దినాన అందరు ప్రాత:కాలాన్నే నిదురలేచి అభ్యంగస్నానమాచరించి నూతన వస్త్రాలు ధరించి మంగళప్రదమైన మామిడి ఆకులు రంగు రంగుల రంగవల్లికలు , గృహం ముంగిట అలంకరించుకుని వసంత లక్ష్మీని స్వాగతిస్తూ షడ్రుచుల సమ్మేళితమైన ఉగాది. ప్రసాదాన్ని పంచాంగానికి , సంవత్సర దేవతకు నివేదన చేసి తమ భావి జీవితాలు ఎటువంటి ఇబ్బందులు రాకుండా సాఫీగా సాగించాలని ఆకాంక్షిస్తూ ఉగాద్ పచ్చడను స్వీకరిస్తూ ఉంటారు. ఉగాది సంప్రదాయంలో మరో ముఖ్య విషయం పంచాంగ శ్రవణం . ఈ రోజు అందరు కలిసి జ్యోతిష్యం శాస్త్రంలో నిష్ణాతులైన పండిత శ్రేష్ఠులను ఆహ్వానిం సన్మానించి పవిత్ర ప్రదేశాల్లో , దేవాలయాల్లో పంచాం శ్రవణం జరిపించి సంవత్సర కాలంలో జరగబోయే ఫలితాలను ముందే తెలుసుకుంటారు. ఈ పంచాంగ శ్రవణంలోని పంచ అంగాల వల్ల కలిగే ఫలితాలు తిథితో సంపదను , వారంతో ఆయుష్షను , నక్షత్రంతో పాప ప్రక్షాళన , యోగం వలన వ్యాధి నివృత్తి కావడం , కరుణం వలన గంగాస్నానం చేసినంత పుణ్యఫలాన్ని అందిస్తుందని బుధజనుల ఉవాచ. గ్రామీణ ప్రాంతాలలో నూతన వస్త్రాలను ధరించి ఉత్సాహపూరితమైన వాతావరణంలో ఈ ఉగాది పర్వదినాన్ని జరుపుకుంటారు. పంచాంగం ద్వారా గ్రహగతులు , గమనాలు , వివాహాది శుభ ముహూర్తాలు, గ్రహణాలు వాటి వివరాలు , వర్షాలు, రాజకీయ సామాజిక పరిస్థితులు , వ్యవసాయ దారులకు ఏరువాక ఎపుడు సాగవచ్చునో తెలుసు కుంటూ ఉగాది పర్వదినాన కవిసమ్మేళనాలు , అష్ట , శతావధానులకు కవులు , సాహితీ వేత్తలకు, పండితులకు , సన్మానాలు జరుగుతాయి. ఈ ఉగాది పర్వదినాన్ని ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకుంటారు.

## జై బాపు-జై భీమ్-జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

కంటోన్మెంట్ మార్చ్ 29 (సాక్ష్యం న్యూస్)

ఏఐసిసి పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న జై బాపు-జై భీం-జై సంవిధాన్ అభియాన్ లో భాగంగా ఈ రోజు కంటోన్మెంట్ నియోజకవర్గంలో తిరుమలగిరి జయలక్ష్మి గార్డెన్ లో ఎమ్మెల్యే శ్రీ గణేష్ ఆధ్వర్యంలో, నియోజకవర్గ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్, రాష్ట్ర వైశ్య కార్పొరేషన్ ఛైర్పర్సన్ కల్వ సుజాత సమక్షంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యకర్తలందరూ నిబద్ధతతో పనిచేయాలని ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గంలో విజ




యవంతం చేయాలని ఎమ్మెల్యే క్యాడర్ కు దిశానిర్దేశం చేశారు. బిజెపి చేస్తున్న రాజ్యాంగ వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని బిజెపి కుట్రలనుఎండ గట్టాలని ఎమ్మెల్యే అన్నారు. బిజెపి స్వార్ధపూరిత రాజకీయాలు చేస్తుందని, మతం కులం పేరు మీద దేశాన్ని విడదీసే రాజకీయాలు చేస్తుందని వారి మాయలో పడకుండా దేశాన్ని కాపాడుకోవాలని కార్యకర్తలకు మార్గనిర్దేశం చేశారు. కాంగ్రెస్ పార్టీ విధానం మానవత్వం అని, కులాలు మతాలు అన్నింటికన్నా మానవత్వం గొప్పదని, ప్రజల సంక్షేమం అభివృద్ధి ధ్యయంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని ఎమ్మెల్యే అన్నారు. బిజెపి మాత్రం విద్వేశాలన రెచ్చగొట్టి రాజకీయంగా లాభపడే విధానాలను అవలంబిస్తుందని, నినాదాలు కడుపునింపవని ప్రజల ఈ విషయం గమనిస్తున్నారని ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు. అన్ని వార్డుల ప్రోగ్రామ్ ఇన్చార్జులు, కో ఆర్డినేటర్లతో పాటు జై బాపు-జై భీం-జై సంవిధాన్ అభియాన్ని యోజకవర్గ కోఆర్డినేటర్, వైశ్య కార్పోరేషన్ ఛైర్పర్సన్ కల్వ సుజాత తో కలిసి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు పెద్ద ఎత్తున కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యత

### తారా ప్రభుత్వ కళాశాల

సాక్ష్యం న్యూస్ సదాశివపేట

సంగారెడ్డి ఎన్ఎస్ఎస్ విభాగాలు 2,3 మరియు 4ల ఆధ్వర్యంలో కలభాగూర్, చింతలపల్లి మరియు అంగడిపేట గ్రామాలలో జరుగుతున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శీతాకాల శిబిరాలను రెండవ రోజు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కేసెస్ రత్న ప్రసాద్ తెలిపినారు. పరిసరాలు పరిశు



భ్రంగా ఉన్నప్పుడే ఆరోగ్యవంతమైన జీవితం సాధ్యమవుతుందని, పర్యావరణ సమతుల్యత ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం జరుగుతుందని తెలిపినారు. కేంద్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛభారత్ లో భాగంగా స్వచ్ఛతై సేవా కార్యక్రమాన్ని దత్తత గ్రామాలలో నిర్వహించి చెత్తాచెదారాన్ని తొలగించడం జరిగిందని తెలిపినారు. పర్యావరణం పైన మరియు కాలుష్యం వల్ల వచ్చే నష్టాల పైన ప్రజలకు అవగాహన కల్పించి స్వచ్ఛమైన భారతదేశాన్ని నిర్మించే బాధ్యత నేటి యువతరానిదేనని తెలిపినారు. యువత సమిష్టిగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన అది విజయవంతం అవుతుందని ప్రస్తుతం స్వచ్ఛమైన పరిసరాల నిర్మాణంలో ప్రపంచ దేశాలకు భారతదేశం ఆదర్శప్రాయంగా నిలుస్తున్నదని భారతదేశం ఆదర్శంగా ఉంచుకొని ప్రపంచంలోని దేశాలు స్వచ్ఛ పరిసరాలకై ప్రాధాన్యత ఇస్తూ పర్యావరణ సమతుల్యతను కాపాడడానికి ప్రయత్నం చేస్తున్నాయని అన్నారు . చింతలపల్లి ప్రత్యేక శీతాకాల శిబిరానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సమాజ సేవకులు కృపావరమా మాట్లాడుతూ యువత దేశ అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనాలని యువత ద్వారా సమాజంలోని రుగ్మతలు తొలగడానికి అవకాశం ఉందని ప్రజలను చైతన్యపరచవలసిన బాధ్యత కూడా యువతని యువత లేదని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ జగదీశ్వర్ డాక్టర్ సదయ్య కుమార్ డాక్టర్ వాణి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసిన సాయి కృష్ణ ఎన్ క్లేవ్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

బోయిన్ పల్లి మార్చ్ 29 (సాక్ష్యం న్యూస్)

నేరెడ్ మెట్ డివిజన్ పరిధిలోని యాప్రాల్ సాయి కృష్ణ ఎన్ క్లేవ్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, బోయిన్ పల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర రెడ్డి ని కలిసి వినతిపత్రం అందజేశారు. కాలనీలో చాలా సంవత్సరాలుగా, డ్రైనేజ్ వ్యవస్థలు పూర్తిగా దెబ్బతిన్నాయని, సరైన రోడ్లు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందిలు పడుతున్నారని, వీలయినంత త్వరగా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు, స్పందించిన ఎమ్మెల్యే జి.హెచ్.ఎం.సి. డి.ఈ. మహేష్ కుమార్ కు ఫోన్ చేసి వెంటనే కాలనీలో పర్యటించి అవసరమైన పనులకు ప్రతిపాదనలు పంపించాలని ఆదేశించారు. ఎమ్మెల్యే ను కలిసిన వారిలో బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు దోకూరీ మధుసుదన్ రెడ్డి, కాలనీ అధ్యక్షుడు మురళి, విజయ్ ప్రకాష్, అశ్విన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే దొంతికి మంత్రి పదవి ఇవ్వాలి

### వరంగల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ

నర్సంపేట మార్చి29 (సాక్ష్యం న్యూస్ ) : తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంలో వరంగల్ జిల్లా సీనియర్ నాయకుడు నిబద్ధతకు నిదర్శనమైన వ్యక్తి మంత్రి పదవికి అర్హుడైన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కి మంత్రి పదవి కేటాయించాలని వరంగల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పర్వతమ్మ కోరారు. శనివారం నర్సంపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కర్నాటి పార్వతమ్మ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఖాళీగా ఉ న్న మంత్రి పదవులను భర్తీ చేస్తున్న నేపథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో సీనియర్ నాయకుడు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కి మొదట ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. 40 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీకి చేసిన త్యాగాన్ని కాంగ్రెస్ హైకమాండ్ గుర్తించి మంత్రి పదవిని కట్టబెట్టాలన్నారు. మొదటి సారిగా నర్సంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తు జెండాను ఎగరవేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చెన్నారావుపేట మండలం అమీనాబాద్ గ్రామ సర్పంచ్ గా తన రాజకీయ ప్రస్థానాన్ని మొదలుపెట్టి సొసైటీ చైర్మన్ గా వరంగల్ డీసీసీబీ చైర్మన్ గా ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పీసీసీ సభ్యులుగా ఏఐసీసీ సభ్యులుగా పదవులను చేపట్టి క్రమశిక్షణ నిబద్ధతకు మారుపేరుగా నిలిచి కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల కోసం అహర్నిశలు కష్టపడిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడిని



కొనియాడారు. దొంతికి మంత్రి పదవి ఇవ్వాలని ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే , ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్ , తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లను ఈసందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆడెపు రామదేవి జిల్లా మహిళా కాంగ్రెస్ కో ఆర్డినేటర్ కోతి మమత , జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ పద్మ భాయ్ , నర్సంపేట మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సూరం సాంబాలక్ష్మి , నల్లబెల్లి మండల మహిళా అధ్యక్షురాలు సిల్వూర్ జ్యోతి , ఉ పాధ్యక్షురాలు గట్ల కల్పన , తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్: జనగామ నియోజకవర్గం అన్ని మండలాల్లోని వివిధ గ్రామాలలో నిరుపేదలు పలు రకాల వ్యాధులతో బాధ పడుతుండగా,వైద్యానికి పెద్ద మొత్తంలో ఖర్చుకాగా, ఇట్టి విషయం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ దృష్టికి రాగా, వెంటనే స్పందించి సీఎంఆర్ఎఫ్ నిధులనుండి 9,00000(తొమ్మిది లక్షల రూపాయలు) విలువైన చెక్కులను మన స్థానిక ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గారి సహకారంతో మంజూరు చేయించడం జరిగింది.

ఇట్టి చెక్కులను లబ్ధిదారులకు జనగామ నియోజవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ అందజేశారు.

ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేయించిన స్థానిక ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గారికి, నాగపురి కిరణ్ కుమార్ కి అలాగే గౌరవ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మహేందర్, జనగామ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బన్సీలాల్ నాయక్, జనగామ బ్లాక్ కాంగ్రెస్ క అధ్యక్షులు దూడల సిద్ధయ్య గౌడ్, డిసిసి అధికార ప్రతినిధి వేముల మల్లేశం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శామీర్ పేట నర్సింగరావు, చీటకోడూరు కరుణాకర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు చిత్రా సత్యనారాయణరెడ్డి, కొన్నే మహేందర్రెడ్డి, అర్జుల సుధాకర్ రెడ్డి, దాసరి శేఖర్, జయ మల్లేష్, పులిగిల్ల శివ, వెంకిర్యాల రవి, మాజీ సర్పంచ్ నరేందర్ యాదవ్, యశ్వంతపూర్ శ్రీనివాస్, సౌరబ్ మధు గుప్తా, బుస్సా అంజయ్య, జనగామ ఓబిసి సెల్ వెంకట్, గోపరాజు పల్లి రాజిరెడ్డి, జనగామ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నాంపల్లి అశోక్, తరిగొప్పుల సోషల్ మీడియా కోహెడ రాజు , రమేష్, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




## దామరచర్ల లో ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం

దామరచర్ల మార్చి 29 సాక్ష్యం:

తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దామరచర్ల మండలం కేంద్రంలో టిడిపి నాయకులు మరియు కార్యకర్తల ఆధ్వరంలో టిడిపి జానీ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం స్థానికులకు పులిహోర మరియు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వేములపల్లి సొసైటీ చైర్మన్ జడ రాములు యాదవ్ హాజరైనారు. వారు మాట్లాడుతూ బడుగు, బలహీన అణగారిన వర్గాల వారి కోసం ఎన్టీఆర్ పార్టీ ని స్థాపించారని, రాష్ట్రంలో సంక్షేమ పథకాలు టిడిపి అధికారంలోకి వచ్చాకే ప్రారంభం అయ్యాయని బీసీలు రాజకీయంగా ఎదగడానికి ఎన్టీఆర్ తొలి మెట్టు వేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాన్య నాయక్, నాగుల్ మీరా,కోటి, మున్నా, నాగయ్య సోమయ్య అజయ్ సందీప్ చోటు వినయ్ శ్రీను మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

నారాయణ ఖేడ్ మార్చ్ 29(సాక్ష్యం న్యూస్ ):

నారాయణఖేడ్ పట్టణంలోని హాష్మీ మజీద్లో రంజాన్ పర్వదినం సందర్భంగా నిర్వహించిన ఇఫ్తార్ విందులో పాల్గొని ముస్లిం సోదరులకు శు భాకాంక్షలు తెలియజేసి ఉపవాస దీక్షలు విరమింపజేసిన నారాయణఖేడ్



మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డిలి వారితోపాటు మాజీ జడ్పీటీసీ నరసింహారెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్, మండల మాజీ కోషన్స్ సభ్యులు నవాబ్,మాజీ ఎంపీటీసీ ముజామిల్, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, నాయకులు ఉబెద్, అబ్బు పటేల్, చింటు నరేష్, సలీం,నాథక్, ముజీబ్, తదితరులు ఉన్నారు

## మరోమారు రాహుల్ అమెరికా పర్యటన

న్యూఢిల్లీ,మార్చి29: కాంగ్రెస్ అగ్రనేత, లోక్సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోమారు అమెరికా పర్యటనకు వెళ్లనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు పార్టీ వర్గాలు వెల్లడించినట్లు- ఆంగ్ల మీడియాల్లో కథనాలు వస్తున్నాయి. ఏప్రిల్ 19 నుంచి రాహుల్ అగ్రరాజ్యంలో పర్యటిస్తారు. ఈసందర్భంగా ఆయన బ్రౌన్ యూనివర్శిటీని సందర్శిస్తారు. బోస్టన్లో ప్రవాస భారతీయులతోనూ ఆయన భేటీ అయ్యే అవకాశం ఉంది. అయితే, ఆయన యూఎస్లో ఎన్ని రోజులు పర్యటిస్తారనేది తెలియదు. అంతేకాక.. దీనిపై పార్టీ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన లేదు. గతేడాది సెప్టెంబరులో మూడ్రోజులు రాహుల్ యూఎస్లో పర్యటించారు. ఆ సమయంలో ఆయన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో రిజర్వేషన్లు, భారత్లో మత స్వేచ్ఛ వంటి అంశాలపై రాహుల్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ప్రస్తుతం భారత్లో ఆదివాసీలు, దళితులు, ఓబీసీలకు సరైన ప్రాధాన్యం దక్కడం లేదని రాహుల్ అన్నారు. అప్పటివరకు అభివృద్ధిలో వారి భాగస్వామ్యం కూడా అంతంతమాత్రంగానే ఉంటుందని, దేశంలో అన్నివర్గాల వారికీ పారదర్శకంగా అవకాశాలు లభించే పరిస్థితులు వచ్చిన తర్వాతే రిజర్వేషన్ల రద్దు గురించి తమ పార్టీ ఆలోచిస్తుందన్నారు. ఇక, సిక్కులను ఉ ద్దేశిస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారితీశాయి. భాజపా ఆయన మాటలను ఖండించింది. విదేశాల్లో భారత్ పరువుతీస్తున్నారని మండిపడింది.

# ఆదర్శం కోసం పుట్టిన పార్టీ టిడిపి

## టిడిపిలో కార్యకర్తలే ఫస్ట్..తరవాతే నాయకులు
## మనమంతా వారసులమే కానీ..నాయకులం కాము
## పార్టీ ఆవిర్భావ వేడుకల్లో చంద్రబాబు వెల్లడి

అమరావతి,మార్చి 29(సాక్ష్యం): ఒక మహనీయుడి విజన్ తెలుగుదేశం పార్టీ అని... ఎన్టీఆర్ వంటి వ్యక్తి మళ్లీ పుట్టరని టిడిపి అధినేత, సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఒక ఆదర్శం కోసం పుట్టిన పార్టీ టీడీపీ అని చెప్పుకొచ్చారు.
పార్టీ పెట్టిన 9 నెలల్లో అధికారంలోకి వచ్చిన ఏకైక పార్టీ టీడీపీ అని అన్నారు. యువతను రాజకీయాల్లోకి తెచ్చిన నేత ఎన్టీఆర్ అని తెలిపారు. పార్టీకి మనమంతా వారసులమని.. పెత్తందారులం కాదన్నారు. 'నేను కూడా పార్టీకి అధ్యక్షుడిని.. టీమ్ లీడర్‌ను మాత్రమే. నా చుట్టూ తిరిగితే పదవులు రావు.. క్షేత్రస్థాయిలో పనిచేస్తేనే పదవులని అన్నారు. టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేళ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బాబు మాట్లాడారు. పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలిపారు. టీడీపీలో కార్యకర్తలే ఫస్ట్.. తర్వాతే నాయకులన్నారు. మంచికి మంచిగా ఉంటా.. లేదంటే తాట తీస్తానని హెచ్చరించారు. ఎవరు తప్పు చేసినా శిక్షించాల్సిందే అని అన్నారు. పార్టీలో కొత్తవాళ్లు, పాతవాళ్లు కలిసి పనిచేయాలని సూచించారు. కార్యకర్తలు హుషారుగా ఉంటే పార్టీకి ఓటమి ఉండదన్నారు. కార్యకర్తల్లో జోష్ తగ్గినప్పుడే ఇతర పార్టీలకు కొమ్ములొస్తాయన్నారు. తన జీవితంలో ఓటమిని అంగీకరించనని.. ఏపీని అభివృద్ధి చేసి నెంబర్ 1గా నిలబెడతానని స్పష్టం చేశారు. ప్రతి కార్యకర్తకు న్యాయం చేసే బాధ్యత తనదన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేసేవారికి అండగా ఉంటానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.
రాష్ట్రంలో యువతకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుభవార్త చెప్పారు. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న డీఎస్సీపై సీఎం కీలక ప్రకటన చేశారు. ఏప్రిల్‌లో మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను ఇవ్వనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. అలాగే మేలో తల్లికి వందనం పథకం అమలులోకి తీసుకువస్తామని తెలిపారు. అంతేకాకుండా





రేపు మరో చరిత్రకు శ్రీకారం చుట్టబోతున్నామని చెప్పారు. పేదరికం లేని సమాజం కోసం పీ4, మార్గదర్శి - బంగారు కుటుంబం తీసుకొస్తున్నామని తెలిపారు. సంపద సృష్టించాలి.. ఆ సంపద పేదలకు చేరాలనేదే తన లక్ష్యమని స్పష్టం చేశారు. పేదరిక నిర్మూలనకు అందరూ సహకరించాలని కోరారు. జనాభా పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇద్దరు పిల్లలకు తక్కువ కాకుండా కనాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. డీపీని లేకుండా చేయాలని చాలా మంది చూశారని.. టీడీపీని నాశనం చేయాలనుకున్నవారు కాలగర్భంలో కలిసిపోయారన్నారు. పార్టీని స్థాపించిన ముహూర్త బలం చాలా గొప్పదని తెలిపారు.తెలుగువారు ఉన్నంత రకు టీడీపీ ఉంటుందని వెల్లడించారు. తెలుగువారికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన జెండా టీ-డీపీ అని అన్నారు. అన్ని వర్గాలకు టీ-డీపీ న్యాయం చేస్తుందని చెప్పారు. బీసీలంటే సమాజానికి వెన్నెముక అని గుర్తించిన పార్టీ టీ-డీపీ అని.. పదవుల్లో అన్ని సామాజిక వర్గాలకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు.
పార్లమెంట్‌లో ప్రధాన ప్రతిపక్షంగా పనిచేసిన పార్టీ టీ-డీపీ అని.. చరిత్రలో టీ-డీపీ నాటి స్వర్ణయుగం అని చెప్పుకునే రోజులు వస్తాయని అన్నారు. ఏపీని అప్పుల కుప్పగా మార్చి వెళ్లారని మండిపడ్డారు.
విధ్వంసమైన రాష్ట్రాన్ని నిలబెట్టాలని ఆలోచించామని.. రాష్ట్రం కోసం జనసేన, బీజేపీతో జతకట్టామని తెలిపారు. 93 శాతం స్ట్రయిక్ రేట్‌తో అద్భుత విజయం సాధించామని.. నాడు టీ-డీపీ చేసిన పనులతో ఇప్పుడు తెలంగాణ నెంబర్ వన్‌గా ఉందన్నారు. ఐటీ- విప్లవాన్ని తీసుకొచ్చింది తెలుగుదేశం పార్టీయే అని చెప్పుకొచ్చారు. 83 రోజుల్లో కోటి సభ్యత్వాలు చేసిన ఏకైక పార్టీ టీడీపీ అని అన్నారు. 43వ ఆవిర్భావ వేడుకల్లో పలువురు మంత్రులు, పార్టీ ఎంపిలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ క్రమంలో మంగళగిరి పార్టీ కార్యాలయంలో పండగవాతావరణం నెలకొంది.

## పాస్టర్ హత్యకేసును తప్పదోవ పట్టించే యత్నం

### అంజలి ఆత్మహత్యపై సూసైడ్ నోట్ రాసినా చర్యలేవీ
### మండిపడ్డ మాజీ ఎంపి మార్గాని భరత్

రాజమండ్రి,మార్చి29(సాక్ష్యం): తూర్పుగోదావరి జిల్లాలోని రాజమండ్రి గడిచిన నాలుగైదు రోజులుగా అట్టుడికి పోతుందని మాజీ ఎంపీ, వైకాపా నేత మార్గాని భరత్‌రామ్ ఆరోపించారు. మహిళలపై వేధింపులు మానభంగాలు జరుగుతున్నాయి.. పాస్టర్ ప్రవీణ్ మృతి కేసులో మంత్రి లోకేష్ బాధ్యత రహితంగా ట్విట్ చేయటం దారుణం.. పోస్టుమార్టం రిపోర్ట్ బయటకు రాకుండానే యాక్సిడెంట్ అని ఎలా నిర్ధారించారని ప్రశ్నించారు. ఇది బాధ్యతారహిత్యం కాదా.. క్రైస్తవ సంఘాలు ఇది హత్య అని ఘోషిస్తున్నాయి.. అలాగే, ఫార్మసిస్ట్ అంజలి తన ఆత్మహత్యకు సంబంధించిన పూర్తి వివరాలు సూసైడ్ నోట్లో వెల్లడించింది.. బొల్లినేని కిమ్స్ ఎంజీఎం దీపక్ ట్రాక్ రికార్డు కూడా చాలా బ్యాడ్ గా ఉంది.. అమ్మాయిని కొట్టిన ఫోటోలు కూడా త్వరలో విడుదల చేస్తామని మార్గాని భరత్ పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో ప్రభుత్వ వైఫల్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తుందని మార్గాని భరత్ ఆరోపించారు. సమస్యను పక్కదారి పట్టించే ప్రయత్నం జరుగుతుంది.. అమ్మాయి ఏ ఇంజక్షన్ తీసుకుందో ఆ విషయాన్ని తల్లిదండ్రులకు మూడో రోజున తెలిపారు.. తన అవయవాలు దానం చేయాలని, తాను మళ్ళీ పుట్టాలనుకోవడం లేదని సూసైడ్ నోట్ లో బాధితురాలు రాసింది.. నిందితుడు దీపక్ దీన్ని తారుమారు చేసే ప్రయత్నం చేశాడు.. ఆస్పత్రిలో సీసీ టీవీ రికార్డులను పూర్తిగా బయట పెట్టండని ఆయన డిమాండ్ చేశారు. బాధితురాలికి, ఆ కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాడుతాం.. ఈనెల 23న రాత్రి 11 గంటలకు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.. ఎఫ్ఐఆర్ డేట్ ను ఎందుకు మార్చారు.. ఇది అనేక అనుమానాలు తావిస్తుంది అని మార్గాని భరత్ రామ్ తెలిపారు. అయితే, హాస్పిటల్ మేనేజ్మెంట్ ను ఎందుకు ఎఫ్ఐఆర్ లో చేర్చలేదు అని మార్గాని భరత్‌రామ్ ప్రశ్నించారు. యువతి సూసైడ్ నోట్ దొరికిన తర్వాతే దీపక్ అబ్ స్కాండ్ అయ్యాడు.. దీపక్ తెలుగుదేశం పార్టీకి చెందిన వ్యక్తి, అతని మామ రాజమండ్రిలో క్రియాశీలక నాయకుడు అని పేర్కొన్నారు. అధికార పార్టీకి చెందినవారు కనుక ఈ అంశాన్ని తారుమారు చేసే ప్రయత్నం జరుగుతుందని అనిపిస్తుంది.. ఈ వ్యవహారంలో రాజకీయాలకు తావులేదు.. బాధితురాలి కుటు-ంబానికి న్యాయం జరగాలని కోరారు. ఈ వ్యవహారంలో స్థానిక ఎమ్మెల్యే కూడా అనేక అబద్ధాలు చెబుతున్నారు.. కూటమి ప్రభుత్వంలో విచ్చలవిడితనం పెరిగిపోయిందని వైసీపీ నేత మార్గాని భరత్ చెప్పుకొచ్చారు.

## చేనేత ప్రదర్శనకు విశేష ఆదరణ

### 50 లక్షల వరకు అమమకాలు: మంత్రి

విజయవాడ,మార్చి29(సాక్ష్యం): చేనేత ఎగ్జిబిషన్ కు విశేష ఆదరణ లభించడం హర్షణీయమని రాష్ట్ర చేనేత, జౌళీ శాఖ కమిషనర్ రేఖారాణి అన్నారు. విజయవాడ పట్టణంలోని శేషసాయి కళ్యాణ మండపంలో ప్రదర్శిస్తున్న చేనేత వస్త్ర ప్రదర్శన, అమ్మకాల స్టాల్స్ ను శనివారం అధిక సంఖ్యలో ప్రజలు సందర్శించారని చేనేత, జౌళీ శాఖ కమిషనర్ రేఖారాణి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా చేనేత, జౌళీ శాఖ కమిషనర్ రేఖారాణి మాట్లాడుతూ నగర ప్రజల ఆదరణతో ఇప్పటి వరకు రూ. 50లక్షల అమ్మకాలు జరగాయని, అందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఆదివారంతో చేనేత ఎగ్జిబిషన్ ముగియనుందని, పట్టణ వాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అందరికీ అందుబాటు- ధరలో మన్ని-కై-న చేనేత వస్త్రాలు ఎగ్జిబిషన్ లో ప్రదర్శనలో ఉన్నాయన్నారు. ఈ ఎగ్జిబిషన్ లో రాష్ట్రానికి చెందిన పొందూరు, ఉప్పాడ, అంగర, పులగర్త, బందరు, మంగళగిరి చీరలు మరియు డ్రెస్ మిటిరీయల్స్, చీరాల చీరలు, డ్రెస్ మెటీ-రీయల్స్, వెంకటగిరి, ధర్మవరం, మదనపల్లి, ఎమ్మిగనూరు, గద్వాల్, కాంచీపురం, పోచంపల్లి, చీరల స్టాల్స్, తెలంగాణ, తమిళనాడు, పశ్చిమబెంగాల్, జమ్మూకాశ్మీర్, బీహార్, జార్ఖండ్, ఉత్తరప్రదేశ్ లకు చెందిన 89 స్టాల్స్ ప్రదర్శనలో ఉన్నాయన్నారు. ప్రతీ ఒక్కరూ చేనేత వస్త్రాలను ఆదరించాలని ఆమె పిలుపునిచ్చారు. చేనేత వస్త్రాల అమ్మకాల ప్రోత్సాహకంలో భాగంగా రాష్ట్రంలోని ప్రధాన నగరాల్లో ఎగ్జిబిషన్లు ఏర్పాటు- చేయనున్నామని తెలిపారు. నేతన్నలకు ఏడాదిపాటు- పని కల్పించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తున్నదన్నారు. చేనేత వస్త్రాలకు మరింత మార్కెటింగ్ సౌకర్యం కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటు-న్నదని రాష్ట్ర చేనేత, జౌళీ శాఖ కమిషనర్ రేఖారాణి అన్నారు.

## మొగల్తూరు, చెరుకుపల్లి హైస్కూల్స్ అభివృద్ధి

### పవన్ వినతితో మంత్రి లెకేశ్ ఆదేశాలు

అమరావతి,మార్చి29(సాక్ష్యం): గ్రామాల అభివృద్ధి స్వరూపం మార్చాలనే దృఢమైన సంకల్పంతో ఉప ముఖ్యమంత్రివ పవన్ కళ్యాణ్ చొరవతో ఈ నెల 28వ తేదీన మొగల్తూరు, పెనుగొండ గ్రామాల్లో చేపట్టిన గ్రామ అభివృద్ధి సభల ప్రతిఫలాలు వెంటనే కనిపిస్తున్నాయి. రెండు సభల్లోనూ గ్రామస్థులు పాఠశాలలను బాగు చేయాలని కోరారు. దీనికి సంబంధించి అధికారులకు వినతులు అందజేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళారు. విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కుపవన్ కళ్యాణ్ మొగల్తూరు, చెరుకుపల్లి హైస్కూల్స్ అభివృద్ధి అంశం తెలియచేశారు. నారా లోకేష్ దిశా నిర్దేశంతో అధికారులు సత్వరం స్పందించారు. మొగల్తూరు జడ్పీ హైస్కూలు సమగ్ర అభివృద్ధికి రూ. 1.71 కోట్లు-, పెనుగొండ మండలం, చెరుకువాడ జడ్పీ హైస్కూలు అభివృద్ధి కోసం రూ. 1.49 కోట్లతో విద్యాశాఖ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. అభివృద్ధి సభలో పాఠశాలలను బాగు చేయాలని ప్రజల నుంచి వినతులు అందిన వెంటనే 'మన బడి – మన భవిష్యత్తు' కార్యక్రమం కింద విద్యా శాఖ అధికారులు రెండు పాఠశాలలను సందర్శించి, అక్కడ పెండింగ్ లో ఉన్న పనులు, కావాల్సిన సౌకర్యాలను గుర్తించారు. దీనికి సంబంధించి వెనువెంటనే ఆయా పనులకు ఎంత మేర నిధులు అవసరమవుతాయో ప్రతిపాదనలు సిద్ధం చేసి, నివేదికలు పంపారు. త్వరలోనే ఈ రెండు పాఠశాలల్లోనూ అభివృద్ధి పనులు మొదలు కానున్నాయి. నరసాపురం ఎమ్మెల్యే శ్రీ బొమ్మిడి నాయకర్ గారు, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ ఈ పనులు వేగవంతంగా పూర్తి చేసేందుకు సహకరించనున్నారు.

# పవిత్రతకు ప్రతిరూపం రంజాన్

## నియమ బద్ధమైన జీవితానికి నిదర్శనం

కడప,మార్చి29(సాక్ష్యం): పవిత్రత అన్నది ప్రతి మతంలోనూ ఉంటుంది. ఆచార వ్యవహారాలు కూడా ఓ క్రమపద్ధతిలో మనిషిని నిలబెడుతాయి. ఇందుకు ముస్లింల ఉపావాసలు సాగించే రంజాన్ ప్రత్యక్ష ఉదాహరణ. పవిత్ర రంజాన్ సందర్భంగా నెలరోజులపాటు కఠిన ఉపవాసదీక్ష చేసి ముగించడం ఓ అరుదైన పవిత్ర కార్యక్రమం. ఇది కేవలం ముస్లిం మతంలోనే ఉంది. రంజాన్ మాసం సందర్భంగా నెలరోజులు ప్రతి ఒక్కరూ దీనిని పవిత్ర కార్యంగా అల్లాహ్ కోసం నియమ నిబంధనలతో పాటించడం బహుశా అరుదైన విశేషమైన ప్రక్రియగా చూడాలి. ఇందులో ఆరోగ్య సూత్రాలూ ఇమిడి ఉన్నాయి. భగవంతుడిపై ప్రేమా ఉంది. కఠిన ఆచారమూ ఉంది. రోజా మనలో ఉన్న మాలిన్యాన్ని కడిగేయడానికి ప్రయత్నిస్తుంది. చెడుకు దూరం చేసి.. సత్ప్రవర్తనవైపు నడిపిస్తుంది. ఖురాన్‌లో రోజా అంటే ఉపవాసం ప్రాధాన్యాన్ని అల్లాహ్ వెల్లడించారు. దీని ప్రకారం ప్రతి ముస్లిం తప్పక ఉపవాసం పాటించాల్సిందే. పేద వారి ఆకలి ఎలా ఉంటుందో తెలియజేయడమే దీని పరమార్థం. గత మాసం రోజులుగా ముస్లింలు రంజాన్ ఉపవాస దీక్షలు చేసి అత్యతం నియమనిష్టలను ప్రదర్శించారు. ఆదివారం పాడ్యమి రోజు చంద్రవంక దర్శనంతో సోమవారం రంజాన్ పండుగను జరుపుకుంటారు. ఓ నియమబద్ధమైన జీవితానికి రంజాన్ తార్కారణంగా నిలుస్తుంది. ఇంతటి పవిత్రమైన ఈ మాసం ముగింపు సందర్భంగా ఈదుల్ ఫితర్ జరుపుకోవడం ద్వారా పవిత్ర రంజాన్ మాసం ముగుస్తుంది. ఈ నెలరోజుల కఠిన ఉపవాసంలో అనుసరించి న సన్మార్గాన్ని యేడాదంతా కొనసాగించాలని మహ్మద్ ప్రవక్త ఆదేశం. ఆ మేరకు అతి పవిత్ర రంజాన్ మాసం ముగిసింది.
అల్లాహ్‌తో మన సంబంధాలు మరింత దృఢం చేసుకొనే అవకాశాన్ని రంజాన్ అందించింది. అల్లాహ్‌ను మన్నింపు కోరుకోవడానికీ, మనం ఎలాంటి స్థితిలో ఉన్నామో విశ్లేషించు కోవడానికీ, మన జీవిత లక్ష్యం, మన జీవిత గమ్యం గురించి ఆలోచించడానికీ, దైవాదేశాల ప్రకారం మన జీవితాల్ని చక్కదిద్దుకోవడానికీ అవసరమైన అవకాశాన్ని రంజాన్ మాసం కల్పించింది.
ఆ అవకాశాన్ని మనం ఎంతవరకూ ఉపయోగించుకున్నామన్నది ఆలోచించుకోవడానికి ఈ నెల రోజులు ప్రతి ఒక్కరూ దీనిని సద్వినియోగం చేసుకోవడం ద్వారా భగవంతుడి ఆదేశాలను పాటిస్తారు. ఉపవాస నియమాలు ఎలా ఉంటాయంటే.. వేకువజామున 4 గంటల లోపు (సహర్) భోజనాది కార్యక్రమాలు పూర్తిచేయాలి. మళ్లీ సాయంత్రం 6.30 వరకు (ఇఫ్తార్) వరకు ఎటువంటి ఆహారం, నీరు తీసుకోకూడదు. లాలాజలం కూడా మింగకూడదు. రోజూ సుమారు 14 గంటల వరకు ఈ ఉపవాస దీక్ష ఉంటుంది. సహర్ తో మొదలై ఇఫ్తార్‌తో రోజా ముగుస్తుంది. రోజాలకు సహర్, ఇఫ్తార్‌లు ప్రాణప్రదం. ముస్లింలు ఉపవాసం పాటించడానికి ముందు తెల్లవారుజామున భుజించడాన్ని సహర్



అంటారు. ఫజర్ నమాజ్‌కు ముందే లేచి తినడం వల్ల రోజంతా ఉత్సాహంగా గడపవచ్చు. దైవారాధనలు, ఖురాన్ పారాయణం చురుగ్గా చేసుకోవచ్చు. ఇదే సహర్‌లో ఉన్న శుభం. అల్లాహ్ అనుమతించిన వేళలో ఆహారం తీసుకోవడం ద్వారా.. ఉపవాసం పాటించాలన్న దైవాజ్ఞను నిర్వర్తించగలిగే శక్తి వస్తుంది. ఉపవాసం అంటే శరీరాన్ని కృశింపజేసుకోవడం కాదు. దైవంపై మనసు నిలపడం అని గ్రహించాలి. అందుకే సహర్ భుజించి సాయంత్రం వరకు దైవారాధనలో కాలం గడపాలి. బాలింతలకు, ప్రయాణంలో ఉన్నవారికి, రోగగ్రస్థులకు ఈ ఉపవాసం నుంచి మినహా యింపు ఉంటుంది. ఉపవాసం ఉన్న వ్యక్తి చెడుతలంపులకు దూరంగా ఉండాలి. అబద్ధాలు చెప్పకూడదు. ఘర్షణలకు దిగకూడదు. ఎవరైనా ఘర్షణకు దిగినా.. నేను ఉపవాసంలో ఉన్నానంటూ చెప్పుకుని తప్పుకోవాలి. ఇకపోతే ఖురాన్ ఘనమైన రాత్రిలో అవతరింపజేశారు. ఆ రాత్రి ఆత్మ, దైవదూతలు తమ ప్రభువు అనుమతితో ప్రతిఆజ్ఞను తీసుకొని అవతరిస్తారు. ఆ రాత్రి తెల్లవార్లూ పూర్తిగా శాంతి, శ్రేయాలే అవతరిస్తుంటాయి. ప్రవక్త ముహమ్మద్‌కు వినిపించిన దైవవాణి ఇది. అది వినిపించిన రాత్రి మరేదో కాదు లైలతుల్ ఖద్ర్. అదృష్ట, దురదృష్టాల నిర్ణయాల అమలుకు అల్లాహ్ దైవదూతలకు ఫర్మానాలు అందజేసే రాత్రి ఇది. ఖద్ర్ అంటే శ్రేష్ఠమైన అని మరో అర్థం ఉంది. అందుకే దీనిని శ్రేష్ఠమైన రాత్రిగా కూడా అభివర్ణించారు. రంజాన్ నెలలో చివరి పది రోజులు ఆయన మసీదులోని నాలుగు గోడలకే పరిమితం అయ్యేవారు. పూర్తిగా దైవారాధనలో మునిగిపోయేవారు. ఇలా పది రోజులు మసీదులోనే గడపడాన్ని 'ఏతికాఫ్' అంటారు. లైలతుల్ ఖద్ర్‌లో పూర్ణ విశ్వాసంతో, దైవం ప్రసాదించే ప్రతిఫలాన్ని ఆశించి ఆరాధన చేసిన వారి గత అపరాధాలన్నిటినీ దైవం క్షమిస్తాడు అని ప్రవక్త ఉపదేశించారు. అందుకు అనుగుణంగా రంజాన్ చివరి పదిరోజులు ముస్లింలు ఏతికాఫ్ పాటిస్తారు. ఖురాన్ పారాయణం చేస్తారు. రాత్రంతా దైవారాధనలో గడుపుతారు. పండుగ రోజున తలస్నానం చేయడం, సుగంధ ద్రవ్యాలు పూసుకోవడం, కొత్త దుస్తులు ధరించడం ఉత్తమం. ఇది మహా ప్రవక్త వారి ఆచరణ విధానం. నమాజ్ చదివిన తరువాత సలాములు చేస్తూ, పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఉత్సాహంగా, ఉల్లాసంగా బంధు, మిత్రులతో గడపాలి. ఎలాగైతే రంజాన్ నెలవంకను చూసి మనం ఉపవాసాలు ఉండడం మొదలుపెడతామో, అలాగే షవ్వాల్ నెలకు చెందిన నెలవంకను చూడగానే ఉపవాసాలను ఆపేసి, మరుసటి రోజు ఈదుల్ ఫిత్ర్ పండుగను జరుపుకోవాలి.

# ఉచిత పథకాలతో రాష్ట్రాలు దివాలా

### జీతాలుఇవ్వడానికే కష్టంగా మారిన పరిస్థితి
### ఓట్ల కోసం ఫ్రీ పథకాలు సరైనవి కావు
### భవిష్యత్‌లో మళ్లీ అప్పులు పుట్టని పరిస్థితి
### ఏకకాలంలో ఎన్నికలు దేశానికి శ్రేయస్కరం

**ఇందిరాగాంధీ ప్రభుత్వాలను కూల్చడంతోనే అడపాదడపా ఎన్నికలు**

**విజయవాడ సదస్సులో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు**

విజయవాడ,మార్చి29(సాక్ష్యం): ఫ్రీ పథకాలతో ఉద్యోగులకు జీతాలుకూడా చెల్లించలేని దుస్థితికి తెలుగు రాష్ట్రాలు వచ్చాయని, అప్పులు తీర్చే మార్గాలు చూపకపోతే కొత్తగా అప్పులు ఇవ్వని పరిస్థితి రావాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు వ్యాఖ్యానించారు. అన్నీ ఫ్రీ.. ఫ్రీ.. అంటూ ఓట్ల కోసం జనాన్ని ఆకట్టుకుంటున్నారు. జీతాలు కూడా చెల్లించలేని పరిస్థితికి తెలుగు రాష్ట్రాలను తెచ్చారు. అప్పులు అనేవి ఫ్రీగా రావనే వాస్తవాన్ని పాలకులు గుర్తించాలని చురకలు అంటించారు. ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టి మరీ అప్పులు తీసుకొస్తున్నారు. పరిధికి మించి అప్పులు చేస్తే.. అప్పులు కూడా పుట్టని స్థితికి వస్తారని గుర్తుంచుకోవాలని ఘాటుగా హెచ్చరించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చూసి అప్పులు చేసే విధానం రావాలి. ఏపీ, తెలంగాణ నేతలు పరిస్థితులు గమనించాలి. ప్రజలకు ఉపయోగపడే ప్రాజెక్టులపై పాలకులు దృష్టి పెట్టాలి. భావితరాల గురించి ఆలోచించాలి. విద్య, వైద్యం తప్ప మరేదీ ఫ్రీగా ఇవ్వకూడదు.




మన భవిష్యత్తుకు మనమే ఓటు వేస్తున్నామనే విషయాన్ని ప్రజలు గమనించాలని వెంకయ్యనాయుడు అన్నారు. ఒకే దేశం ఒకే ఎన్నిక ప్రాముఖ్యత, సవాళ్ళు, ప్రభావం పై విజయవాడలో సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, మాజీ న్యాయమూర్తి బి.శివశంకరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతు.. ఒక రాష్ట్రం అడ్డు అదుపు లేకుండా అప్పు తెస్తే తరువాత ప్రభుత్వాలు ఏమైపోవాలి.. అధికారంలోకి రాకముందు, వాగ్దానాల సమయంలో తెలీదు.. అధికారంలోకి వచ్చాక మొదటి తారీఖు జీతాలు ఇవ్వడానికి కుదరదు.. ప్రాజెక్టులు కట్టడానికి డబ్బులు ఉండాలి.. చదువు, వైద్యం మాత్రమే ఉచితం కావాలి.. అనవసరపు ఉచితాలు ఇస్తూ పోతే విద్య, వైద్యం ఉచితంగా ఇవ్వలేం చేపను పట్టుకోవడ నేర్పించు.. తెచ్చి నోట్లో పెట్టొద్దని వెంకయ్య నాయుడు సూచించారు. రాజకీయాలు విరమించి ప్రజాజీవనంలో మాత్రమే పాల్గొంటున్నా.. రాజ్యాంగంలో ఉన్నత పదవి నుంచి వచ్చాక రాజకీయాలు మాట్లాడకూడదు.. పదవీ విరమణ చేసాను కానీ పెదవి విరమణ చేయలేదని స్పష్టం చేశారు. రాజకీయంగా కనిపించని రాజకీయ అంశాలు మాట్లాడతాను.. ఒకే దేశం ఒకే ఎన్నిక అంశంపై అర్థవంతమైన చర్చ జరగాలి.. వ్యతిరేకించే వారు వ్యతిరేకించినా.. ప్రజలు అంటే దేశం ఒక నిర్ణయానికి రావాలి.. పార్లమెంటు ఉభయసభలకు, అసెంబ్లీల సభలకు ఒకేసారి ఎన్నికలు జరగాలని అన్నారు. 1952 మొదటి సార్వత్రిక ఎన్నికలు జరిగాయి.. ఆ తరువాత 1967 వరకూ ఒకేసారి దేశవ్యాప్తంగా ఎన్నికలు జరిగాయి.. అప్పుడు ఎన్నికలు నిర్వహించిన కాంగ్రెస్ ఇప్పుడు ఎందుకు కాదంటున్నారో వారే చెప్పాలని అన్నారు. ఏకకాలం ఎన్నికలు కొత్త ఏమీ కాదు.. ఈ ఎన్నికలు ఒకేసారి జరిగితే కేంద్రానికి లాభం ఉంటుందనే దానిలో పస ఎంతుందో వాళ్ళే చెప్పాలి.. స్థానిక పరిపాలన, జాతీయ పరిపాలన ఎవరు చేయగలరో అందరూ గమనిస్తున్నారు.. జమిలీ ఎన్నికలు నిర్వహిస్తే ప్రాంతీయ పార్టీలకు ఉపయోగం లేదనే వాదనలో పస లేదని కూడా అన్నారు.. ఒకేసారి ఎన్నికలు జరిగినపుడు అత్యధిక ఓటు శాతం నమోదైంది.. ఇందిరాగాంధీ తనకు నచ్చని రాష్ట్ర ప్రభుత్వాలను రద్దు చేయడంతో ఎన్నికల సమయాలలో మార్పులొచ్చాయని గుర్తు చేశారు. 1982 లో ఎన్టీఅర్ రాజకీయ రంగ ప్రవేశం చేశారు.. రామారావు లాంటి గట్టి నాయకుడు ఉండటంతో 1982లో టిడిపి గెలిచిందన్నారు. మాజీ న్యాయమూర్తి శివశంకరరావు మాట్లాడుతూ.. ఐదేళ్ళకు ఒకసారి ఎన్నికలు వస్తే పెద్ద ఇబ్బంది లేదు.. పదే పదే మధ్యలో ఎన్నికలు వస్తే.. ఎన్నికల కోడ్ ద్వారా చాలా పనులు ఆగిపోతాయి.. చాలామంది సెక్యులర్ భావాలంటూ సమాంతర ఎన్నికలు వద్దంటారు.. ఏనుగు వెళుతుంటే కుక్కలు మొరగడం సహజమే.. సమాంతర ఎన్నికల వలన ఆర్థికంగా ఇబ్బందులు ఉండవు.. అడపా దడపా ఎన్నికలు జరిగితే ఎన్నికల కోడ్ పేరిట ఇబ్బందులు వస్తాయి.. సమాంతర ఎన్నికలను అందరూ స్వాగతించాలని అన్నారు.

## గౌడుల కుల దైవమైన రేణుక ఎల్లమ్మ తల్లి ఉత్సవాలకు ఆహ్వానం

గోదావరిఖని,మార్చ్29, సాక్ష్యం:
గోదావరిఖని లో నూతనంగా నిర్మించబడిన రేణుక ఎల్లమ్మ గుడి విగ్రహ ప్రతిష్టాపన పూజ కార్యక్రమలు ఏప్రిల్ 2, 3, 4, బోనాలు ఇదే ఏప్రిల్ నెలలో 20,21,22,23, జరుగుతయని, ఈ కార్యక్రమాలలో ప్రతి ఒక్క గౌడ



కుటుంబ సభ్యులు పాల్గొనాలని 43వ డివిజన్ %వాదీ% నగర్, తిరుమల నగర్ లోని గౌడ కులబాంధవుల సమావేశం లో పాల్గొన్న ఎల్లమ్మ తల్లి టెంపుల్ కమిటీ పెద్దలు.%జ%ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ కమిటీ పెద్దలు హాజరైనారు. అనంతరం గౌడ సంఘం నాయకులు బాలసాని స్వామి గౌడ్, మాట్లాడుతు గోదావరిఖనిలోని ప్రభుత్వ ఆస్పటల్ ఎదురుగా నూతనంగా నిర్మించబడిన రేణుక ఎల్లమ్మ తల్లి గుడిలోఏప్రిల్ 2, 3 ,4 తేదీలలో ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టపనా పూజ కార్యక్రమలు చేయబడుతయని, ప్రతి ఒక్క గౌడ కుటుంబ సభ్యులందరూ ఈ దైవ కార్యక్రమంలో పాల్గొని భాగస్వాములు అవ్వాలని తెలుపుతూ, ముఖ్యంగా ఏప్రిల్ 20 నుండి 23 జరుగబోయే బోనాల కార్యక్రమానికి ప్రతి గౌడ కుటుంబం నుండి తప్పకుండా ఆ తల్లికి ఎల్లమ్మ బోనాలు సమర్పించి మన గౌడ కుల ఆరాధ్య దైవమైన ఆ రేణుక ఎల్లమ్మ తల్లి దీవెనలు పొందాలని చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ తప్పకుండా హాజరు కావాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ కమిటీ పెద్దలు బాలసాని పద్మ స్వామి గౌడ్, బెందే నాగభూషణం గౌడ్, 43వ డివిజన్ గౌడ పెద్దలు పొన్నం కానుకయ్య గౌడ్, పల్లెర్ల మోహన్ గౌడ్, జెక్కే రాజ్ కుమార్ గౌడ్, %ళా% రాయమల్లు గౌడ్, వేరుకొండ సదానందం గౌడ్, పులి కానుకయ్య గౌడ్,గడ్డ తిరుపతి గౌడ్, పల్లెర్ల వివేక్,శంకరయ్య, మహిళా పెద్దలు, పబ్బు అరుణమ్మ, పల్లెర్ల సరోజన, పొన్నం సత్య అక్క, పల్లెర్ల పద్మ, జెక్కే సుమలత, గడ్డం అంజలి, కమ్మగోని రోజా,బుర్ర ప్రమీల, శైలజ, రామలక్ష్మి, వీరక్క, తాళ్లపల్లి విజయ, తదితరులు పాల్గొన్నారు.

## మరిపెడ మున్సిపాలిటీ ప్రజలకు ఉగాది రంజాన్ శుభాకాంక్షలు

మరిపెడ మండల నాయకులు ముదిరెడ్డి నరేష్ రెడ్డి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చ్ 29 సాక్ష్యం న్యూస్:



మహబూబాబాద్ జిల్లామరిపెడ మున్సిపాలిటీ ప్రజలకుఉగాది/రంజాన్ శుభాకాంక్షలు ముదిరెడ్డి నరేష్ రెడ్డి తెలియజేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉగాది పండగను వైభవంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. విశ్వావసు నామ సంవత్సరంలో ప్రజలకు అన్నీ శుభాలు కలగాలని ముదిరెడ్డి నరేష్ రెడ్డి కోరుకున్నారు. షడ్రుచుల ఉగాదితో ప్రారంభమయ్యే శ్రీ విశ్వావసు సంవత్సరంలో ప్రతి ఇంట్లో ఆయురోగ్యాలు, సిరిసంపదలు, ఆనందాలు నిండాలని అక్షాంక్షించారు. రాష్ట్రం సర్వతో ముఖి సుబిక్షంగా ఉండాలని, పల్లెలు, పట్టణాలు కళకళలాడాలని, తెలుగు సంస్కృతీ సంప్రదాయలు కలకాలం వర్ధిలాలన్నారు. ప్రతి ఇంట్లో ప్రతి ఒక్కరూ సంప్రదాయబద్ధంగా ఉగాది పండగను జరుపుకోవాలని ముదిరెడ్డి నరేష్ రెడ్డి కోరారు.

## శివంపేట మండల ప్రజలకు శ్రీ విశ్వ వసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు!

తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా.!!

సాక్ష్యం న్యూస్, శివంపేట.
శివంపేట మండలంలోని ప్రజలందరికీ మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు పేరుపేరునా శ్రీ విశ్వ వాసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు అని తాజా మాజీ జెడ్పిటిసి పబ్బా మహేష్ గుప్తా తెలిపారు. ఈ సందర్భంగా పబ్బ మహేష్ గుప్త మాట్లాడుతూ ఉగాది అంటే అందరికీ గుర్తుకు వచ్చేది తెలుగువారి పండుగని తెలుగు సంవత్సరం నేటి నుంచి ప్రారంభం అవుతుంది కాబట్టి ఇది తెలుగువారి పండుగగా గుర్తింపు తెచ్చుకుందని అన్నారు. ఉగాది పచ్చడి జీవితంలో జరిగే వివిధ అనుభవాలను సూచిస్తుందని పచ్చడి లోని ఒక్కొక్క పదార్థం ఒక్కొక్క భావానికి, అనుభవానికి పత్రిక అని అన్నారు. ఆ దేవుని దయవల్ల నూతన సంవత్సరం అయినా శ్రీ విశ్వ వాసు నామ సంవత్సరంలో శివంపేట మండలప్రజలందరూ సుఖ సంతోషాలతో పాడిపంటలతో ఉండాలని మనస్ఫూర్తిగా ఆ దేవున్ని కోరుకుంటున్నాను అని శివంపేట మండల తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా అన్నారు.

## తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరణ

దేవరకొండ: నేరేడుగోమ్ము: మార్చ్ 29 (సాక్ష్యం)
నేరేడుగొమ్ము మండల కేంద్రంలో లిమండల సీనియర్ నాయకుడు బోడ దనయ్య ఆధ్వర్యంలో జెండా ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లితెలుగుదేశం పార్టీ దేవరకొండ నియోజకవర్గం ఇంచార్జ్ వస్కుల కృష్ణయ్య విచ్చేసి పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు . ఆయన మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల ప్రజల అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ఏర్పాటు చేసింది అన్నారు.మహిళలకు సమాన హక్కులతో పాటు ప్రజలలో చైతన్యవంతం చేసిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందన్నారు ,ఎన్టీఆర్ గారు పటేల్ పట్వారీ వ్యవస్థను రద్దు చేసి ప్రజల వద్దకే పాలన తీసుకొచ్చినటువంటి నాయకుడు స్వర్గీయ ఎన్టీ రామారావు గారు రెండు రూపాయలకే కిలో బియ్యం ఇచ్చి పేద ప్రజల కడుపునింపరు ,తెలుగుదేశం పార్టీ తెలంగాణ లో పూర్వ వైభవం రావడం ఖాయం అన్నారు.ఈ కార్యక్రమంలో లినేరెడుగొమ్ము మండల సీనియర్ నాయకుడు బోడ దనయ్య యాదవ్, పీ.ఏ.పల్లి మండల అధ్యక్షుడు సీత సీతారాములు యాదవ్,టీఎన్ఎస్ఎఫ్ నల్గొండ పార్లమెంట్ అధ్యక్షుడు వస్కుల రాజేష్ , బోడ రాకేష్ కుమార్ యాదవ్,నిఖిల్,గజ్జి శ్రీను,సిద్దు,భరత్, రాంచరణ్ తేజ యాదవ్,అరవింద్, సైదమ్మ,వంశి , బొడ అజయ్,రాములు,నరసింహ, బోడో వంశీ. రామ్ చరణ్ వనం అనిల్. కేతావత్ కసన. మూడవ కళ్యా. తదితరులు పాల్గొన్నారు



# ఉన్నత పాఠశాలకు 10లక్షలు సాయం

వీరమాచినేని వసుంధర ఫౌండేషన్ సేవలు అభినందనీయం
పాఠశాల రూపు రేఖలు మార్చిన వి స్టాప్ కన్సల్టింగ్
అభినందించిన కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి







కోదాడ మార్చి 29 (సాక్ష్యం):
కోదాడ పట్టణంలోని బాలాజీ నగర్ లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు 10 లక్షల రూపాయలతో వీరమాచినేని వసుంధర ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంప్యూటర్ ల్యాబ్, ఫర్నిచర్, టాయిలెట్స్, స్కూల్ యూనిఫామ్,షూస్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించినందుకు కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలకు మౌలిక వసతులు కల్పించేందుకు వీరమాచినేని వసుంధర ఫౌండేషన్ సిద్ధంగా ఉన్నారని తెలిపారు.. ఈ కార్యక్రమంలో వీరమాచినేని వసుంధర ఫౌండేషన్ సభ్యులు వీసా కన్సల్టింగ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ హెడ్ వీరమాచినేని పూర్ణ భాస్కర్, రాధిక, గోపాలకృష్ణ,సురేష్, మాధవి, సైదా నాయక్, స్వామి నాయక్, ప్రధానోపాధ్యాయులు ఇందిర, ఉపాధ్యాయులు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం

తెలంగాణలో తెదేపాకు పూర్వ వైభవం రావడం ఖాయం.
టిడిపి మాజీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వర రావు.





కోదాడ మార్చి 29 (సాక్ష్యం)
తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం రావడం ఖాయమని తెదేపా మాజీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వర రావు అన్నారు. శనివారం తెదేపా 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నాయకులతో కలిసి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి ఖమ్మం క్రాస్ రోడ్ లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ర్యాలీగా బస్టాండ్ వద్దకు చేరుకొని పార్టీ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేసి సంబరాలు ఘనంగా నిర్వహించారు.
పార్టీ శ్రేణులకు పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు మైనార్టీలకు పార్టీలో పెద్దపీట వేశారని తెలుగు ప్రజల గుండెల్లో తెలుగుదేశం పార్టీ చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. నాడు అన్న ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే నేడు రెండు తెలుగు రాష్ట్రాల్లో అమలవుతున్నాయని పేద ప్రజల దేవుడు ఎన్టీఆర్ అని అన్నారు. తెలంగాణలో పార్టీకి పూర్వ వైభవం రావడం ఖాయం అన్నారు.
ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మాజీ కార్యదర్శి భయ్యా నారాయణ, కోడె వాసు,గుల్లపల్లి సురేష్, దొడ్డ గురవయ్య, కొల్లు నరసయ్య, కొల్లు సత్యనారాయణ, గుండు నాగేశ్వరరావు చాపల శ్రీనివాసరావు, పిట్టల శోభన్ బాబు, కొల్లు నరసయ్య, గుండు నాగేశ్వరరావు, రేవంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాలమూరు జిల్లా కవుల నిలయం : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్ నగర్ ప్రతినిధి సాక్ష్యం మార్చి 29:
పాలమూరు జిల్లా కవులకు నిలయమని,



జిల్లాలో అనేకమంది కవులు ఉండడం నిజంగా పాలమూరు జిల్లా చేసుకున్న అదృష్టమని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కొనియాడారు. సామాజిక సమస్యలను చిత్రికపట్టడంతో పాటు వర్తమాన అంశాల్ని ఒడిసిపట్టుకుని కవిత్వం వ్రాయడమే కవి యొక్క పని అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. లుంబిని పాఠశాల, మా ఆకృతి హైస్కూల్, పాలమూరు సాహితి సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని లుంబిని పాఠశాలలో నిర్వహించిన శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది కవిసమ్మేళన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై పరమాత్మ దర్శనం, యువ శతకం పుస్తకాల ను ఆవిష్కరించారు. అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో పాలమూరు కవులు ఉధృతంగా కవితలు, పాటలు రాశారన్నారు. తెలంగాణ ఉద్యమానికి పాలమూరు పాత్ర తక్కువేమి కాదన్నారు. ఉగాది కవిసమ్మేళనాన్ని లుంబిని పాఠశాల ప్రతి సంవత్సరం నిర్వహించడం గొప్ప విషయమన్నారు. పాలమూరు జిల్లా అభివృద్ధికి మహబూబ్ నగర్ ఫస్ట్ నవరత్నాలు పేరుతో ఒక విశేషమైన కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ప్రముఖ కవులు మహ్మద్ ఖాజామైనోద్దీన్, డా. చిక్కా హరీష్ కుమార్ లకు ఉగాది పురస్కారాలను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మీయ అతిథులు పాఠశాల కోఆర్డినేటర్ జి.రఘు, పుస్తక రచయితలు పొర్ల లింగప్ప, నాగం గోపాల్ రెడ్డి, కార్యక్రమ సంయోజకులు డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ తదితరులు మాట్లాడారు. ఈ కవిసమ్మేళనంలో ఉమ్మడి జిల్లా నుంచి అరవైమందికి పైగా కవులు కవితాగానం చేశారు. పాల్గొన్న ప్రతి అందరికీ మెమెంటోలతో సన్మానం చేశారు.

## డిజిటలైజేషన్ ఆఫ్ రికార్డు సెంటర్ ప్రారంభం చేసిన హైకోర్టు న్యాయమూర్తి జువ్వాడి శ్రీదేవి

మహబూబ్ నగర్ ప్రతినిధి సాక్ష్యం మార్చి 29:
జిల్లా కోర్టులో డిజిటలైజేషన్ ఆఫ్ రికార్డు సెంటర్ ను రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జువ్వాడి శ్రీదేవి శనివారం ప్రారంభం చేశారు.అంతకు ముందు రాష్ట్ర హై కోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీమతి జువ్వాడి శ్రీదేవిని మహబూబ్ నగర్ లో అర్అండ్ బి అతిథి గృహం లో జిల్లా ప్రధాన న్యాయ మూర్తి బి.పాపి రెడ్డి,అదనపు జిల్లా న్యాయ మూర్తి కె కల్యాణ్ చక్రవర్తి, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,ఎస్.పి.డి.జానకి,స్థానిక సంస్థల అదనపు శివేంద్ర ప్రతాప్ లు పుష్ప గుచ్చం అంద చేసి స్వాగతం పలికారు. అనంతరం జిల్లా కోర్టులో డిజిటలైజేషన్ ఆఫ్ రికార్డ్ సెంటర్ ను రాష్ట్ర హై కోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీమతి జువ్వాడి శ్రీదేవి ప్రారంభించారు..అనంతరం న్యాయమూర్తులతో సమావేశం నిర్వహించారు.





# గాయత్రీ స్కూల్ లో నూతన తెలుగు వేడుకలు

వలిగొండ యాదాద్రి జిల్లా సాక్ష్యం :
వలిగొండ పట్టణంలో ముందస్తు తెలుగు సంవత్సరాది ఉగాది జరుపుకున్నారు . సందర్భంగా ప్రిన్సిపాల్ అనురాధ మాట్లాడుతూ :







విశ్వావసు నామ సంవత్సర శుభాకాంక్షలు ఉగాది (యుగం) మరియు ఆది (కొత్త) అనే పదాల నుండి ఉద్భవించిన చంద్ర క్యాలెండర్ ప్రకారం కొత్త శకానికి నాంది పలుకుతుంది అని చెప్పాను పిల్లలకు భక్షాలు తీపి వగరు పులుపు కూడిన పచ్చడి అందరూ తాగారు ఈ కార్యక్రమంలో మురళీధర్ రెడ్డి కొంతం బిక్షపతి పాలకూర వెంకటేశం బిమిడి కవిత నవీన్ రెడ్డి రమేష్ దయాకర్ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం బహిరంగ సభకు తరలివెళ్లాలి

కోదాడ మార్చి 29 (సాక్ష్యం)
సూర్యాపేట జిల్లాలోని మట్టపల్లిలో నేడు జరగనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీఎత్తున తరలివెళ్లాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు తూమాటి వరప్రసాద్ రెడ్డి



పిలుపునిచ్చారు. శనివారం కోదాడ మండలంలోని గుడిబండ గ్రామంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. నేడు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మట్టపల్లిలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభిస్తుండడం గొప్ప విషయమన్నారు. రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేయడం రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ప్రతి ఒక్కరూ సీఎం పర్యటన విజయవంతానికి శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. సమావేశంలో ఇర్లా లక్ష్మారెడ్డి, అమరనాయని వెంకటేశ్వరరావు, నంబూరి సూర్యం, ఓరుగంటి శ్రీనివాసరెడ్డి, నలజాల శ్రీనివాసరావు, శరభయ్య, అంబేద్కర్, శేషు, నాయకులు పాల్గొన్నారు.

## రంజాన్ సందర్భంగా సరుకులు పంపిణీ

కోదాడ మార్చి 29 ( సాక్ష్యం)
కోదాడ మండలంలోని గుడిబండ గ్రామంలో ఇస్లాం మతస్తులకు రంజాన్ పండుగ సందర్భంగా తూమాటి వరదారెడ్డి, విజయలక్ష్మి, చిట్టిపోలు




వీరనాగప్రసాద్, దుర్గాదేవి, వేపాటి శ్రీనివాసరెడ్డి, ప్రశాంతి, షేక్ అహ్మద్, జక్య దంపతుల దాతృత్వంతో శనివారం సరుకులు పంపిణీ చేశారు. నన్నే సాబ్, నన్నే బీ, చాంద్ బి, జానిబీ, ముంతాజ్ కుటుంబాలకు సరుకులు అందించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్ రెడ్డి, తూమాటి పుష్పమ్మ, రఫీ, కుక్కడపు సైదులు, చింతా సత్యమారెడ్డి, పెరమాల వెంకటేశ్వర్లు, హసన్ జానీ పాల్గొన్నారు.

## శాంతి యుత వాతావరణంలో ప్రజలు జరుపుకోవాలి

- విఘాతం కల్పిస్తే కఠిన చర్యలు
- విశ్వా వసు నామ సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు
- జిల్లా ఎస్పీ డి. జానకీ

మహబూబ్ నగర్ ప్రతినిది సాక్ష్యం మార్చి 29:




జిల్లాలో ఉగాది, రంజాన్ పర్వదినాలను ప్రజలు శాంతి యుత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ డి జానకి కోరారు.ప్రజల శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ డి. జానకీ ఉగాది పండుగ సందర్భంగా జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది కొత్త సంవత్సర ప్రారంభోత్సవం మాత్రమే కాకుండా, నూతన ఆశయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. ఈ పండుగ ప్రతి ఇంటా ఆనందం, శాంతి, సిరిసంపద నింపాలి అని ఆకాంక్షించారు.
జీవితంలో తీపి-చేదుల సమ్మేళనం సహజమన్నా, అవన్నీ మన అభివృద్ధికి పునాదులుగా నిలవాలని కోరారు. కుటుంబ సభ్యులు, బంధు మిత్రులతో ఉత్సాహంగా పండుగను జరుపుకోవాలని సూచించారు. రైతన్నలకు సంపన్నమైన ఫలితాలు దక్కి, రాష్ట్రం వ్యవసాయాభివృద్ధిలో ముందంజ వహించాలని ఆకాంక్షిస్తూ, పండుగను శాంతియుతంగా, భద్రతతో జరుపుకోవడానికి పోలీసు శాఖ అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రజల భద్రత కోసం పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి పూర్తి అప్రమత్తంగా వ్యవహరిస్తామని వెల్లడించారు.

## " ప్రభుత్వ పాఠశాలలో పండుగ ' తిథి ' భోజనం "

వరంగల్(సాక్ష్యం):
వరంగల్ నగరంలోని నరేంద్ర నగర్ పాఠశాలలో మరియు కరీమాబాద్ ఉన్నత మరియు ప్రాథమిక పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ "తిథి భోజన కార్యక్రమం " ఏర్పాటు అనే ఆదేశాల్లో భాగంగా 1500 మంది విద్యార్థులకు



షడ్రుచులతో శ్రీ భద్రకాళి అన్న ప్రసాద వితరణ సేవాసమితి వ్యవస్థాపకులు చిల్వూరు రవికుమార్ వేనిశెట్టి వెంకటేశ్వర్లు శ్రీనివాస్ శ్రీధర్ హేమచంద్ర సురేష్ అనిల్ తదితరులు అన్న ప్రసాద వితరణ చేశారు. పండుగ రోజు ఆనందంగా భోంచేసినట్టు ఉన్నదని నరేంద్ర నగర్ మరియు కరీమాబాద్ పాఠశాలల విద్యార్థులు, హెడ్ మాస్టర్లు,ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం సేవా సమితి వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## మతసామరస్యానికి ప్రతీక రంజాన్ ఎమ్మెల్యే : వేముల వీరేశం

చిట్యాల మార్చి 29(సాక్ష్యం)
ఆత్మీయత మతసామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు.పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రామన్నపేట,చిట్యాల,నార్కెట్‌పల్లి మండలాల్లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు లో ఆయన పాల్గొని మాట్లాడుతూ సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు.ఇఫ్తార్ విందులలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.రంజాన్ మాస విశిష్టతను కొనియాడారు.అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని,మనషులంతా సోదర భావంతో ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి,సిఐ కైకూరు





నాగరాజు,తహసిల్దార్ కృష్ణా నాయక్,ఎస్సై నకిరేకంటి ధర్మ, కాంగ్రెస్ నాయకులు పోకల దేవదాసు మండల పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ,మాజీ ఎంపీ చైర్మన్ కాటం వెంకన్న,జడల చిన్న మల్లయ్య,ఎండి ఇబ్రహీం,కోనేటి యాదగిరి,బొబ్బలి రామిరెడ్డి,యాకరి లింగస్వామి,బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ,ముబీన్,ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## కనకదుర్గ దేవాలయం హుండీ లెక్కింపు


చిట్యాల మార్చి 29(సాక్ష్యం):
చిట్యాల పట్టణంలో కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో శనివారం నాడు దేవాదాయ శాఖ పరిశీలకురాలు సుమతి పర్యవేక్షణలో హుండీ లెక్కింపు



నిర్వహించడం జరిగింది 07.08.24 నుండి 29.03.25 వరకు గాను వచ్చిన ఆదాయము రు.87,660/-వచ్చినట్లు ఆలయ అధికారి అంబటి నాగిరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మారగొని ఆంజనేయులు గౌడ్, మాజీ కో ఆప్షన్ నెంబర్ పాటి మాధవరెడ్డి,పొన్నం లక్ష్మయ్య,రెవిన్యూ అధికారి జి మమత,మున్సిపల్ అధికారి మెడబోయిన శ్రవణ్,కానిస్టేబుల్స్ నాగరాజు,సత్యనారాయణ,ఆలయ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## విచారణ ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలి

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మార్చి 29,( సాక్ష్యం న్యూస్),
విచారణ ఖైదీల సత్ప్రవర్తనతో మెలగాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి అన్నారు. శనివారం ఆమె స్పెషల్ సబ్ జైలు భద్రాచలంను సందర్శించారు. ఈ సందర్భంగా విచారణ ఖైదీలతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతూ క్షణికావేశం లో చేసిన నేరాలతో ఖైదీలుగా మారి జైలు జీవితం గడపాల్సి వస్తుందని, తద్వారా తమ విలువైన భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారన్నారు. విచారణ ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలని తెలిపారు.జైలులో ఉన్నటువంటి ఖైదీలకు విచారించి న్యాయవాదిని నియమించుకునే స్తోమత లేని ఖైదులకు ఉచితంగా న్యాయవాదిని నియమించనున్నట్లు తెలిపారు. జైలు పరిసరాలు, ఖైదీలకు వడ్డించే ఆహారం, సదుపాయాలు,ఆరోగ్య పరిస్థితిల గురించి విచారించారు. ఖైదీలలో మార్పుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ పి.నిరంజన్ రావు, తదితరులు, పాల్గొన్నారు.



# సంస్కృతి సంప్రదాయాలే భావితరాలకు మనం ఇచ్చే ఆస్తులు

## – సింగపూర్ ఉగాది వేడుకల్లో ఎంపీ డీకే అరుణ

మహబూబ్ నగర్ అతినిధి
సాక్ష్యం మార్చి 29:
భావితరాలకు మనం ఇచ్చే సంస్కృతి సంప్రదాయాలే వారికి ఆస్తులుగా చిరస్మరణీయంగా నిలిచిపోతారని మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ అన్నారు.సింగాపూర్ లో తెలుగు సాంస్కృతిక సంప్రదాయ కమిటీ ఆధ్వర్యంలో పంగోలు లోని జిఎల్ఐఎస్, ఎంపిహెచ్ ఆడిటోరియంలో సాంస్కృతిక కళాసారధి సింగపూర్ ఆధ్వర్యంలో విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో విశిష్ట అతిథిగా పాల్గొన్న బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్ నగర్ ఎంపి డికె ఆరుణ మాట్లాడారు.ఈ సందర్భంగా డికె అరుణను ఘనంగా సన్మానించారు. ఈ వేడుకలు ప్రత్యేకంగా ఆకట్టుకున్న తెలుగు సాంస్కృతిక కళా ప్రదర్శనలు, నృత్యాలు తెలుగు సంస్కృతి సంప్రదాయలే మన భావి తరాలకు మనం ఇచ్చే ఆస్తులు,తెలుగు భాషకు ఆదరణ తగ్గుతున్న ఈ రోజుల్లో తెలుగు భాష గొప్పతనం చాటేలా ఇలాంటి ప్రోగ్రాం నిర్వహించడం సంతోషకరమని,ఈ వేడుకల్లో పాల్గొనడం చాలా సంతోషకరంగా ఉందన్నారు.నేను

సింగపూర్ కి వచ్చి చాలా ఏళ్ళు | హోదాలో సింగపూర్ లో ఇలా ఉగాది | ఉందన్నారు.ఈ ఏడాది తెలుగు





అయింది.14 ఏళ్ల తర్వాత నేను ఎంపీ | వేడుకల్లో పాల్గొనడం చాలా ఆనందంగా | సంవత్సరాది (విశ్వావసు) ఉగాది

వేడుకల్లో పాల్గొన్నారు.పిల్లలు ఇంగ్లీష్ లో మాట్లాడుతుంటే సంతోషిస్తున్నాం.. కానీ తెలుగు భాష గొప్ప తనాన్ని వాళ్లకు నేర్పించడం లేదన్నారు .కానీ విదేశాలలో ఉన్నటువంటి మీ లాంటి వాళ్లు తెలుగు భాష గొప్ప తనాన్ని చాటుతూ, మన సంప్రదాయాలు, కట్టుబాట్లు చిన్న పిల్లలకు, భావి తరాలకు నేర్పుతుండటం అభినందనీయం,మన ధర్మం, మన కట్టుబాట్లు మన భావి తరాలకు మనమే నేర్పించాలని ,ఈ రోజుల్లో దేవాలయాలకు వెళ్లే సంస్కృతి, భక్తిభావం తగ్గిపోతోంది అయోధ్యలో భవ్య రామ మందిరం నిర్మాణం తర్వాత హిందూ ఆచార సంప్రదాయాలకు ప్రత్యేకత పెరిగిందన్నారు .ప్రతి గ్రామంలోనూ హిందూ భావం పెరిగిందన్నారు. అందుకే ఏ చిన్న పండగ వచ్చినా ఆలయాలకు పెద్ద ఎత్తున భక్తులు తరలి వస్తున్నారు.ప్రతి హిందువు పండగలోనూ ఒక్కో సంస్కృతి, ఆచారం దాగి ఉందన్నారు.తెలుగు కొత్త సంవత్సరం ఈ ఉగాది నుంచే ప్రారంభం అవుతుంది ,కష్టసుఖాల కలయికలతో మనందరి జీవితాలు సంతోషంగా సాగిపోవాలన్నదే ఉగాది సందేశమన్నారు.
తెలుగు ప్రజలందరికి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

# యాసంగి సీజన్ ధాన్యం సేకరణకు అధికార యంత్రాంగం సన్నద్ధం కావాలి

## – రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలి

## – జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి

మహబూబ్ నగర్ ప్రతినిది
సాక్ష్యం మార్చి 29:
యాసంగి ధాన్యం మార్కెట్ కు రానున్న నేపథ్యంలో ధాన్యం సేకరణకు పౌరసరఫరాలు, వ్యవసాయ,జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ,సహకార అనుబంధ శాఖలు సంసిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు శనివారం సమీకృత జిల్లా కార్యాలయంలో ఐ.కె.పి ఎ.పి.ఎం.లు,పి. ఏ.సి.ఎస్ కార్యదర్శులు లు,వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శులు లు,మండల వ్యవసాయ అధికారులు,రైస్ మిల్లర్ల తో యాసంగి వరి ధాన్యం కొనుగోలు 2024-25 సన్నాహక,అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో ముఖ్య అతిథి గా పాల్గొన్న జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ ఈ యాసంగి లో వరి పంటకు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు గ్రేడ్ ఏ రకానికి 2320/- రూపాయలు, సాధారణ రకానికి 2,300/- రూపాయల మద్దతు ధరను ప్రకటించాయని, అంతేకాకుండా సన్నధాన్యానికి ప్రోత్సాహకంగా క్వింటాల్ కు 500 /-రూపాయలు బోనస్ ప్రకటించడం జరిగిందని తెలిపారు. ఈ సంవత్సరం రబీలో జిల్లా వ్యాప్తంగా ఒక లక్ష 25 వేల ఎకరాల్లో సాగయ్యిందని, 3 లక్షల ఒక వేయి 748 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం జిల్లాలో ఉత్పత్తి అయ్యే అవకాశం ఉందని అంచనా వేసినట్లు తెలిపారు. మార్కెట్ కు 2 లక్షల 86 వేల 660 మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉన్నట్లు అంచనా వేయడం జరిగిందని, ఇందులో మిల్లర్లు 1,38,804 మెట్రిక్ టన్నులు ,సివిల్ సప్లైస్ కార్పోరేషన్ ద్వారా 1,47,856 మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. ఈ సంవత్సరం ఖరీఫ్ లో 176 కొనుగోలు కేంద్రాల ద్వారా 91885 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు.సన్న ధాన్యం కు 31 కోట్ల రూ.లు బోనస్ రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసినట్లు వెల్లడించారు. ఈ రబీ లో వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకుగాను ప్రభుత్వ ఆదేశాల ననుసరించి ఐ.కె.పి. ద్వారా ఎక్కువ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు

తెలిపారు .ఏప్రిల్ మొదటి వారం లో ధాన్యం రాక ననుసరించి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని ఆమె సూచించారు. జిల్లావ్యాప్తంగా 188 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నామని, ఇందులో ఐ కె.పి ద్వారా 102 ,సహకార శాఖ పి. ఏ.సి.ఎస్.కేంద్రాల ద్వారా 82,డి.సి.ఎం.ఎస్.ద్వారా 4 కొనుగోలు

దాన్యం కొనుగోలు కేంద్రాలలో సిద్ధంగా ఉండాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని, రైతులు నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా అవగాహన కల్పించాలని ఆదేశించారు. . ధాన్యం కొనుగోలు తో పాటు, అన్ని శాఖల అధికారులు ధాన్యం కొనుగోలు కు సంబంధించిన

సంచులను ఎర్ర ధారం తో,దొడ్డు రకం ధాన్యం నింపు సంచులను ఆకు పచ్చ దారం తో కుట్టి వేయాలని అన్నారు. రైతులకు గన్నీ భ్యాగులు నేరుగా అంద చేయ వద్దని అన్నారు.ధాన్యం కొనుగోలు తర్వాత వెంటనే ఓపిఎంఎస్ ఎంట్రీ చేయాలని, ధాన్యం కొనుగోలు చేసే సమయంలోనే రైతుల నుండి పాస్ బుక్ ,ఆధార్ కార్డు బ్యాంక్ అకౌంట్ కు



కేంద్రాలు ఏర్పాటు చేస్తామని, మార్కెట్ కు వచ్చే ధాన్యం ఆధారంగా కొనుగోలు కేంద్రాలను పెంచడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాలు ఎత్తైన ప్రదేశంలో ,అన్ని రకాల వాహనాల రవాణా కి అనుకూలంగా ఉండే విధంగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు .ప్రతి కొనుగోలు కేంద్రం నందు సన్న ధాన్యం,దొడ్డు ధాన్యం వేరు వేరు గా కౌంటర్ కు ఏర్పాటు చేయాలని అన్నారు. రబీ ధాన్యం కొనుగోలుకు 37 లక్షల గన్ని బ్యాగులు అవసరం అవుతాయని కలెక్టర్ తెలిపారు.గత ఖరీఫ్ ధాన్యం కొనుగోలులో గుర్తించిన లోపాలన్నింటిని రబీ ధాన్యం సేకరణ సందర్భంగా సరిచేసుకోవాలని ఆమె చెప్పారు. వ్యవసాయ, మార్కెటింగ్, పౌరసరఫరాలు ,డిఆర్డిఏ, తూనికలు కొలతలు ,అన్ని శాఖల అధికారులు, సిబ్బంది ఎవరి పని వారు నిర్వర్తించాలని, ఎక్కడ తప్పులకు అవకాశం ఇవ్వకూడదని, ధాన్యం కొనుగోలులో ఏవైనా తప్పులు చేసిన, లేదా అందుబాటులో లేకున్నా ఇబ్బందులు సృష్టించిన కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. వ్యవసాయ శాఖ అధికారులతో పాటు, సంబంధిత శాఖల సిబ్బంది ఎల్లప్పుడూ

వివరాలన్నింటిని ఒకేలా ఇవ్వాల్సిన అవసరం ఉందని చెప్పారు.ధాన్యం కొనుగోలు కై అన్ని కేంద్రాల వద్ద కాలిపర్స్ తో పాటు, ధాన్యం శుభ్రపరిచే యంత్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సంబంధించి పత్రికలలో వచ్చే వార్తలకు సంబంధిత కొనుగోలు కేంద్రం ఇంచార్జిలు,అధికారులు వివరణ ఇవ్వాల్సి ఉంటుందని , ధాన్యం కొనుగోలుకు ప్రతి ఒక్కరూ సహకారం అందించాల్సిందిగా ఆమె విజ్ఞప్తి చేశారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నీడ కల్పించేలా టెంట్,త్రాగు నీరు,విద్యుత్ సౌకర్యం,కుర్చీలు ఏర్పాటు చేయాలని అన్నారు. అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యాన్ని తూర్పార బట్టే యంత్రాలు, అలాగే గన్ని బ్యాగులు, క్యాలిపర్లు ,తూకం కొలిచే యంత్రాలు సిద్ధంగా ఉంచుకోవాలని చెప్పారు. రైతులు ధాన్యం తేమశాతం 17 శాతానికి మించకుండా ఉండే విధంగా కొనుగోలు కేంద్రాలకు తెచ్చేలా అవగాహన కల్పించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రం నందు సన్న ధాన్యం నింపు గోనె

సంబంధించిన వివరాలన్నిటిని తీసుకోవాలన్నారు. ధాన్యం రవాణా కు పౌర్ సరఫరాల సంస్థ కాంట్రాక్టర్ ల ద్వారా లారీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత కొనుగోలు కేంద్రం ట్యాగ్ చేసిన మిల్లుకు మాత్రమే ధాన్యం రవాణా చేయాలని అన్నారు.. మిల్లర్ లు కొనుగోలు కేంద్రం నుండి వచ్చిన ధాన్యం ను జాప్యం లేకుండా అన్ లోడింగ్ చేసుకోవాలని అన్నారు వ్యవసాయ అధికారులు వరి కోతలు షెడ్యూల్ పక్కాగా అనుసరించి రైతులకు అవగాహన కలిగించాలని,అదే విధంగా వాతావరణ పరిస్థితులపై కూడా రైతులను అప్రమత్తంగా ఉండేలా సమాచారం అందించాలని అన్నారు.రైతులకు కొనుగోలు కేంద్రాల కు ధాన్యం తీసుకు వచ్చేందుకు క్రమ పద్ధతిలో టోకెన్ లు అంద చేయాలని అన్నారు. తహశీల్దార్ లు,వ్యవసాయ అధికారులు హార్వెస్టర్ ల కదలిక లపై నియంత్రణ ఉంచాలని అన్నారు . కొనుగోలు కేంద్రాల ఇన్చార్జి లకు,వ్యవసాయ అధికారులకు ధాన్యం కొనుగోళ్ల పై అవగాహన ,శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆమె ఆదేశించారు. జిల్లా

వ్యాప్తంగా అన్ని కొనుగోలు కేంద్రాలకు సరఫరా చేసినందుకు 3608 టార్పాలిన్లను అందుబాటులో ఉంచడం జరిగిందని, 188 క్యాలిపర్లు,302 తూకం కొలిచే యంత్రాలు,తేమ శాతం నమోదు యంత్రాలు 216, ప్యాడి క్లీనర్ లు 195 ఉన్నాయని , జిల్లాలో 68 రైస్ మిల్లులు ఉండగా 2 లక్షల 2 వేల 750 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసే సామర్థ్యం ఈ రైస్ మిల్లులకు ఉందని వెల్లడించారు. ఎస్.పి.డి జానకి మాట్లాడుతూ పోలీస్ శాఖ తరఫున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.ధాన్యం ను ఆరబెట్టేందుకు హైవే రోడ్లపై పోయడం జరుగుతుందని,రోడ్లపై ఆరబోయడం కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ఈ విషయంపై పోలీస్,సంబంధిత అధికారులు రైతులకు అవగాహన కలిగించాలని అన్నారు.హార్వెస్టర్ ఆపరేటర్ లతో ఎస్.హెచ్. ఓ,తహశీల్దార్ లు ,వ్యవసాయ అధికారులు సమావేశం నిర్వహించి వరి కోత లపై వారికి వివరించాలని అన్నారు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ మాట్లాడుతూ ఓ.పి.ఎం.ఎస్. లో వివరాలు సక్రమంగా నమోదు చేయాలని అన్నారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు మాట్లాడుతూ ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో, అవసరమైన ఫ్లెక్సీ బ్యానర్, ధాన్యం కొనుగోలుకు సంబంధించిన ప్రచార సామాగ్రి, హామాలి అన్నింటిని సిద్ధం చేసుకోవాలని తెలిపారు. హార్వెస్టర్ లు 18-20 ఆర్పిఎం వేగంతో పని చేసేలా చూడాలని, ఏ గ్రామం లో ఏ పొలంలో వరి కోతలు చేయాలి వ్యవసాయ అధికారులు అవగాహన కలిగించాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా పౌరసరఫరాల మేనేజర్ రవినాయక్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి వెంకటేష్, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్ డిసిఓ శంకరాచారి, ,డిఆర్డిఓ నర్సింహులు , జిల్లా మార్కెటింగ్ అధికారి బాల మణి, ,లీగల్ మెట్రాలజీ అధికారి రవీందర్ అధికారులు తదితరులు వారి శాఖల ద్వారా నిర్వర్తించే విధులపై వివరించారు. ఈ సమావేశానికి జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్ష ,కార్యదర్శులు, ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు,సిబ్బంది హాజరయ్యారు.

# మా ప్రభుత్వం అన్ని మతాలకి సమాన ప్రాధాన్యతనిస్తుంది

ములుగు ప్రతినిధి మార్చి 28(సాక్ష్యం న్యూస్):
ముస్లింల రక్షణ, అభివృద్ధి, సంక్షేమం కొరకు కృషి చేస్తున్నామని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం ఏటూరు నాగారం మండల కేంద్రంలోని మసీద్ నందు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమం లో మంత్రి ధనసరి అనసూయ సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మా ప్రభుత్వం అన్ని మతాలకి సమాన ప్రాధాన్యతనిస్తూ అన్ని మతాల ప్రజలు సంతోషంగా, ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటూ పవిత్ర రంజాన్ మాసం ప్రార్థన లో పాల్గొనటం చాలా సంతోషంగా ఉందని అల్లా దీవెనలతో మీ జీవితాలు ఉన్నత స్థాయి కి ఎదగాలని కోరుకుంటున్నాని తెలిపారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం మిత్రులతో కలిసి మసీదులో ప్రార్థనలు చేయటం చాలా ఆనందంగా ఉందని, ఎన్నో ఏళ్లుగా నా గెలుపు లో కుటుంబ సభ్యులుగా వెన్ను వెంటున్న ప్రతి ఒక్కరికి తోడుగా ఉంటానని అన్నారు. జిల్లాలో ఉపవాసం ఉంటున్న ముస్లిం మిత్రులందరికీ ముందుగా పవిత్ర రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు. ఇఫ్తార్ విందులో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. రాహుల్ గాంధీ నేతృత్వంలో దేశంలో అన్ని కులాలు, అన్ని మతాలు అన్నదమ్ముళ్ల కలిసి ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, సంబంధిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.







## ఈద్గా వద్ద ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే

మహబూబ్ నగర్ ప్రతినిధి సాక్ష్యం మార్చి 29: రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని మహబూబ్ నగర్ పట్టణం లోని ఈద్గా వద్ద ఏర్పాట్లను ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. రంజాన్ పండుగ సందర్భంగా నిర్వహించుకునే ప్రత్యేక ప్రార్థనలకు ఎలాంటి ఆటంకం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ట్రాఫిక్ సమస్య



లేకుండా చూడాలని, తాగునీటి సౌకర్యం, వైద్య సేవలు అందుబాటులో ఉంచాలని, చలువ పందిరి ఏర్పాటు చేయాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో ఘనంగా పవిత్ర రంజాన్ పండుగను జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, సిజె బెనహార్, నాయకులు సాదుల్లా, ఖాజా పాషా, రాషెద్ ఖాన్, ఇబ్రహీం ఖాద్రి, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

**రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.**

ములుగు ప్రతినిధి మార్చి 29సాక్ష్యం న్యూస్ రాష్ట్రంలో మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం లో భాగంగా మహిళా సంఘాలకు ప్రోత్సాహకాలు అందిస్తూ అందుగా నిలబడుతుందని రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం ఏటూరునాగారం ఐటీడీఏ కార్యాలయ ఆవరణం లో ఇందిర మహిళా శక్తి క్యాంటీన్ ను రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి



సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా, ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి క్యాంటీను మహిళా సంఘాల వారు ఏర్పాటు చేయడం కోసం రుణాలు మంజూరు చేసి ప్రారంభించడం జరిగిందని, ప్రతి ఒక్క మహిళ వచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకోవాలని మన ప్రాంతంలో ఎలాంటి బిజినెస్ పెడితే అందరికీ ఉపయోగపడుతుందో ఆలాంటి వాటిని ఎంచుకోవాలని సూచించారు. రాష్ట్రంలో పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు పోతున్నదని, ప్రభుత్వ కల్పిస్తున్న అవకాశాలను మహిళలు సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, తహసిల్దార్, ఎం పి డి ఓ, ఐ టి డి ఏ అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## పండుగ వస్తె పరేషానే..

**- షాపింగ్ మాల్ ల వల్ల గడియారం చౌరస్తా లో ట్రాఫిక్ అంతరాయం**

**- ప్రత్యామ్నాయ మార్గాలు చూడటం లో విఫలమవుతున్న నాయకులు అధికారులు**

**- రోడ్ల విస్తరణ చేయపోవడమే ప్రధాన కారణమంటున్న ప్రజలు**

మహబూబ్ నగర్ ప్రతినిధి, సాక్ష్యం 29: మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ట్రాఫిక్ వల్ల పండుగ వస్తె చాలు పరేషాన్ అన్నట్లు ఉంది. ఒక పండుగ వస్తేనే ఇరుకు రోడ్ల తో ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయంటే, ఉగాది రంజాన్ పండుగలు కలిసి వచ్చాయి.





పట్టణ నడిబొడ్డున గల ప్రధాన కూడలి అయిన గడియారం చౌరస్తాలో షాపింగ్ మాల్స్, కూరగాయల మార్కెట్.. లు ఒక వైపు రోడ్ల కు ఇరువైపుల కూరగాయల వ్యాపారస్తులు కూర్చోవడం తో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. కోయిల కొండ, హన్వాడ తాండూరు వెళ్లే బస్సులు వెళ్లే మార్గం ట్రాఫిక్ తో పరేషాన్ అయ్యారు. షాపింగ్ చేసుకొని తిరిగి రావాలంటే కనీసం 3.. 4 గంటలు అవుతున్నది. మహబూబ్ నగర్ మున్సిపాలిటి కార్పొరేషన్ గా మారింది అయినా ను నాయకులు , అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒక వైపు ముడా అర్బన్ డెవలప్మెంట్ అదారిటి అంటున్న నాయకులకు ముందుచూపు లేకపోవడం పలువురు పెదవి విరుస్తున్నారు. మున్సిపల్ కార్పొరేషన్ గా మారిన వాటికి అనుగుణంగా రోడ్లు కూడల్లు అభివృద్ధి చేయకపోవడం తో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రజలు వాపోతున్నారు.

# దివ్యాంగుల ఆత్మగౌరవమే ప్రజా ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం

### రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క

ములుగు ప్రతినిధి మార్చి 29(సాక్ష్యం న్యూస్ ): దివ్యాంగుల ఆత్మగౌరవమే ప్రజా ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం అని, దివ్యాంగులలో ఆత్మ విశ్వాసాన్ని నింపేందుకే ఈ సహాయ ఉపకరణాల పంపిణీ చేస్తున్నట్లు రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ పంపిణీ చేయడం జరుగుతుందని, వారిని ఆత్మగౌరవంతో జీవించేలా చేయడమే ప్రజా ప్రభుత్వ ప్రథమ లక్ష్యం అని, అందులో భాగంగానే మన ములుగు జిల్లాలోని దివ్యాంగులకు గతం లో 4 చోట్ల ప్రత్యేకమైన శిబిరాలను నిర్వహించి దరఖాస్తులను స్వీకరించి అందులో నుండి అర్హులను ఎంపిక చేయడం జరిగిందని, ఈ అర్హులైన దివ్యాంగులకు అలింకో సంస్థ చేయడం జరిగిందని, వారికి వివిధ రకాలుగా ప్రోత్సాహకాలు, అందించడం జరుగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం వంటి వివిధ సంక్షేమ పథకాల్లో 5% రిజర్వేషన్ అలాగే ఉద్యోగాల్లో 4% రిజర్వేషన్ అందించే దిశగా ప్రభుత్వం అడుగేయడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం దివ్యా%శీ%గుల కోసం వారు చిరు వ్యాపారం చేసుకునేందుకు వీలుగా లోన్లు, ప్రత్యేకంగా వాహనాలను రూపొందించడం జరుగుతుందని త్వరలోనే ఆ కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. దివ్యా%శీ%గులు ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని రకాల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగులు కూడా సమాజం తో అన్ని విధాలా పోటీ పడాలని, వారు అన్నిరంగాల్లో స్వయం సమృద్ధి సాధించేలా సహకారం అందించడం జరుగుతుందని అన్నారు. గతం లో అవకాశం రాని దివ్యా%శీ%గుల కోసం భవిష్యత్తులో ఈ శిబిరాలను జిల్లా వ్యాప్తంగా మండల కేంద్రాలలో నిర్వహించి వారికి కూడా సహాయ ఉపకరణాలు అందించడం జరుగుతుందని అన్నారు. దివ్యాంగులు ఈ సహాయ ఉపకరణాలను వినియోగించుకొని మరింత ధైర్యంతో వారిలోని వైకల్యాన్ని దాటి ముందడుగు వేయాలని సూచించారు. కార్యక్రమం లో ముందుగా సభాధ్యక్షత వహించినటువంటి జిల్లా సంక్షేమాధికారిణి మాట్లాడుతూ రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ప్రత్యేక చొరవతో దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు అందించే%శీ%దుకు గతంలో జిల్లాలో ములుగు, పస్రా, ఏటూరునాగారం, కన్నాయిగూడెం లలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించి దరఖాస్తులను తీసుకోవడం జరిగిందని అన్నారు. ఆ దరఖాస్తుదారుల నుండి అర్హులైన 467 మంది లబ్ధిదారులను గుర్తించి వారికి 63 లక్షల రూపాయలతో 857 పరికరాలను మంజూరీ చేయడం జరిగిందని తెలిపారు. జనవరిలో ములుగులో కార్యక్రమం నిర్వహించి పరిసర ప్రాంతాల లబ్ధిదారులకు సహాయ ఉపకరణాలు అందించడం జరిగిందని, కాగా ఈ రోజు మూడు చక్రాల స్కూటర్లు, వివిధ రకాల చేతికర్రలు మొదలగునవి, అలింకో సంస్థ – హైదరాబాద్ వారి సహకారం తో "సామాజిక అధికారితా శివిర్" లో భాగంగా అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మంత్రి అర్హులైన దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు అందచేశారు. అనంతరం మంత్రి, కలెక్టర్ దివ్యాంగులతో కలిసి భోజనం చేశారు.





సీతక్క తెలిపారు. శనివారం ఏటూరునాగారం మండల కేంద్రం లోని గిరిజన భవన్ లో జిల్లా సంక్షేమ అధికారిణి కూచన శిరీష అధ్యక్షతన దివ్యాంగులకు వివిధ రకాల సహాయ ఉపకరణాలు అందించే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ దివ్యాంగులలో ఆత్మ విశ్వాసాన్ని నింపేందుకే ఈ సహాయ ఉపకరణాల సహకారంతో సహాయ ఉపకరణాలను అందించడం జరుగుతుందని అన్నారు. ఈ సహాయ ఉపకరణాలను తీసుకున్న లబ్ధిదారులు పునరుత్తేజ%శీ%తో తమ జీవితాన్ని కొనసాగించాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. వైకల్యం అనేది ఏదో ఒక్క అవయవానికి మాత్రమే ఉంటుంది. కాబట్టి వైకల్యం ఉన్న అవయవాన్ని గురించి వేదనకు గురికాకుండా ఆరోగ్యంగా ఉన్న మిగతా అవయవాల తో ధైర్యంగా ముందుకు వెళ్ళే ప్రయత్నం చేయాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, అందులో భాగంగానే వారికి ప్రభుత్వ/ప్రైవేట్ ఉద్యోగ అవకాశాల కోసం ప్రత్యేకంగా ఒక వెబ్ సైట్ ను ఏర్పాటు ఏటూరునాగారం గిరిజన భవన్ లో గోవిందరావుపేట, ఎస్ ఎస్ తాడ్వాయి, ఏటూరునాగారం, మంగపేట, కన్నాయిగూడెం, వాజేడు, వెంకటాపురం, మండలాలకు చెందిన లబ్ధిదారులకు నేడు ఇక్కడ సహాయ ఉపకరణాలను అందించడం కోసం ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ శిబిరం లో 297 మంది లబ్ధిదారులకు గాను సుమారు 40 లక్షల రూపాయల విలువచేసే 525 ఉపకరణాలను అందించడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా పైన తెలిపిన మండలాల నుండి అర్హులైన దివ్యా%శీ%గులకు రెట్రో ఫిట్టెడ్ ట్రై సైకిళ్ళు, చేతితో నడిపే ట్రై సైకిళ్ళు, వీల్ చైర్స్, వినికిడి యంత్రాలు, ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఏటూరునాగారం ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ, ఆర్ డి ఓ వెంకటేష్, ఏటూరునాగారం ప్రాజెక్టు సిడిపిఓ ప్రేమలత, దివ్యాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర, జిల్లా %ఆ% మండల స్థాయి నాయకులు పూజారి మాణిక్యం, భాస్కర్, వివిధ సెక్టార్ సూపర్వైజర్లు, కార్యాలయ సీనియర్ %ఆ% జూనియర్ అసిస్టెంట్లు, దివ్యాంగుల శాఖ సీనియర్ అసిస్టెంట్ నాగేంద్ర, గణేష్, రమాదేవి, వివిధ అనుబంధ విభాగాలైన, సఖి ల అన్న సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, అలింకో సంస్థ ప్రతినిధులు సాయి, లబ్దిదారులైన దివ్యాంగులు, తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీల సంక్షేమ కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

### ఇఫ్తార్ విందులో రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :



మైనార్టీల సంక్షేమ కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మాత్యులు కొండ సురేఖ అన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో వరంగల్ ఎల్ బి నగర్ లోని ఏ1 ఫంక్షన్ హాల్ లో శనివారం ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో మంత్రితో పాటు మాజీ ఎం ఎల్ సి కొండ మురళీధర్ రావు, నగర మేయర్ గుండు సుధారాణి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ ఖుస్రో పాషా తదితరులు పాల్గొన్నారు. శనివారం సాయంత్రం ముస్లింలతో కలిసి మంత్రి కొండ సురేఖ ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ముందుగా ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ముస్లింలకు పండ్లు తినిపించి ఉపవాస దీక్షలను విరమింపజేశారు. అనంతరం మంత్రి కొండ సురేఖ ముస్లిం సోదరులకు ముందస్తు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముస్లిం సోదరులను అన్ని రంగాల్లో రాణించడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించారని , ముఖ్యంగా పలు రంగంలో ప్రతిభ చాటిన యువతి యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ముస్లిం మహిళలు అన్ని రంగాల్లో రాణించడానికి ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకుని రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందని ప్రభుత్వం కలిపిస్తున్న అవకాశాలను అన్ని వర్గాల ముస్లింలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముస్లింలకు రంజాన్ పండుగ ఎంతో పవిత్రమైనదని, నెలరోజులపాటు ఉపవాస దీక్షలు చేయడం చెప్పుకోదగ్గ విషయమని కొనియాడారు.మాజీ ఎం ఎల్ సి కొండ మురళీధర్ రావు, నగర మేయర్ గుండు సుధారాణి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ ఖుస్రో పాషా ప్రసంగించిన ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఫుర్ ఖాన్, కావేటి కవిత, సునీల్ జోషి, పోతుల పద్మ, మరిపెల్ల రవి, చింతకుల అనిల్, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి రమేష్, డి పి ఆర్ ఓ ఆయూబ్ అలీ ముస్లిం మత పెద్దలు, ప్రజా ప్రతినిధులు, ముస్లిం పురుషులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా సేవలందించి డాక్టర్ మురళీధర్ పదవి విరమణ

మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి మార్చి.29 సాక్ష్యం న్యూస్: వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదని పేదలకు నిస్వార్థమైన సేవలందించినప్పుడే వైద్యులు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్, డుంగర్తి ఎమ్మెల్యే మండలి శామ్యూల్ అన్నారు. శనివారం మహబూబాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా సేవలందించి పదవి విరమణ చేస్తున్న సన్మానోత్సవానికి ముఖ్య అతిథులుగా




విచ్చేసి మహబూబాబాద్ జిల్లాలోని ఒక నిరుపేద కుటుంబంలో పుట్టి డాక్టర్ మురళీధర్ అంచెలంచెలుగా ఎదిగి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గా సేవలు అందించడం ఎంతో అభినందనీయమని అన్నారు. మరొక ఆత్మీయ అతిథి రాష్ట్ర ఆరోగ్య సంచాలకులు డాక్టర్ రవీంద్ర నాయక్ గారు , పదవి విరమణ మహోత్సవానికి వచ్చి ఘనంగా సన్మానించి మాట్లాడుతూ, మానవసేవయే మాధవ సేవ అని పేర్కొంటూ మురళీధర్ చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పూర్వము ఈ జిల్లాలో వైద్యాధికారులుగా పని చేసిన డాక్టర్ హరీష్ రాజ్, డాక్టర్ శ్రీరామ్, డాక్టర్ అంబరీష్, డాక్టర్ కళావతి భాయ్, ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ బిందు శ్రీ, డాక్టర్ సారంగం, డాక్టర్ నాగేశ్వర రావు డాక్టర్ లక్ష్మీనారాయణ డాక్టర్ సుధీర్ రెడ్డి , మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు, డిప్యూటీ డెమో ప్రసాద్, కేవీ రాజు, పురుషోత్తం, శారద, గీతా హెల్త్ ఎడ్యుకేటర్లు, శ్రీనివాస్ సబ్ యూనిట్ ఆఫీసర్, రామకృష్ణ సబ్ యూనిట్ ఆఫీసర్ ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం ఘాట్ రోడ్డులో ఘోర రోడ్డు ప్రమాదం

### ఇన్నోవాను ఢీకొన్న ఆర్టీసి బస్సు

### ప్రమాదంలో మహారాష్ట్ర ఐపిఎస్ అధికారి మృతి

నాగర్ కర్నూల్,మార్చి29(సాక్ష్యం): నల్లమల్లలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది.అమ్రాబాద్ మండలంలోని పగవరపల్లి-దోమలపెంట మధ్య రోడ్డు ప్రమాదం జరిగింది. ఇన్నోవా కారు, బస్సు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో మహారాష్ట్రకు చెందిన ఇద్దరు వ్యక్తులు మృతిచెందారు. వారిలో ఒకరు మహారాష్ట్రకు





చెందిన సీనియర్ ఐపీఎస్ అధికారిగా గుర్తించారు. సీనియర్ ఐపీఎస్ అధికారి, డీసీపీ సుధాకర్ పాఠారే మరో వ్యక్తితో కలిసి శ్రీశైలం వెళ్తుండగా ఈ రోడ్డు ప్రమాదం జరిగింది. మరో వ్యక్తి సుధాకర్ పాఠారే తోడల్లుడు భగవత్ ఖోడాకేగా గుర్తించినట్లు- పోలీసులు తెలిపారు. డీసీపీ సుధాకర్ పాఠారే మహారాష్ట్ర పోలీస్ శాఖలో వివిధ హోదాల్లో పనిచేశారు. ఈయన 2011 బ్యాచ్ కు చెందిన మహారాష్ట్ర క్యాడర్ ఐపీఎస్ అధికారి అని తెలుస్తోంది. ట్రైనింగ్ కోసమని హైదరాబాద్ వచ్చిన సీనియర్ ఐపీఎస్ ఆఫీసర్.. శ్రీశైలం వెళుతుండగా ఘోర ప్రమాదం జరిగింది. నాగర్ కర్నూల్ జిల్లాలో శ్రీశైలం వెళ్లే దారిలో ఘాట్ రోడ్డుపై జరిగిన ప్రమాదంలో డీసీపీతో పాటు- మరో మరో వ్యక్తి చనిపోయిన ఘటన తీవ్ర విషాదానికి గురిచేసింది. త్వరలో డీజీపీగా ప్రమోషన్ పొందే ముందు చనిపోవడం కుటుంబ సభ్యులను, డిపార్ట్మెంట్ ను విషాదంలో ముంచేసింది. మహారాష్ట్ర క్యాడర్ కు చెందిన ఐపీఎస్ ఆఫీసర్ సుధాకర్ పఠారే మిడ్ ట్రైనింగ్ కోసం హైదరాబాద్ వచ్చారు. శ్రీశైలం సందర్శించేందుకు బంధువుతో కలిసి ఇన్నోవాలో వెళ్తున్న క్రమంలో సడెన్ యాక్సిడెంట్ జరిగింది. నల్లమల్ల మార్గంలో దోమలపెంట సమీపంలో ఘాట్ రోడ్డు వద్ద జరిగిన ఈ ప్రమాదంలో ఇద్దరూ మరణించారు. ఆర్టీసీ బస్, ఇన్నోవా ఎదురెదురుగా ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. సుధాకర్ పఠారే.. ముంబైలో విధులు నిర్వర్తిస్తున్నారు. వరుసకు సోదరుడైన భగవత్ కొడాకేతో కలిసి శనివారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో శ్రీశైలం దర్శనం కోసం వెళ్తూ ప్రమాదానికి గురయ్యారు. ప్రమాదం జరిగిన వెంటనే కల్వకుర్తి ఆస్పత్రికి తీసుకొచ్చారు. అప్పటికే చనిపోయినట్లు నిర్ధారించారు డాక్టర్లు. డీసీపీ తలకు తీవ్ర గాయాలు కావడంతో అంతర్గతంగా రక్తస్రావం అయ్యింది, మరో వ్యక్తికి కాలు విరగడంతో పాటు- బాడీలో పెద్ద గాయాలు కావడంతో ఇద్దరూ చనిపోయినట్లు- డాక్టర్లు చెప్పారు. పోస్ట్ మార్టం జరుగుతుంది, ఈ ఘటనకు సంబంధించి దర్యాప్తు చేస్తున్నట్లు- నాగర్ కర్నూల్ ఎస్పీ వైభవ్ గైక్వాడ్ తెలిపారు. ఇద్దరూ సీట్ బెల్ట్ పెట్టుకోలేదని చెప్పారు. డీసీపీ మరణవార్త తమను తీవ్రంగా కలచివేసిందని ముంబై పోలీసులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సుధాకర్ పఠారే సిన్సియర్ పోలీస్ ఆఫీసర్ అని.. ముంబై పోర్ట్ జోన్, నవీ ముంబై ప్రాంతాలలో ఆయన చేసిన సేవలు అనిర్వచనీయమని అన్నారు. డిపార్ట్ మెంట్ తరపున, సహ ఉద్యోగులుగా, స్నేహితులుగా ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటిస్తున్నట్లు- ఎక్స్ లో పోస్ట్ చేశారు.

## ఉగాది శుభాకాంక్షలు తెలిపిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) : వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలందరికీ వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య తెలుగు నూతన సంవత్సరాది శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.



ఆత్మీయ అనుబంధాన్ని గుర్తుచేసే పండుగ ఉగాది అన్నారు. ఉగాది పచ్చడిలాగా ప్రతి ఒక్కరి జీవితం షడ్రుచుల సంగమంగా మారాలని కోరారు. ప్రజల జీవితాల్లో వసంతాన్ని నింపే శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో ప్రజలు ప్రశాంతంగా, ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. సరికొత్త ఆశలు, నిండైన నవ్వులు ఆనందాలతో ఉగాది ఆహ్వానించాలన్నారు. ఈ కొత్త సంవత్సరంలో ప్రజలకు శుభం కలగాలని వారి ఆశలు, ఆశయాలు నెరవేరాలని ఆకాంక్షించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజల ఆకాంక్షల కనుగుణంగా పనిచేస్తుందని అన్నారు. రాష్ట్రంలోని పేద ప్రజలందరికీ మరిన్ని అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందుతాయని పేర్కొన్నారు. ప్రజలంతా కుటుంబ సభ్యులతో కలిసి ఉగాది పండుగను ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## ప్రతిఒక్కరూ ఆత్మరక్షణ విద్యను నేర్చుకోవాలి

### –హన్షి పరంజీత్ సింగ్

అమీర్ పేట: ప్రతిఒక్కరూ ఆత్మరక్షణ విద్యను నేర్చుకోవాలని వరల్డ్ కరాటే ఫౌండేషన్ రెఫరీ హన్షి పరంజీత్ సింగ్ అన్నారు. అమీర్ పేటలోని గురు గోబింద్ సింగ్ జీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో రెండు రోజుల పాటు జరిగిన ఫస్ట్ తెలంగాణ స్టేట్ కుబోడో శిక్షణ శిబిరానికి శనివారం ఆయన ముఖ్య ఆహ్వానితులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పరంజీత్ సింగ్





మాట్లాడుతూ ఇటీవలి కాలంలో నేరాలు పెరిగిపోయాయని అన్నారు. నేరస్తుల నుంచి తమను తాను రక్షించుకునేందుకు కనీస యుద్ధ మెలకువలు ప్రతిఒక్కరికి తెలిసి ఉండాలన్నారు. ముఖ్యంగా చిన్నారులు, మహిళలు యుద్ధ విద్యల్లో నైపుణ్యం సంపాదించాలని ఆకాంక్షించారు. రెండు రోజుల కరాటే శిక్షణను నిర్వహించి విద్యార్థిని, విద్యార్థులను కరాటేలో ప్రోత్సహిస్తున్నందుకు నిర్వాహకుడు షిహాన్ బాబురాజ్ ను ఆయన ప్రశంసించారు. అనంతరం బాబురాజ్ మాట్లాడుతూ కరాటే వంటి ఆత్మరక్షణ విద్యలను అభ్యసించడం ద్వారా దేహధారుడ్యంతో పాటు ఆరోగ్యం కూడా లభిస్తుందన్నారు. తమను తాము రక్షించుకోవడమే కాకుండా ఇతరులను రక్షించే సామర్థ్యం లభిస్తుందని వివరించారు. ప్రసంగం అనంతరం శిక్షణలో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాస్టర్లు డీఎల్ నారాయణ, మురళిధర్, సువర్ణ రాజు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు జాతి ఆత్మ గౌరవం కోసమే తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం

### తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం లో జడ రాములు యాదవ్

వేములపల్లి మార్చి 29 సాక్ష్యం స్టాఫ్ రిపోర్టర్:
తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వేములపల్లి మండల కేంద్రంలో టిడిపి నాయకులు మరియు కార్యకర్తల ఆధ్వర్యంలో కేకు కట్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వేములపల్లి సొసైటీ చైర్మన్ జడ రాములు యాదవ్‌మాట్లాడుతూ బడుగు, బలహీన అణగారిన వర్గాల వారి



కోసం ఎన్టీఆర్ పార్టీ ని స్థాపించారని, రాష్ట్రంలో సంక్షేమ పథకాలు టిడిపి అధికారంలోకి వచ్చాకే ప్రారంభం అయ్యాయని బీసీలు రాజకీయంగా ఎదగడానికి ఎన్టీఆర్ తొలి మెట్టు వేశారని అన్నారు.ఎన్టీఆర్ పాలనలో రూ.2కే కిలో బియ్యం, జనతా వస్త్రాలు, పేదలకు పక్కా ఇళ్లు, మహిళలకు ఆస్తిహక్కు, కరణాలు, మునసబు, పటేల్, పట్వారీ వ్యవస్థను రద్దు చేయడం వంటి సంక్షేమ పథకాలు, విప్లవాత్మక సంస్కరణలు ప్రవేశపెట్టారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు పింఛన్లను తొలిగా ప్రారంభించింది టీడీపీయే. ఎన్టీఆర్ హయాంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 20 శాతం, మహిళలకు 9 శాతం రిజర్వేషన్లు, విద్య, ఉద్యోగాల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనతా టీడీపీ సొంతం అని ఈ సందర్భంగా కొనియాడారు ఈ కార్యక్రమంలో మాదిరెడ్డి వెంకట్ రెడ్డి గుండెబోయిన మల్లయ్య,చిలకల నాగయ్య,గంగుల వెంకన్న,జడ శ్రీకాంత్, నక్క మల్లయ్య,జడ సాంబయ్య,నక్క మల్లయ్య,మన్నెం వెంకన్న ,పద్మ,రమణ, మల్లమ్మ, శంకర్,తదితరులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ

### మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ ఎమ్మెల్యే డా మురళి నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 29 సాక్ష్యం న్యూస్
మహబూబాబాద్ నియోజకవర్గ పట్టణ కేంద్రంలోని మజీద్ వద్ద ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ ,ఎమ్మెల్యే డా మురళి నాయక్ ,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెన్నరెడ్డి భరత్ చంద్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ ఒక పవిత్రమైన పండుగ అని,మానవ సేవ చేయాలన్న సందేశాన్ని మానవాళికి అందించే పండుగ అని తెలిపారు. రంజాన్ మాసంలో ఆచరించే ప్రార్థనలు, ఉపవాసం క్రమశిక్షణను ఆధ్యాత్మికతను పెంపొందిస్తుందని ఈద్–ఉల్–ఫితర్ సందర్భంగా ముస్లింలు తమ పవిత్ర ప్రార్థనలతో అల్లా దీవెనలు పొందాలని అల్లాను కోరారు.మైనారిటీ సంక్షేమం కు రూ. 3,591 కోట్లు బడ్జెట్ ఇచ్చిన ఘనత ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు.ఉగాది మరియు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ముస్లిం సోదరులు వారికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు,ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# ఎల్ఆర్ఎస్ దరఖాస్తులకు వెసులుబాటు

### 31న పనిచేయనున్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు

హైదరాబాద్,మార్చి29(సాక్ష్యం):
తెలంగాణలో మార్చి 31న రంజాన్ సెలవుగా ప్రకటించినప్పటికీ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు పనిచేస్తాయని రాష్ట్ర ప్రభుత్వం అవుట్ల క్రమబద్ధీకరణ పథకం ఎల్ఆర్ఎస్ అమల్లో భాగంగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గత నాలుగేళ్లుగా పెండింగులో ఉన్న ప్లాట్లకు రిజిస్ట్రేషన్ చేసుకునే వీలు 31న బ్యాంకులు కూడా పనిచేయనున్న నేపథ్యంలో ఆ రోజు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు పనిచేస్తాయని ప్రభుత్వం వెల్లడించింది. ఎల్ఆర్ఎస్ కోసం




తెలిపింది. ఎల్ఆర్ఎస్‌ను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులోనే నేరుగా క్రమబద్ధీకరణ ఫీజును చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని సూచించింది. మార్చి 31లోగా ఫీజు చెల్లించిన వారికి ఈ రాయితీ వర్తిస్తుందని వెల్లడించింది.ఈ మేరకు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. లే కల్పించింది. ఎల్ఆర్ఎస్ ఫీజులోనూ 25శాతం రాయితీ ఇవ్వనుంది. ఈ నెల30, 31 ఉగాది, రంజాన్ సెలవు దినాలు కావడంతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు పనిచేసేందుకు అవకాశం లేకుండా పోయింది. దీంతో ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లింపునకు 31న కూడా అవకాశం కల్పించాలని ప్రజల నుంచి విజ్ఞప్తులు రావడంతో ప్రభుత్వం స్పందించింది. 25,67,107 మంది దరఖాస్తు చేసుకోగా.. మార్చి 28 వరకు 3,25,538 మంది ఫీజు చెల్లించినట్లు పురపాలక పేర్కొంది. ఈ క్రమంలోనే తాజాగా మరో 20,00,493 మందికి ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించాలని పురపాలక శాఖ లేఖలు రాసింది. దీంతో 31న రిజిస్ట్రార్ కార్యాలయాలు పనిచేస్తాయని ప్రభుత్వం పేర్కొంది.

# టిడిపి ఆవిర్భావం రోజు చంద్రబాబు ఎక్కడ

### కాంగ్రెస్‌లో ఉంటూ..మామ ఎన్టీఆర్‌పై పోటీ చేస్తానన్నారు మాజీమంత్రి అంబటి రాంబాబు సెటైర్లు

గుంటూరు,మార్చి 29(సాక్ష్యం):
టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవాలను పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్న వేళ మాజీమంత్రి అంబటి రాంబాబు చంద్రబాబుపై సంచలన వ్యాఖ్యలు చేశారు. నిజమైన తెలుదేశం కార్యకర్తలకు, అభిమానులకు శుభాకాంక్షలు అని తెలిపారు. టీడీపీ తెలుగు ప్రజలకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తేవటానికి పుట్టిన పార్టీ అని చెప్పారు.. ఆయన చెప్పిన చరిత్ర మామూలు చరిత్ర కాదు..
టీడీపీ ఆవిర్భవించిన రోజు చంద్రబాబు కాంగ్రెస్ జెండా మోస్తున్నారు.. ఇందిరాగాంధీ ఆజ్ఞాపిస్తే ఆయన మామ చంద్రబాబు మీదే పోటీ చేస్తా అన్నాడు.. ఎన్టీఆర్ పెట్టిన టీడీపీ జెండా పక్కన భారతదేశంలో ఉన్న అన్నీ పార్టీల జెండాలు పెట్టారు.. అధికారంలో లేనప్పుడు సూపర్ సిక్స్ అన్నారు.. వచ్చాక చేయలేమంటున్నారు.. చంద్రబాబు ఊసరవెల్లి రాజకీయాలకు పెట్టింది పేరు.. చంద్రబాబు జైల్లో ఉన్నప్పుడు వణికిపోయిన లోకేష్.. నాలుగుసార్లు ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు తాను చేసిన గుర్తుంచుకునే పని చెప్పగలరా.. వైఎస్ఆర్ మీ కన్నా తక్కువకాలం చేసినా ఆయన పేరు చెబితే అనేక కార్యక్రమాలు గుర్తుకు వస్తాయి.. చంద్రబాబు పేరు చెబితే వెన్నుపోటు తప్ప ఏమీ గుర్తు రాదు.. ఈ పార్టీ కాదు ఇంకొక పార్టీ వీటిని తోసేస్తాడు.. రెండెకరాల చంద్రబాబు రెండువేల కోట్లకు పడగలెత్తాడు.. చంద్రబాబు కుమారుడు కాబట్టే లోకేష్ మంత్రి అయ్యాడు.. కాంట్రాక్టర్ల కోసం చంద్రబాబు పోలవరాన్ని తాకట్టు పెట్టారు.. సంపద సృష్టిస్తానని చెప్పిన చంద్రబాబు ఇప్పుడు పీ4 అంటున్నారు.. అమరావతిని



కూడా పరిపూర్ణం చేసే శక్తి చంద్రబాబుకు లేదు.. ప్రభుత్వం వచ్చి ఏడాదైనా ఇంకా మా ప్రభుత్వం మీదే నిందలు వేస్తారు.. దోచుకోవటం.. దాచుకోవటం తప్ప చంద్రబాబుకు ఏమీ తెలియదు.. ఓటుకు నోటులో టక్కున దొరికిపోయిన చంద్రబాబు.. ఏపీలో ఎన్నికలకు ఇంత ఖర్చు అవుతుంది అంటే అది చంద్రబాబు పుణ్యమే.. ఎక్కడి వెళ్ళినా రెడ్ బుక్ చర్చ జరుగుతుంది అని వ్యంగ్యం చేస్తున్న లోకేష్.. స్కిల్ స్కాం కేసులో చంద్రబాబు జైలుకు వెళ్లిన సమయంలో మీరు ఎన్ని పాట్లు పడ్డారు.. ఎన్నో ఆరోపణలు చేసి వణికిపోయారు.. అంత అహం పనికి రాదు రాజా.. అందరి బుక్ లో నీ పేరే రాస్తున్నారు పసి రాజా.. టీడీపీకి పని చేసిన మాకు పనులు చేయాలని మీ చుట్టూ తిరుగుతున్నారు.. కోర్టులు ఏ విధంగా స్పందిస్తున్నారో చూడాలి.. మీ రెడ్ బుక్ రాజ్యాంగం చూసి భయపడే వాళ్ళు లేరు.. టీ–డీపీని కబ్జా చేసి మాట్లాడుతున్నారు.. అవకాశవాద రాజకీయాలతో నడుస్తున్న పచ్చ పార్టీ.. సింగిల్ గా వస్తే మీరు ఏమీ చేయలేరు అని' అంబటి రాంబాబు వెల్లడించారు.

# జగన్ అప్పులతో రాష్ట్రానికి శాపం

### పథకాల అమలుకు ఆర్థిక భారం అయినా సూపర్ సిక్స్ పథకాల అమలు బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి

కడప,మార్చి29(సాక్ష్యం):
ఏపీలో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని జమ్మలమడుగు బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి ఉద్ఘాటించారు. జగన్ చేసిన అప్పుల దరిద్రమే ఈ పథకాల అమలుకు ఆలస్యం అవుతుందని చెప్పారు. ఎన్నో సంక్షేమ పథకాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తుందని ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిపై ఆదినారాయణ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. వైనాట్ 175 అని 11స్థానాలకు దిగజారిపోయారని.. మళ్లీ పోటీచేస్తే ఆ ఉన్న 11సీట్లు కూడా వైసీపీకి రావని విమర్శలు చేశారు. భవిష్యత్ ఎన్నికల్లో అవినాష్‌ను ఎంపీగా, జగన్‌ను ఎమ్మెల్యేగా ఓడిస్తానని అన్నారు. జగన్‌కు స్కీంలు తెలియవు.. స్కాంలు మాత్రమే తెలుసునని ఆరోపించారు. జగన్, అవినాష్‌లు లోపలకు పోయే –టైమ్ ఆసన్నమైందని ఆదినారాయణ రెడ్డి హెచ్చరించారు. జగనన్నను చూసి అధికారులు పరిగెత్తారని అవినాష్ చెప్పడం విడ్డురంగా ఉంది. ఉన్నది లేనట్లు– లేనిది ఉన్నట్లు– చెప్పడంలో వాళ్లు దిట్టలు.. మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో సీబీఐ విచారణ జరిగింది.. జగన్, అవినాష్‌లకు అంతా తెలుసు. అవినాష్ రెడ్డికి వివేకా కేసులో ప్రమేయం లేదా. పాడా నిధులు రూ.800 కోట్లు– వాడుకున్నారు. చిత్రావతి నీళ్లు పులివెందులకే చేరలేదు. అయిదు రోజుల క్రితం జగన్‌పై నేను చేసిన వాఖ్యలపై ఎంపీ అవినాష్ స్పందించారు. నన్ను బాగా గమనిస్తున్నారు. వాళ్ల కుటు–ంబ



సభ్యులు చనిపోతారని మాకేమైనా ముందే తెలుసా. వచ్చిన ప్రతిసారి రెండేళ్లలో మళ్లీ అధికారంలోకి వస్తానని అంటు–న్నావ్..నువ్వు కేసుల్లో ఇరుక్కున్నావు. వివేకా హత్య మీకు తెలిసి జరిగింది కాదా..మీరు మీరు కొట్లాడుకొని మామిడి పడి చచ్చారు ఎందుకు.. అయిదు రోజులు నేను కనపడటం లేదని.. క్లబ్‌లో ఉంటాడని వారు ఆరోపించారు. రూ.800 కోట్ల పాడా నిధులు వాడుకుని బిల్లులు చెల్లించలేదు. కడపకు నువ్వు ఏమి చేశావ్... కడపకు జేఎస్‌డబ్ల్యూ ఆధ్వర్యంలో స్టీల్ ఫ్యాక్టరీ రాబోతుంది. 30ఏళ్లు నువ్వు వచ్చేది లేదు.. సచ్చేది లేదు. మీరిందరూ ఇంట్లో లెక్క ఒక్క పైసా బయటకు తీయరు.. సాయం చేయరు. ఆ పథకాలు అవినాష్ రెడ్డికి ఏమైనా తెలుసా..గత జగన్ ప్రభుత్వంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఇవ్వలేదు. ఇప్పుడు అమలు చేస్తున్నాం. ముందు వివేకా హత్య కేసులో మీరు ముద్దాయిలు కాదని తేల్చండి' అని ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి సవాల్ విసిరారు.

## రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ మంత్రి పదవి ఇవ్వాలి మరిపెడ మున్సిపాలిటీ ప్రజలకు ఉగాది రంజాన్ శుభాకాంక్షలు జిల్లా నాయకులు గంధసిరి అంబరీష

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 29 సాక్ష్యం న్యూస్
మహబూబాబాద్ జిల్లా మరిపెడమున్సిపాలిటీ ప్రజలకు ఉగాది /రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో జిల్లా నాయకులు గంధసిరి అంబరీష మాట్లాడుతూడోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ మంత్రి పదవి ఇవ్వాలని అన్నారు. మరిపెడ మున్సిపాలిటీ ప్రజలురాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి. జిల్లా నాయకులు గంధసిరి అంబరీష అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యువత కోసం 6 వేల



కోట్లతో రాజీవ్ యువ వికాసం పథకం ప్రారంభించింది. రాష్ట్రంలోని అర్హులైన యువకులకు ప్రభుత్వం50000 రూపాయలు నాలుగు లక్షల వరకు ఆర్థిక సాయం చేయనున్నది. ఎస్సీ. ఎస్టీ. బీసీ. మైనారిటీ వర్గాలకు చెందిన యువత ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. ఏప్రిల్ 5వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవచ్చు. రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల కులాలకు చెందిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు తద్వారా ఆర్థిక పురోగతి పెంపొందించాలని లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాజీవ్ యువ వికాస పథకం ప్రకటించింది. జిల్లాలో అర్హులైన ప్రతివారు ప్రతి ఒక్కరూ అప్లై చేసుకోగలరు. స్వయం ఉపాధి పథకాల కోసం ఎదురుచూస్తున్న వారికి ఇది నిజంగా శుభవార్త. ప్రభుత్వం సబ్సిడీ వాటాను పెంచడంతో చాలామందికి ఆర్థికంగా సహాయం అందుతుంది. ఈ పథకం ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. కావున ప్రతి ఒక్కరూ పథకాన్ని ఉపయోగించుకోవాలని గంధసిరి అంబరీష అన్నారు.

## వడ్డీ రాయితీ గడువు పొడిగించాలి

### వరుసగా రెండ్రోజులు పండగలతో ఇబ్బందులు ఇప్పటికే వేయికోట్లకు పైగా పన్ను వసూళ్లు

హైదరాబాద్,మార్చి29(సాక్ష్యం):
రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో ఆస్తి పన్నుపై 'వన్ –టైమ్ సెటిల్‌మెంట్'కు మరో రెండు రోజులే గడువు ఉంది. ఇప్పటికే వేయికోట్ల మేర పన్నులు వసూలైనట్లు పురపాలక శాఖ తెలిపింది. ఆదివారం ఉగాది, సోమవారం రంజాన్ కారణంగా ప్రజలు పండగ బిజీలో ఉన్నారని, మరో వారం రోజుల పాటు పొడిగించాలని పలువురు కోరుతున్నారు. గడువును ఏప్రిల్ మొదటి వారం వరకు పొడిగించాలని పలుచోట్ల వినతులు అందిస్తున్నారు. తమకు కలిసిన నేతల ముందు వివరిస్తున్నారు. ఈ నెల 31 వరకు పన్ను బకాయిలు చెల్లిస్తే 90శాతం వడ్డీ రాయితీ ఇస్తూ తెలంగాణ ప్రభుత్వం అవకాశం కల్పించింది. జీహెచ్ఎంసీ తరహాలో ఆస్తి పన్నుపై వడ్డీలో 90శాతం రాయితీ ఇవ్వాలని పురపాలక శాఖ నిర్ణయించింది. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవడంతో ఆస్తిపన్ను వసూళ్లు రూ.వెయ్యి కోట్లు దాటిందని రాష్ట్ర పురపాలక శాఖ తెలిపింది. రాష్ట్రంలోని కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో కలిపి ఇప్పటివరకు రూ.1010 కోట్ల మేర ఆస్తిపన్ను వసూలైనట్లు అధికారికంగా వెల్లడించింది. మార్చి 31 నాటికి ఆస్తిపన్ను బకాయిలపై 10 శాతం వడ్డీ చెల్లించిన వారికి ఓటీఎస్ వర్తిస్తుందని పురపాలకశాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ నేపథ్యంలో మార్చి 30, 31న సెలవులైనప్పటికీ ప్రజలు ఆస్తి పన్ను చెల్లించవచ్చని తెలిపింది. రెండు రోజుల్లో ఆస్తిపన్ను చెల్లించి వడ్డీపై 90శాతం రాయితీ సద్వినియోగం చేసుకోవాలని పురపాలక శాఖ సూచించింది. ఈ రెండు రోజులు చెల్లింపులను తీసుకుంటామని అన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అధికారులు కోరారు.

## మంచు విష్ణు కన్నప్ప విడుదల వాయిదా

హైదరాబాద్,మార్చి29(సాక్ష్యం): మంచు విష్ణు హీరోగా రూపొందుతున్న మైథలాజికల్ చిత్రం 'కన్నప్ప'. అయితే ఈ సినిమా ఏప్రిల్ 25వ తేదీన విడుదల కావాల్సింది. కానీ, విఎఫ్ఎక్స్ పనులు ఇంకా మెరుగ్గా రావడం కోసం ఈ సినిమా విడుదలను వాయిదా వేస్తున్నట్లు– విష్ణు స్వయంగా ప్రకటించారు. ఈ విషయాన్ని ఆయన ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. ఈ సినిమా ద్వారా అత్యున్నత ప్రమాణాలు కలిగిన సినిమాటిక్ అనుభూతిని కలిగించాలి.. అందుకు కొన్ని వారాల సమయం కావాలి. విఎఫ్ఎక్స్ పనులు ఇంకా పూర్తి కాలేదు. ఈ సినిమా కోసం మీరంతా ఎదురుచూస్తున్నారని తెలుసు కానీ, ఆలస్యం అవుతున్నందుకు విచారిస్తున్నాం. కన్నప్ప శివుడికి ఎంత గొప్ప భక్తుడో అందరికి తెలుసు.. అలాంటి భక్తుడి కథను అద్భుతంగా మీ ముందు తీసుకురావాలని అనుకుంటు–న్నాం. కొత్త విడుదల తేదీతో మీ ముందుకు వస్తాం' అంటూ మంచు విష్ణు పోస్ట్ చేశారు. కాగా, ఈ సినిమాలో ప్రభాస్, అక్షయ్ కుమార్, మోహన్‌బాబు, మోహన్‌లాల్, శరత్ కుమార్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఎవిఎ ఎంటర్–టైన్‌మెంట్, 24 ఫ్రేమ్ ఫ్యాక్టరీ బ్యానర్లపై మోహన్ బాబు ఈ సినిమాని నిర్మిస్తున్నారు. మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేశ్ కుమార్ సింగ్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు.

## భూకంపంతో అనూహ్య ఘటన

### వీధిలోని పార్క్ వద్ద గర్భిణికి డెలివరీ

న్యూఢిల్లీ,మార్చి29(సాక్ష్యం): మయన్మార్, థాయ్‌లాండ్ దేశాలను శుక్రవారం రెండు అత్యంత శక్తిమంతమైన భూకంపాలు కుదిపేసిన విషయం తెలిసిందే. ఈ ప్రకృతి విపత్తులో వెయ్యి మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. వేల సంఖ్యలో గాయపడ్డారు. అయితే, ప్రకంపనల సమయంలో చోట చేసుకున్న కొన్ని అనూహ్య ఘటనలు ఆలస్యంగా వెలుగులోకి వస్తున్నాయి. పురిటినొప్పులతో బాధపడుతున్న ఓ మహిళకు వైద్యులు వీధుల్లోనే డెలివరీ చేసిన ఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది.ఈ ఘటన థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్ లో చోటు చేసుకుంది. భూ ప్రకంపనల నేపథ్యంలో బీఎన్‌హెచ్, కింగ్ చులాలాంగ్‌కార్న్ మెమోరియల్ ఆస్పత్రుల్లోని రోగులను వైద్యులు దగ్గర్లోని పార్కుకి తరలించారు. రోగులకు అక్కడే వైద్య సదుపాయాలు అందిస్తున్నారు. ఈక్రమంలో ఓ మహిళకు పురిటి నొప్పులు వచ్చాయి. దాంతో ఆమెను స్ట్రెచర్‌పై ఉంచి పార్క్ వద్ద డెలివరీ చేశారు. ఇందుకు సంబంధించిన వీడియో ఒకటి ప్రస్తుతం వైరల్ అవుతోంది.

## అర్ధరాత్రి వరకు మెట్రో సర్వీసులు

హైదరాబాద్,మార్చి29(సాక్ష్యం): మెట్రో రైలు ప్రయాణ వేళలు మారాయి. రాత్రి11.45గంటల వరకు రైళ్లు నడపాలని నిర్ణయించారు. ఈ మేరకు ప్రయాణికులకు మెట్రో ఎండీ ఎన్‌వీఎస్ రెడ్డి శుభవార్త అందించారు. ఇప్పటివరకూ మెట్రో నడిచే సమయాన్ని పొడిగిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ప్రస్తుతం ఆఖరి రైలు రాత్రి 11 గంటల వరకే అందుబాటులో ఉంటుందనే విషయం తెలిసిందే. ఇప్పుడు ఈ సమయాన్ని రాత్రి 11.45 గంటల వరకూ పొడిగిస్తున్నట్లు– ఎన్‌వీఎస్ రెడ్డి ప్రకటించారు. ఏప్రిల్ 1వ తేదీ నుంచి ఈ సేవలు అందుబాటులో ఉండనున్నట్లు వెల్లడించారు. అయితే ప్రతి సోమవారం నుంచి శుక్రవారం వరకే ఈ సమయ వేళలు అమలులో ఉండనున్నాయి. అంతేకాక ప్రస్తుతం విద్యార్థులకు ఇస్తున్న సూపర్ సేవర్ హాలిడే ఆఫర్ మార్చి 31తో ముగియనుంది. ఈ నేపథ్యంలో విద్యార్థులు 20 ట్రిప్పుల డబ్బులతో 30 ట్రిప్పులు వెళ్లే ఆఫర్‌ను మరో ఏడాది పొడిగించారు.

# నెం.9లో తాపీగా బ్యాటింగ్ కు ధోనీ

### ధోనీనీ ఏకిపారేస్తున్న సోషల్ మీడియా

17 ఏళ్ల తర్వాత సొంతగడ్డపై చిరకాల ప్రత్యర్థి రాయల్ చాలెంజర్స్ బెంగళూరు చేతిలో ఓటమిని చెన్నై సూపర్ కింగ్స్ అభిమానులు జీర్ణించుకోలేక పోతున్నారు. ముఖ్యంగా అసలు గెలిచేందుకు పోరాటం చేయకుండా, ఓటమి అంతరాన్ని తగ్గించడానికి ఆడటంపై మండిపడుతున్నారు. ఇక మాజీ కెప్టెన్, వెటరన్ ఎంఎస్ ధోనీపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. 197 పరుగుల టార్గెట్ ఛేదనలో 100 పరుగులకే సగం వికెట్లు కోల్పోయిన దశలో బ్యాటింగ్ కి రాకపోవడంపై మండిపడుతున్నారు. ఈ మ్యాచ్ లో 13వ ఓవర్లో శివమ్ దూబె ఔట్ కాగా, అప్పుడంతా ధోనీ బ్యాటింగ్ కి వస్తాడని అంతా ఎదురు చూశారు. అయితే అనూహ్యంగా స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ బ్యాటింగ్ కు వచ్చాడు. దీనిపై అందరూ విస్మయానికి గురయ్యారు. ఇక 16వ ఓవర్లో అశ్విన్ ఔటవడంతో అప్పుడు నెం.9లో తాపీగా ధోనీ బ్యాటింగ్ కు వచ్చాడు. దీనిపైనే ధోనీనీ ఏకిపారేస్తున్నారు. ధోనీ కెరీర్ లో ఇది అత్యంత లో పాయింట్ అని, ఇంతకన్నా అతను రిటైర్ అయితే మేలని సోషల్ మీడియాలో దుమ్మెత్తి పోస్తున్నారు. మరికొంతమంది ఫ్యాన్స్ సీఎస్కే ప్రణాళికలపై విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా కీలకమైన మ్యాచ్ లో పవర్ ప్లేలో మూడు వికెట్లు పడిపోగానే, గెలుపు కోసం ప్రయత్నించకపోవడం, ధోనీని నెం.9లో ఆడించడం తదితర అంశాలపై ఏకి పారేస్తున్నారు. ఇక తనపై తనకు నమ్మకం లేకనే ధోనీ నెం.9లో బ్యాటింగ్ కు వస్తున్నాడా..? అని ప్రశ్నిస్తున్నారు. మరికొంతమంది సందట్లో సడేమియా అన్నట్లు కేవలం హైప్, టికెట్లు అమ్ముకోవడం కోసమే ధోనీకి జట్టులో చోటు కల్పిస్తున్నారని విమర్శిస్తున్నారు. ఏదేమైనా ఆర్సీబీని చిత్తుగా ఓడించడాన్ని చూద్దామని ఆశగా స్టేడియంలోకి వచ్చిన సీఎస్కే ఫ్యాన్స్ కు ఆర్సీబీనే రిటర్న్ గిఫ్ట్ ఇచ్చింది. ఇక స్టేడియంలో కొంతమంది సీఎస్కే అభిమానులు అత్యుత్సాహం ప్రదర్శించారు. ఎరుపు రంగులో గల లాలీపాప్ లు ప్రదర్శిస్తూ, ఆర్సీబీ ప్లేయర్లను వెక్కిరించారు. ప్రతి సంవత్సరం ఈ సాలా కప్ నమ్ దే అంటూ ఆర్సీబీ ఫ్యాన్స్ తమ జట్టును ఉత్తేజపరుస్తూ ఉంటారు. దానికి కౌంటర్ గా మీకు కప్పు రాదు, లాలీపాపే గతి అంటూ వ్యంగంగా ఏడిపించేందుకు సీఎస్కే ఫ్యాన్స్ ఇలా చేశారు. అయితే చేపాక్ గడ్డపై 17 ఏళ్ల తర్వాత సీఎస్కేను ఓడించి ఆర్సీబీ ఘనంగా ఈ వెక్కిరింపులను తిప్పికొట్టింది. అలాగే సీజన్లో రెండో విజయం సాధించి పాయింట్ల పట్టికలో టాప్ లో నిలిచింది. శుక్రవారం టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్లకు 196 పరుగులు చేసింది. రజత్ పతిదార్ కెప్టెన్స్ ఇన్నింగ్స్ (32 బంతుల్లో 51)తో స్టన్నింగ్ ఫిఫ్టీ చేశాడు. నూర్ అహ్మద్ మూడు వికెట్లతో సత్తా చాటి, పర్పుల్ క్యాప్ ను సొంతం చేసుకున్నాడు. అనంతరం చెన్నై ఛేదనలో చేతులెత్తేసింది. ఓవర్లన్నీ ఆడి.. 8 వికెట్లకు 146 పరుగులు చేసింది. ఓపెనర్ రచిన్ రవీంద్ర (31 బంతుల్లో 41, 5 ఫోర్లు) టాప్ స్కోరర్ గా నిలిచాడు. జోష్ హేజిల్ వుడ్ 3 వికెట్లతో సత్తా చాటాడు.

# 'ధోనీ ధోనీ' అరుపులతో మార్మోగిన చెపాక్ స్టేడియం

2025 ఐపీఎల్‌లో స్టార్ ప్లేయర్ మహేంద్రసింగ్ ధోనీ వికెట్ కీపింగ్ స్కిల్స్‌లో అదరగొడుతున్నాడు. 43ఏళ్ల వయసులోనూ మైదానంలో చురుగ్గా కదులుతున్నాడు. శుక్రవారం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో మ్యాచ్‌లో ధోనీ మరోసారి తన మార్క్ చూపించాడు. ఆర్సీబీ ఓపెనర్ ఫిల్ సాల్ట్‌ను మెరుపు వేగంతో స్టంప్ ఔట్ చేసి ఔరా అనిపించాడు. ఒక్కసారిగా చెపాక్ స్టేడియం మొత్తం 'ధోనీ ధోనీ' అరుపులతో మార్మోగి పోయింది. ఆర్సీబీ ఓపెనర్లు సాల్ట్ ప్రారంభం నుంచే ధనాధన్ బ్యాటింగ్‌తో ఇన్నింగ్స్ ప్రారంభించాడు. 4 ఓవర్లకు 37పరుగులతో ఆర్సీబీకి మంచి ఆరంభం దక్కింది. అందులో సాల్ట్‌వే 31 రన్స్. ఈ దశలో ప్రమాకరంగా మారుతున్న సాల్ట్‌ను నూర్ అహ్మద్ బోల్తా కొట్టించాడు. ఐదో ఓవర్ ఆఖరి బంతిని సాల్ట్ ఆడబోయాడు. బంతి మిస్ అయ్యి ధోనీ చేతిలో పడింది. అంతే ధోనీ మెరుపు వేగంతో స్టంపింగ్ చేశాడు. థర్డ్ అంపైర్ రిప్లైలో చూడగా అది ఔట్‌గా తేలింది. దీంతో ధోనీ స్టంపింగ్‌కు స్టేడియం హోరెత్తిపోయింది. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఇదే సీజన్‌లో రీసెంట్‌గా ముంబయితో మ్యాచ్‌లోనూ ధోనీ కీపింగ్ స్కిల్స్‌తో ఔరా అనిపించాడు. ఈ మ్యాచ్‌లో సూర్యకుమార్‌ను కళ్లు చెదిరే స్టంపింగ్‌తో ఔట్ చేసి ధోనీ మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. 0.12 సెకన్లలోనే ధోనీ ఈ స్టంపౌట్ చేయడం విశేషం. తలా స్టంపింగ్‌కు సూర్య బిత్తరపోయి చూశాడు. అంపైర్ నిర్ణయం రాకముందే డగౌట్ వైపు వెళ్లాడు. ఇక మ్యాచ్ విషయానికొస్తే, తొలుత బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 196 పరుగులు చేసింది. కెప్టెన్ రజత్ పటీదార్ (51 పరుగులు) హాఫ్ సెంచరీతో రాణించాడు. ఫిల్ సాల్ట్ (31), విరాట్ కోహ్లీ (32), దేవత్ పడిక్కల్ (27), చివర్లో టిమ్ డేవిడ్ (22లి) ఆకట్టుకున్నారు. చెన్నై బౌలర్లలో నూర్ అహ్మద్ మూడు వికెట్లతో సత్తా చాటాడు. ఇక మతీశా పతిరణ 2, అశ్విన్, ఖలీల్ అహ్మద్ చెరో 1 వికెట్ దక్కించుకున్నారు.

# ధోనీ ఖాతాలో సూపర్ రికార్డ్



**చెపాక్ వేదికగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ 50 పరుగుల తేడాతో ఓడింది. ఆర్సీబీ నిర్దేశించిన 197 పరుగుల లక్ష్య ఛేదనలో చెన్నై 146-8కే పరిమితమైంది. అయితే మ్యాచ్ ఓడినప్పటికీ చెన్నై ఇన్నింగ్స్‌లో ధోనీ బ్యాటింగే హైలైట్. ఈ మ్యాచ్‌లో 9వ స్థానంలో బరిలోకి దిగినా 30 పరుగులతో అజేయంగా నిలిచి ఆకట్టుకున్నాడు. ధనాధన్ షాట్లతో ధోనీ అలరిస్తుంటే ప్రేక్షకులు ఫుల్ ఎంజాయ్ చేశారు.**

ముఖ్యంగా చివర్లో ఓవర్లో 2 సిక్స్‌లు, 1 ఫోర్‌తో చెపాక్ స్టేడియాన్ని ఉర్రూతలూగించాడు. ఈ క్రమంలోనే ఐపీఎల్ కెరీర్‌లో ఓ అరుదైన రికార్డ్ ఖాతాలో వేసుకున్నాడు. చెన్నై సూపర్ కింగ్స్ జట్టు తరఫున అత్యధిక పరుగులు బాదిన బ్యాటర్‌గా మహీ రికార్డ్ కొట్టాడు. 26 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద అతడు ఈ ఘనత సాధించాడు. ఈ క్రమంలోనే సీఎస్కే మాజీ ప్లేయర్ సురేశ్ రైనా (4687 పరుగులు)ను ధోనీ అధిగమించాడు. ఇప్పటివరకు చెన్నై తరఫున 204 ఇన్నింగ్స్‌ల్లో ధోనీ 4699 పరుగులు చేశాడు. కాగా, ఐపీఎల్ కెరీర్‌లో 9వ ప్లేస్‌లో బ్యాటింగ్‌కు రావడం ధోనీకి ఇది రెండోసారి.చెన్నై తరఫున అత్యధిక పరుగులు బాదిన బ్యాటర్లు

4699 - ధోని (204 ఇన్నింగ్స్)
4687 - సురేష్ రైనా (171 ఇన్నింగ్స్)
2721 - ఫాఫ్ డుప్లెసిస్ (86 ఇన్నింగ్స్)
2433 - రుతురాజ్ గైక్వాడ్ (67 ఇన్నింగ్స్)
1939 - రవీంద్ర జడేజా (127 ఇన్నింగ్స్)

ఈ సీజన్‌లో స్టంపింగ్‌లోనూ మహీ తన మార్క్ చూపిస్తున్నాడు. వికెట్ల వెనకాల మెరుపు వేగంతో కదులుతున్నాడు. ఇటీవల ముంబయితో మ్యాచ్‌లో సూర్యకుమార్ యాదవ్‌ను సూపర్ స్టంపింగ్ చేసిన మహీ, తాజా మ్యాచ్‌లో ఫిల్ సాల్ట్ కు చెక్ పెట్టాడు. ఈ రెండు స్టంపింగ్స్ కూడా రెప్పపాటు కాలంలో జరిగిపోవడం విశేషం. ప్రస్తుతం ఈ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. మహీ ఫైర్ అంటూ ఫ్యాన్స్ కామెంట్లు పెడుతున్నారు.

## పూరన్ కు స్వేచ్ఛ ఇవ్వాలనుకున్నాం

### లక్నో కెప్టెన్ పంత్ ఆసక్తికర వ్యాఖ్యలు

ఐపీఎల్ 2025 సీజన్ లో లక్నో సూపర్ జెయింట్స్ బోణీ కొట్టింది. తొలి మ్యాచులో ఢిల్లీ క్యాపిటల్స్‌పై గెలుపునకు దగ్గరకు వెళ్లి స్వీయ తప్పిదాలతో ఓడిపోయిన లక్నో.. తమ రెండో పోరులో మాత్రం అద్భుతమైన ఆటతీరు కనబరిచి సత్తా చాటింది. ఆల్ రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టింది. శార్దూల్ ఠాకూర్ బంతితో, పూరన్ బ్యాటుతో విజృంభించడంతో.. బలమైన సన్‌రైజర్స్‌కు అంతే బలంగా షాక్ తగిలింది. ఫలితంగా ఉప్పల్ స్టేడియం వేదికగా జరిగిన ఈ మాచులో 5 వికెట్ల తేడాతో లక్నో గెలిచింది.లక్నో జట్టులో మహ్మద్ షమి (1/37), ఇన్నింగ్స్ రెండో ఓవర్లో ఓపెనర్ మార్‌క్రమ్ (1) ఔటవడం తప్పితే.. మిగతావాళ్లు అద్భుతం చేశారు. సన్‌రైజర్స్ 200లోపే ఆలౌటైన పిచ్‌పై లక్నో చెలరేగిపోయింది. పూరన్ పూనకం వచ్చినట్టు ఊగిపోతూ బౌండరీలు, సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. కేవలం 18 బంతుల్లోనే హాఫ్ సెంచరీ బాదాడు. మిచె మార్ష్ కూడా చెలరేగి ఆడాడు. దీంతో 7.3 ఓవర్లలోనే ఆ జట్టు 100 పరుగుల మార్క్ ను టచ్ చేసింది. అయితే పూరన్ పరుగుల తుఫాన్‌ను కమిన్స్ (2/29) అడ్డుకున్నాడు. అతడి బౌలింగ్ లో పూరన్ ఎల్బీగా వెనుదిరిగాడు. దీంతో మార్ష్‌తో కలిసి రెండో వికెట్‌కు 116 పరుగుల భాగస్వామ్యం నమోదైంది. కమిన్స్ తర్వాతి ఓవర్లోనే మార్ష్ ఔటయ్యాడు. అయినా అప్పటికే లక్నో లక్ష్యానికి చేరువై విజయాన్ని అందుకుంది. అనంతరం పంత్ (15) త్వరగానే ఔటయ్యాడు. సమద్ (8 బంతుల్లో 22 నాటౌట్‌బీ 2ఐ4, 2ఐ6), మిల్లర్ (13 నాటౌట్) మ్యాచును ముగించారు.మ్యాచ్ అనంతరం విజయానికి గల కారణాన్ని లక్నో కెప్టెన్ పంత్ ఆనందం వ్యక్తం చేశాడు. గెలిచినప్పుడు అతిగా స్పందించి, ఓడినప్పుడు నిరాశ చెందనని చెప్పాడు.

# రవీంద్ర జడేజా అరుదైన రికార్డ్



**రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తో జరిగిన మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ భారీ తేడాతో ఓటమిపాలైంది. దాదాపు 16 ఏళ్ల తరువాత చెన్నై వేదిక మీద సీఎస్కే మీద ఆర్సీబీ జట్టు తొలి విజయాన్ని అందుకుంది. ఈ మ్యాచ్‌లో సీఎస్కే ఆర్ రౌండర్ రవీంద్ర జడేజా చరిత్ర సృష్టించాడు. చెన్నై చెపాక్‌లో సీఎస్కే ప్లేయర్ అరుదైన ఘనత సాధించాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ చరిత్రలో 3,000 పరుగులు చేయడంతో పాటు 100 వికెట్లు తీసిన తొలి ఆటగాడిగా రవీంద్ర జడేజా నిలిచాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తో జరిగిన మ్యాచ్‌లో సీఎస్కే ప్లేయర్ జడేజా 25 పరుగులు చేయడం ద్వారా ఈ మైలురాయిని చేరుకున్నాడు.**

ప్రపంచంలోని అత్యుత్తమ ఆల్ రౌండర్లో ఒకడు మాత్రమే కాదు. వరల్డ్‌లో బెస్ట్ ఫీల్డర్లలో ఒకడిగా జడేజా సత్తా చాటాడు. ఆర్సీబీతో పదహారేళ్ల తరువాత చెన్నైలో ఓడిన మ్యాచ్ లో జడేజా స్పిన్ మాయాజాలం పనిచేయలేదు. జడేజా 3 ఓవర్లు వేసి వికెట్ లేకుండానే 37 పరుగులు ఇచ్చాడు. ఆల్ రౌండ్ ప్రతిభతో %ఖూా% చరిత్రలో అరుదైన ఆటగాడిగా రవీంద్ర జడేజా నిలిచాడు. శుక్రవారం రాత్రి ఆర్సీబీతో జరిగిన మ్యాచ్‌లో 19 బంతుల్లో రెండు ఫోర్లు, ఒక సిక్సర్‌తో 25 పరుగులకు చేరుకోగానే ఐపీఎల్ కెరీర్ లో 3,000 పరుగుల మైలురాయిని అందుకున్నాడు. మరోవైపు లీగ్ చరిత్రలో 100 వికెట్లు తీసిన బౌలర్‌గా ఉన్నాడు. తద్వారా ఐపీఎల్ చరిత్రలో ఈ ఫీట్ సాధించిన ఏకైక ఆటగాడిగా జడేజా సరికొత్త చరిత్ర లిఖించాడు. ఓవరాల్‌గా ఐపీఎల్‌లో 30.76 సగటు, 7.64 ఎకానమీ రేటుతో 160 వికెట్లు పడగొట్టాడు. సీఎస్కేకు ఆడుతూ 133 వికెట్లు సాధించాడు. డ్వేన్ బ్రావో 140 వికెట్ల తరువాత రెండో స్థానంలో నిలిచాడు జడేజా. చెపాక్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచ్ లో చెన్నై సూపర్ కింగ్స్ 50 పరుగుల భారీ తేడాతో ఓడిపోయింది. కాగా, చెన్నై వేదికలో 2008లో సీఎస్కే మీద ఆర్సీబీ గెలిచింది. ఆ తరువాత 17 ఏళ్లలో చెన్నై గడ్డ మీద ఆర్సీబీ నెగ్గడం ఇదే తొలిసారి. టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ నిర్ణీత 20 ఓవర్లలో 196/7 పరుగులు చేసింది. కెప్టెన్ రజత్ పాటిదార్ 32 బంతుల్లో 51 పరుగులు చేసి కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడాడు. 197 పరుగుల లక్ష్యంతో దిగిన సీఎస్కే బ్యాటర్లు తడబాటుకు లోనయ్యారు. సీఎస్కే నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 146 పరుగులు మాత్రమే చేసింది. ఓపెనర్ రచిన్ రవీంద్ర 41 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ డకౌట్ అయ్యాడు. ఆర్సీబీ బౌలర్ జోష్ హాజిల్‌వుడ్ 3 వికెట్లు తీయగా, యష్ దయాల్ ఒకే ఓవర్లో రెండు వికెట్లు తీసి చెన్నైని ఇబ్బంది పెట్టారు. దాంతో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ప్రత్యర్థి చెన్నై గడ్డపై 17 ఏళ్లకు చారిత్రాత్మక విజయాన్ని అందుకుంది.

## కవ్విస్తే సిక్సర్ తో సరైన గుణపాఠం



చిరకాల ప్రత్యర్థి చెన్నై సూపర్ కింగ్స్ తో జరిగిన మ్యాచ్ లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ స్థాయికి తగ్గట్లుగ్గా ఆడలేకపోయాడు. 30 బంతుల్లో 31 పరుగులు చేసి, ఫ్యాన్ ను కాస్త నిరుత్సాహానికి లోను చేశాడు. నిజానికి ఇన్నింగ్స్ ప్రారంభం నుంచి చేపాక్ పిచ్ పై కోహ్లీ ఇబ్బంది పడ్డాడు. బంతిని సరిగ్గా టైమ్ చేయలేక పోయాడు. అయితే ఇన్నింగ్స్ 11వ ఓవర్లో మాత్రం మేజిక్ జరిగింది. అప్పటివరకు సాదాసీదాగా ఆడుతున్న కోహ్లీ.. ఒక్కసారిగా తన సుప్రీమసీని చూపించాడు. ఈ ఓవర్ ను స్లింగ్ యాక్షన్ బౌలర్ మతీషా పతిరాణ బౌల్ చేశాడు. తొలి బంతిని బౌన్సర్ వేయగా.. అది నేరుగా కోహ్లీ హెల్మెట్ కు తాకింది. దీంతో కంగారు పడిన ఆర్సీబీ ఫిజియో నేరుగా మైదానంలోకి వచ్చి కంకషన్ గురించి కోహ్లీని పరిశీలించాడు. ఆ తర్వాత కోహ్లీ మాత్రం నేరుగా రెండో బంతిని ఎదుర్కోడానికి సిద్ధమయ్యాడు. రెండో బంతిని కూడా పతిరాణ బౌన్సర్ వేయగా, అప్పటికే మంచి పొజిషన్ లోకి వచ్చిన కోహ్లీ.. దాన్ని సిక్సర్ గా మలిచాడు. దీంతో స్టేడియం మొత్తం హెూరెత్తిపోయింది. తాజాగా ఇందుకు సంబంధించిన వీడియో వైరలైంది. అభిమానులు ఈ పోస్టును షేర్లు, లైకులు చేస్తూ తమకు తోచిన కామెంట్లు పెడుతున్నారు. ఇక అప్పటివరకు నత్త నడకగా ఆడిన కోహ్లీ తర్వాతి బంతిని మిడ్ వికెట్ దిశగా చిప్ షాట్ ఆడి బౌండరీ సాధించాడు. దీంతో అతని స్ట్రైక్ రేట్ వందకు చేరుకుంది. అయితే తన జోరును అలాగే కొనసాగించాలని భావించిన కోహ్లీకి సీఎస్కే స్పిన్నర్ నూర్ అహ్మద్ షాకిచ్చాడు. అతని బౌలింగ్ స్లాగ్ స్వీప్ షాట్ ఆడగా, అది నేరుగా వెళ్లి ఫీల్డర్ చేతుల్లో పడింది. దీంతో కోహ్లీ ఇన్నింగ్స్ ముగిసింది. ఏదేమైనా షార్ప్ బౌన్సర్ తో కోహ్లీలోని ఆటగాడిని పత్తిరాణ రెచ్చగొట్టాడని, అందుకు తగిన ఫలితాన్ని అనుభవించాడని కోహ్లీ ఫ్యాన్స్ పండుగ చేసుకుంటున్నారు. ఈ సీజన్ లో అటు బ్యాటింగ్, ఇటు బౌలింగ్ లో దుర్భేధ్యంగా కనిపిస్తున్న ఆర్సీబీ.. సీజన్ లో వరుసగా రెండో విజయాన్ని సాధించింది. దీంతో పాయింట్ల పట్టికలో టాప్ ప్లేస్ ను దక్కించుకుంది. అలాగే సీఎస్కే సొంతగడ్డ చేపాక్ స్టేడియంలో 17 ఏళ్ల తర్వాత నెగ్గి, ఆత్మ విశ్వాసాన్ని నింపుకుంది. ఎప్పుడో 2008లో రాహుల్ ద్రవిడ్ నాయకత్వంలో చేపాక్ లో గెలిచిన ఆర్సీబీ.. గత 16 ఏళ్లుగా ఈ ఫీట్ నమోదు చేయలేక పోయింది. అయితే ఈసారి కొత్త కెప్టెన్ రజత్ పతిదార్ సారథ్యంలో మాత్రం తన సొంతగడ్డపై సీఎస్కేను మట్టి కరిపించింది.

# బాబర్ ఆజం ప్రత్యేక ఘనత



పాకిస్థాన్ స్టార్ బ్యాట్స్‌మన్ బాబర్ ఆజం న్యూజిలాండ్‌పై 83 బంతుల్లో 78 పరుగులు చేసి మంచి ఇన్నింగ్స్ ఆడాడు. కానీ బాబర్ ఆజం పాకిస్థాన్ జట్టును విజయపథంలో నడిపించలేకపోయాడు. బాబర్ ఆజం అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడినప్పటికీ పాకిస్థాన్ న్యూజిలాండ్‌తో జరిగిన మొదటి వన్డే మ్యాచ్‌లో 73 పరుగుల తేడాతో ఓడిపోయింది. అయితే బాబర్ హాఫ్ సెంచరీ సాధించడం ద్వారా ఓ ప్రత్యేక ఘనతను సాధించాడు. ఇది వన్డే క్రికెట్‌లో బాబర్ ఆజంకు 55వ అర్ధ సెంచరీ. ఈ ఘనతతో ఈ ఫార్మాట్‌లో అత్యధిక సెంచరీలు సాధించిన ఐదో పాకిస్థానీ క్రికెటర్‌గా యూనిస్ ఖాన్‌తో కలిసి బాబర్ ఆజం నిలిచాడు. ఈ జాబితాలో పాకిస్థాన్ మాజీ కెప్టెన్ ఇంజమామ్-ఉల్-హక్ 93 హాఫ్ సెంచరీలతో అగ్రస్థానంలో ఉన్నాడు. ఇంజమామ్ తర్వాత 77 హాఫ్ సెంచరీలు చేసిన మహ్మద్ యూసుఫ్, సయీద్ అన్వర్ 63, జావేంద్ మియాందాద్ 58 అర్ధ సెంచరీలు చేశారు. ఇటీవల ముగిసిన ఛాంపియన్స్ ట్రోఫీలో బాబర్ ఆజం ప్రదర్శన బాగా లేకపోవడంతో వన్డే సిరీస్‌కు ముందు అతను చాలా ఒత్తిడిలో ఉన్నాడని గమనించాలి. ఈ క్రమంలో టీ20 జట్టు నుంచి బాబర్ ఆజం తొలగించబడ్డాడు. కానీ వన్డేలలో బాబర్ ఆజం రాణించినా పనిని పూర్తి చేయలేకపోయాడు. రిజ్వాన్ ప్రదర్శన కూడా పేలవంగా ఉంది. కివీస్‌తో తొలి వన్డే మ్యాచ్‌లో కీపర్-బ్యాట్స్‌మన్ మహ్మద్ రిజ్వాన్ ప్రదర్శన నిరాశపరిచింది. రిజ్వాన్ 34 బంతుల్లో 30 పరుగులు చేశాడు. ఇటీవలే టీ20 కెప్టెన్ గా నియమితుడైన సల్మాన్ ఆఘా 58 పరుగులు చేశాడు. కానీ సల్మాన్ ఆఘాకు మరో ఎండ్ నుంచి ఎలాంటి మద్దతు లభించలేదు. చివరి ఆరుగురు బ్యాట్స్‌మెన్ మొత్తం మూడు పరుగులు చేయడం చాలా ఆందోళన కలిగించే విషయం. న్యూజిలాండ్ అంతర్జాతీయ బౌలర్ నాథన్ స్మిత్ నాలుగు వికెట్లు పడగొట్టి తన పనిని పూర్తి చేశాడు. మార్క్ చాప్‌మన్ తన అద్భుతమైన బ్యాటింగ్ ప్రదర్శనతో తన మూడో వన్డే సెంచరీని సాధించాడు. మార్క్ చాప్‌మన్ డారిల్ మిచెల్‌తో కలిసి 199 పరుగల భాగస్వామ్యాన్ని పంచుకున్నాడు. ఈ క్రమంలో న్యూజిలాండ్ మొదటి ఇన్నింగ్స్ లో 344 పరుగులు చేసింది. మార్క్ చాప్‌మన్ 111 బంతుల్లో 132 పరుగులు చేయగా.. డారిల్ మిచెల్ 76 పరుగులు చేశాడు. అరంగేట్రం చేసిన మహ్మద్ అబ్బాస్ 26 బంతుల్లో 52 పరుగుల వేగవంతమైన ఇన్నింగ్స్ ఆడాడు. అంతకు ముందు పాకిస్థాన్ అంతర్జాతీయ టీ-20 సిరీస్ లో ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది.



# లక్నోపై హైదరాబాద్ ఓటమికి కారణమేంటి?

ఐపీఎల్ 2025 సీజన్ లో సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు తమ రెండు మ్యాచులో లక్నో సూపర్ జెయింట్ చేతిలో ఘోర పరాభవం ఎదుర్కొంది. మార్చి 27వ తేదీన హైదరాబాద్ ఉప్పల్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచులో హైదరాబాద్ అభిమానులు పెట్టుకున్న ఆశలన్నీ అడియాసలు అయ్యాయి. ఈ మ్యాచులో టాస్ గెలిచిన లక్నో కెప్టెన్ రిషబ్ పంత్ బౌలింగ్ ఎంచుకున్నారు. హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 190 పరుగులు మాత్రమే చేసింది. హైదరాబాద్ బ్యాటింగ్ ఆరంభంలోనే ట్రావిస్ హెడ్ దూకుడుగా ఆడాడు. 47 పరుగులు చేశాడు. షార్ధూల్ ఠాకూర్ వేసిన వరుస దెబ్బలతో అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్ త్వరగా ఔట్ అయ్యారు. హెన్రిచ్ క్లాసెస్, నితిష్ కుమార్ రెడ్డి లు కొంత వరకు ఆదుకున్నప్పటికీ..లక్నో బౌలర్లు, ముఖ్యంగా శార్ధూల్ ఠాకూర్ వారిని కట్టడి చేశారు. చివరిలో అనికేత్ వర్మ వేడిగా ఆడి స్కోరును 190కి తీసుకువచ్చాడు. కానీ ఇది లక్నోను ఆపేందుకు సరిపోలేదు. 191 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన లక్నో నికోలస్ పూరన్ 26 బంతుల్లో 70 పరుగులు, మిచెల్ మార్ష్ 31 బంతుల్లో 52 పరుగులు చేశారు. కేవలం 16.1 ఓవర్లోనే విజయాన్ని అందుకుంది లక్నో. పూరన్ 6 ఫోర్లు, 6 సిక్సర్లతో చెలరేగిపోయాడు. మార్ష్ కూడా బాగా రాణించాడు. చివరిలో అబ్దుల్ సమద్ కూడా బాగానే రాణించాడు.

హైదరాబాద్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ 3 వికెట్లు తీసినా లక్నోను కట్టడి చేయలేకపోయాడు. కాగా ఈ ఓటమితో హైదరాబాద్ ఫ్యాన్స్ నిరాశకు లోనయ్యారు. ఏకంగా 300 పరుగుల టార్గెట్ పెట్టుకున్నారు. కానీ హైదరాబాద్ జట్టు 200కూడా చేయకపోవడంతో అభిమానుల్లో నిరాశ కనిపించింది. ఈ జట్టుపై హైప్ ఎక్కువైపోవడం కూడా సమస్యగా మారిందనే చెప్పవచ్చు. అంతకుముందు మ్యాచులో రాజస్థాన్ రాయల్స్ పై 286 స్కోర్ చేసిన హైదరాబాద్ అదే జోరును ఇక్కడ కొనసాగించలేదు. లక్నో బౌలర్లు, ముఖ్యంగా శార్ధూల్ ఠాకూర్,ప్రిన్స్ యాదవ్ లు హైదరాబాద్ బ్యాటింగ్ లైనప్ ను చాందిని చేశారు. ఈ విజయంతో లక్నో తమ తొలి పాయింట్లను సాధించగా..హైదరాబాద్ 6వ స్థానానికి పడిపోయింది. ఇక ఫ్యాన్స్ మాత్రం తమ జట్టు మరింత కసితో ఆడాలని కోరుకుంటున్నారు. సోషల్ మీడియా వేదికగా హైదరాబాద్ జట్టు గురించి పోస్టులు చేస్తున్నారు.



## కంటెంట్ ఓరియెంటెడ్ మూవీస్ చేస్తూ తెలుగు సినిమా అభివృద్ధిలో నా వంతు కృషి చేస్తా

– 'టీవీ9 వాట్ ఇండియా థింక్స్ టుడే' కార్యక్రమంలో హీరో విజయ్ దేవరకొండ

కథా బలమున్న చిత్రాల్లో నటిస్తూ తెలుగు సినిమా అభివృద్ధిలో ఒక స్టార్ హీరోగా తన వంతు కృషి చేస్తానని అన్నారు హీరో విజయ్ దేవరకొండ. టీవీ9 ఢిల్లీలో నిర్వహించిన 'వాట్ ఇండియా థింక్స్ టుడే' కార్యక్రమంలో గెస్ట్ గా పాల్గొన్నారు విజయ్ దేవరకొండ. హీరోగా తన సక్సెస్, గ్లోబల్ గా తెచ్చుకున్న గుర్తింపు, పాన్ ఇండియా ట్రెండ్ లో టాలీవుడ్ క్రియేట్ చేస్తున్న సెన్సేషన్ వంటి అంశాలతో పాటు తన కొత్త సినిమా "కింగ్ డమ్" విశేషాలు ఈ కార్యక్రమంలో తెలిపారు విజయ్ దేవరకొండ. హీరో విజయ్ దేవరకొండ మాట్లాడుతూ – హీరోగా గ్లోబల్ గుర్తింపు తెచ్చుకోవడం, ఇంతమంది అభిమానం పొందడం మాటల్లో చెప్పలేని సంతోషాన్నిస్తోంది. ఎంతోమంది ప్రతిభా వంతులు ఉన్నా, ఏ కొద్ది మందికో దక్కే అవకాశమిది. మనం అన్నిసార్లూ సక్సెస్ ఫుల్ సినిమాలు చేయకపోవచ్చు. కానీ ప్రతి సందర్భంలో ప్రేమించే ఫ్యాన్స్ ఉండటం నా అదృష్టం. స్టార్ గా ఎదిగిన తర్వాత నాలో కలిగిన ఫీలింగ్ ఒక రిలీఫ్ లాంటిది. మనం సాధించాల్సింది సాధించిన తర్వాత దక్కే సంతృప్తి అది. ఇప్పుడున్న టెక్నాలజీలో ప్రపంచం చాలా చిన్నదైంది. మనం K డ్రామాస్ చూస్తున్నాం, కొరియన్ బీటీఎస్ ను ఇష్టపడుతున్నాం. అలాంటప్పుడు సౌత్ సినిమాను నార్త్ ప్రేక్షకులు అభిమానించ డంలో ఆశ్చర్యం లేదు. సక్సెస్, ట్రెండ్ అనేది ఒక సర్కిల్ అయితే అందులో ఇప్పుడు టాలీవుడ్ వంతు వచ్చింది. రేపు మరో ఇండస్ట్రీ లీడ్ తీసుకోవచ్చు. మన దగ్గర ప్రతిభావంతులైన దర్శకులు ఉన్నారు. నేను ప్రతి ఒక్కరితో వర్క్ చేయాలని అనుకుంటున్నా. దర్శకులు నాగ్ అశ్విన్, తరుణ్ భాస్కర్, సందీప్ రెడ్డి వంగా తమ మొదటి సినిమా నాతో చేశారు. ఇవాళ నేనిక్కడ ఉన్నానంటే వారి కాంట్రిబ్యూషన్ ఎంతో ఉంది. రాజమౌళి గారు బాహుబలి తీసినప్పుడు అదొక పెద్ద రిస్క్. దాని ఫలితం ఎలా ఉంటుందో తెలియదు కానీ సాహసం చేశారు. ప్రతి ఇండస్ట్రీ ఇలాంటి స్ట్రగుల్ పడాలి. అప్పుడే ట్రెండ్ క్రియేట్ చేయగలదు. నా కొత్త సినిమా "కింగ్ డమ్" టీజర్ కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. తెలుగులో తారక్ అన్న, తమిళంలో సూర్య, హిందీలో రణ్ బీర్ కపూర్ తమ వాయిస్ లతో మా టీజర్ ను మరింత ఎఫెక్టివ్ గా చేశారు. వారి వాయిస్ వల్ల మా టీజర్ ఇంకా బాగా ఆడియెన్స్ కు రీచ్ అయ్యింది. ప్రేక్షకులకు సరికొత్త కథలు చెప్పాలి, టాలీవుడ్ సక్సెస్ లో నా వంతు కృషి చేయాలని ప్రయత్నిస్తున్నా. అన్నారు.

## 'ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ'తో ఆమని గారికి జాతీయ అవార్డు రావాలి..

– టైటిల్ పోస్టర్ లాంచ్ ఈవెంట్‌లో మురళీ మోహన్

మురళీ మోహన్, ఆమని ప్రధాన పాత్రధారులుగా ఉషారాణి మూవీస్ బ్యానర్ మీద వల్లూరి రాంబాబు నిర్మాతగా టి.వి. రవి నారాయణ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ'. ఈ చిత్రానికి రాహుల్ శ్రీవాస్తవ్ కెమెరామెన్‌గా పని చేశారు. కార్తిక్ కోడకండ్ల సంగీతాన్ని అందించారు. ఎం. రవి కుమార్ ఆర్ట్ డైరెక్టర్‌గా పని చేశారు. ఈ మూవీ టైటిల్ పోస్టర్ రిలీజ్ ఈవెంట్‌ను శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంబికా



కృష్ణ, రేలంగి నరసింహారావు వంటి వారు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. అనంతరం..

అంబికా కృష్ణ మాట్లాడుతూ .. 'డొక్కా సీతమ్మ లాంటి మహనీయులైన కథతో సినిమా తీస్తుండటం గొప్ప విషయం. ఇలాంటి గొప్ప వ్యక్తుల్ని, విషయాల్ని సినిమాల ద్వారా చూపిస్తే అందరికీ తెలుస్తుంది. ఇలాంటి వారి గురించి జనాలకు తెలియాలి. నాలుగు వందల ఎకరాలు అమ్మేసి అందరికీ అన్నం పెట్టిన మహనీయురాలు. ఆమని గారు చేస్తున్న ఈ పాత్రతో ఆమె మీద అందరికీ గౌరవం పెరుగుతుంది. ఆమె ఆర్టిస్ట్ కాదు హార్టిస్ట్. ఈ చిత్రాన్ని నిర్మిస్తున్న రాంబాబు, దర్శకుడికి ఆల్ ది బెస్ట్. ఇదొక గొప్ప చిత్రం కానుందని పిస్తుంది.' అని అన్నారు.

దర్శకుడు టి.వి. రవి నారాయణ్ మాట్లాడుతూ .. 'అందరిలాగే చిరంజీవి గారిని చూసి అభిమానిగా మారి ఇండస్ట్రీలోకి 2012లో వచ్చాను. చిరంజీవి అభిమానిగా, పవన్ కళ్యాణ్ అభిమానిగా ఒక మంచి పని చేయాలి, ఒక మంచి సినిమా చేయాలనే ఉద్దేశంతో ఉండేవాడిని. డొక్కా సీతమ్మ గారి గురించి పవన్ కళ్యాణ్ గారు చెప్పిన మాటలు నాలో ఎంతో స్ఫూర్తిని నింపాయి. ఒక అభిమానిగా ఆ సినిమాను తీసి చిరంజీవి గారికి పవన్ కళ్యాణ్ గారికి అంకితం చేద్దాం అనుకున్నాను. డొక్కా సీతమ్మ గారి చరిత్ర ప్రతి ఒక్కరికి తెలియాలనే ఉద్దేశంతోనే ఈ సినిమాను ప్రారంభించాం. డబ్బు కోసం నేను ఈ సినిమాను మొదలుపెట్టలేదు. కేవలం పవన్ కళ్యాణ్ గారి చిరంజీవి గారి అభిమానిగా ఓ మహనీయురాలి చరిత్రను తెలుగువాళ్లు అందరికీ తెలియాలి అనే ఉద్దేశంతోనే ఈ సినిమా మొదలుపెట్టాం. ఈ సినిమా నుంచి వచ్చిన ప్రతి ఒక్క రూపాయిని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి మా ప్రొడ్యూసర్ గారు, మా టీమ్ అంతా కలిసి విరాళంగా ఇస్తాం. డొక్కా సీతమ్మ పేరు మీద ఉన్న పథకానికి ఆ డబ్బులు విరాళంగా ఇస్తాం. మొదటి సినిమానే డొక్కా సీతమ్మ లాంటి మహనీయురాలైన కథతో చేస్తుండటం నా అదృష్టం. నా మొదటి చిత్రానికి సుచిత్రమ్మతో ఓ పాట చేయించాలని అనుకున్నాను. చంద్రబోస్ గారు ఇచ్చిన మాట సాయంతోనే ఈ సినిమా స్థాయి పెరిగింది. ఆమని గారు అద్భుతంగా నటించారు. మురళీ మోహన్ గారు అందించిన సహకారాన్ని మర్చిపోలేను. ఆర్ట్ డైరెక్టర్ రవన్న అద్భుతంగా సెట్స్ వేశారు. త్వరలోనే ట్రైలర్‌తో వస్తాం. ఈ చిత్రం అందరికీ నచ్చుతుందని భావిస్తున్నాను' అని అన్నారు.

మురళీ మోహన్ మాట్లాడుతూ .. 'డొక్కా సీతమ్మ వంటి మహనీయురాలి కథతో సినిమాను చేస్తున్నాం. అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పది. వచ్చిన ప్రతీ ఒక్కరికీ కడుపునిండా అన్నం పెట్టి పంపేవారు. ఇలాంటి గొప్ప వారి గురించి ప్రస్తుత తరానికి తెలియాలి. డైరెక్టర్ రవి గారు చాలా రీసెర్చ్ చేసి ఈ కథను తయారు చేశారు. ఆమని చాలా మంచి ఆర్టిస్ట్. అలాంటి గొప్ప ఆర్టిస్ట్‌కు డొక్కా సీతమ్మ పాత్ర వచ్చింది. ఆమని గారికి ఈ సినిమాతో జాతీయ అవార్డు రావాలి. అందరూ ఈ సినిమాను చూడాలి. నాకు ఇంత మంచి అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్' అని అన్నారు.

ఆమని మాట్లాడుతూ .. 'దర్శకుడు వచ్చి డొక్కా సీతమ్మ గారి కథను చెప్పారు. నేను బెంగళూర్‌కు చెందిన వ్యక్తిని. నాకు ఆమె గురించి ఎక్కువగా తెలీదు. దర్శకుడు కథ చెప్పిన తరువాత గూగుల్‌లో ఆమె గురించి సర్చ్ చేశాను. ఆవిడ ఎంత గొప్ప వ్యక్తి అన్నది నాకు అర్థమైంది. ఇలాంటి పాత్రలను చేయాలంటే రాసి పెట్టి ఉండాలి. ఇలాంటి పాత్ర దొరకడం నా అదృష్టం. మురళీ మోహన్ గారితో నటిస్తుండటం ఆనందంగా ఉంది. సుచిత్ర మాస్టర్ గారితో మళ్లీ పని చేస్తుండటం సంతోషంగా ఉంది. మంచి ఉద్దేశంతో ఈ చిత్రాన్ని చేస్తున్నాం. నాకు ఇంత మంచి అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్' అని అన్నారు.

నిర్మాత రాంబాబు మాట్లాడుతూ .. 'డొక్కా సీతమ్మ గారి కథను, చరిత్రను అందరికీ చెప్పాలనే ఉద్దేశంతోనే ఈ సినిమాను తీస్తున్నాం. డొక్కా సీతమ్మగా ఆమని గారి నటన అందరినీ ఆకట్టుకుంటుంది. త్వరలోనే ఈ చిత్రం ఆడియెన్స్ ముందుకు రానుంద'ని అన్నారు.

రేలంగి నరసింహారావు మాట్లాడుతూ .. 'డొక్కా సీతమ్మ లాంటి మహనీయుల కథను సినిమాగా అనుకోవడమే పెద్ద సాహసం. ఇలాంటి చిత్రాలు తీయాలంటే ఎంతో రీసెర్చ్ చేయాల్సి ఉంటుంది. డొక్కా సీతమ్మ అంటే బ్రిటీష్ వారికి కూడా తెలుసు. లండన్ రాజు గారి ఆహ్వానాన్ని కూడా తిరస్కరించి ఇక్కడే ఉండి అందరికీ సేవ చేశారు. ఇలాంటి చిత్రంలో డొక్కా జోగన్న పాత్రను మురళీ మోహన్ గారు, డొక్కా సీతమ్మగా ఆమని గారు నటిస్తుండటం వారి అదృష్టమ'ని అన్నారు.

సుచిత్రా చంద్రబోస్ మాట్లాడుతూ .. 'డొక్కా సీతమ్మ చరిత్రను తెరపైకి తీసుకువస్తున్న దర్శక, నిర్మాతలకు థాంక్స్. నాకు ఇంత మంచి అవకాశం రావడం ఆనందంగా ఉంది. డొక్కా సీతమ్మ గారి పాత్రను పోషించడం ఆమని అదృష్టం. ది బెస్ట్ ఇవ్వాలని టీం అంతా పోటీపడి, గొడవలు పడి సినిమాను చేస్తున్నామన'ని అన్నారు.



## "శివ శంభో చిత్రం రిలీజ్ డేట్ అనౌన్స్ చేసిన ఈటెల రాజేంద్ర"

"శివ శంభో చిత్ర యూనిట్ కి ఉగాది శుభాకాంక్షలు తెలిపిన ఈటల "

"ఏప్రిల్ 18న శివ శంభో చిత్ర విడుదల"

అనంత ఆర్ట్స్ పతాకంపై బొజ్జ రాజగోపాల్, సుగుణ దోరవేటి నిర్మించిన సంగీత సాహిత్య విలువలు కలిగిన భక్తి ప్రధానమైన చిత్రం శివ శంభో ఏప్రిల్ 18 న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నట్లు గౌరవ పార్లమెంటు సభ్యులు శ్రీ ఈటెల రాజేందర్ గారు ప్రకటించారు.

నర్సింగ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం భారతీయ కళలైన సంగీతం సాహిత్యం నృత్యం ప్రధానాంశాలు గా కలిగిన సందేశాత్మక చిత్రమని ఇటువంటి చిత్రాలను ఉత్తమ అభిరుచి గల ప్రేక్షకులు తప్పక ఆదరిస్తారనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వాళ్ళందరికీ విశ్వావసు నామ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంవత్సరం తెలంగాణ ప్రజలకు అన్నిరకాల శుభాలను ఇవ్వాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను అన్నారు. చిత్ర నిర్మాతల్లో ఒకరు, రచయిత, సంగీత దర్శకులు దోరవేటి మాట్లాడుతూ ఉత్తమాభిరుచి గల ప్రేక్షకులు తప్పకుండా తమ చిత్రాన్ని ఆదరిస్తారన్న విశ్వాసం ప్రకటించారు.



## యువతను ఆకట్టుకునే ఎలిమెంట్స్ తో రూపొందిన టీనేజ్ లవ్ స్టోరీ మధురం

ఏప్రిల్ 18న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్

యంగ్ హీరో ఉదయ్ రాజ్, వైష్ణవి సింగ్ జంటగా శ్రీ వెంకటేశ్వర ఎంటర్ టైన్మెంట్ పతాకంపై రాజేష్ చికిలే దర్శకత్వంలో అభిరుచి గల నిర్మాత యం.బంగార్రాజు నిర్మించిన చిత్రం మధురం. ఎ మెమొరబుల్ లవ్ అనేది ట్యాగ్ లైన్. టీనేజ్ లవ్ స్టోరీగా తెరకెక్కిన ఈ చిత్రం.. ఇప్పటికే షూటింగ్ తో సహ పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు కూడా పూర్తి చేసుకుని విడుదలకు రెడీ అవుతోంది. ఏప్రిల్ 18న గ్రాండ్ గా థియేటర్లలో విడుదల కానుంది.

ఈ సందర్భంగా హీరో ఉదయ్ రాజ్ మాట్లాడుతూ.. ' శ్రీ వెంకటేశ్వర ఎంటర్ టైన్మెంట్స్ అధినేత బంగార్రాజు గారు ఈ చిత్రంలో నటించే అవకాశం ఇచ్చి ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఈ చిత్రాన్ని నిర్మించారు. అలాగే దర్శకుడు రాజేష్ అత్యద్భుతంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. మా కెమెరామెన్ మనోహర్ ఎక్సలెంట్ ఫోటోగ్రఫీ చేశారు. అలాగే మా మ్యూజిక్ డైరెక్టర్ వెంకీ వీణ సూపర్బ్ సాంగ్స్ ఇచ్చారు. మధురం ఎ మెమొరబుల్ లవ్.. ఇట్స్ ఎ క్లీన్ యూత్ ఫుల్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్.. అందరూ ఎంజాయ్ చేసే విధంగా ఈ చిత్రం ఉంటుంది. ఈ సినిమా నాకు టర్నింగ్ పాయింట్ అవుతుంది" అని అన్నారు.

చిత్ర దర్శకుడు రాజేష్ చికిలే మాట్లాడుతూ.. '1990 నేపథ్యంలో జరిగే టీనేజ్ లవ్ స్టోరీ ఇది. అప్పటి స్కూల్ వాతావరణం, ఆటలు, అల్లర్లు, గొడవలు ఎలా ఉండేవో నేటి తరానికి కళ్ళకు కట్టిన్నట్లు చూపిస్తూ.. ఈ చిత్రాన్ని తెరకెక్కించడం జరిగింది. సినిమా చూశాక అప్పటి వాళ్ళ స్కూల్ డేస్.. కాలేజ్ డేస్ గుర్తుకు తెచ్చేలా ఈ మూవీ ఉంటుంది. ఎంతో కష్టపడి ఈ చిత్రాన్ని రూపొందించాం. మా నిర్మాత బంగార్రాజు మా వెన్నంటే ఉండి సపోర్ట్ చేస్తూ ఎంకరేజ్ చేశారు. అలాగే మా డిఓపి మనోహర్ బ్యూటిఫుల్ విజువల్స్ ఇచ్చాడు. ఈ సినిమా ప్రతి ఒక్కరికి కనెక్ట్ అయ్యేలా ఉంటుంది" అని చెప్పారు.

నిర్మాత యం బంగార్రాజు మాట్లాడుతూ.. "రొమాంటిక్ లవ్ ఎంటర్ టైనర్ గా ఈ చిత్రాన్ని తెరకెక్కించాం. పోస్ట్ ప్రొడక్షన్ సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్నాం. ఏప్రిల్ 18న సినిమా విడుదల చేస్తున్నాం. ఇప్పటికే నితిన్ గారు రిలీజ్ చేసిన టీజర్ కు మంచి స్పందన లభించింది. సినిమా కూడా అందరికీ నచ్చేలా ఉంటుంది" అని అన్నారు.

హీరోయిన్ వైష్ణవి సింగ్ మాట్లాడుతూ.."ఇదొక యూత్ ఫుల్ ఎంటర్టైనర్. ఇందులో నా క్యారెక్టర్ అందరిని అలరిస్తుంది. ఉదయ్ రాజ్ చాలా సపోర్ట్ చేశారు. ఇలాంటి మంచి కాన్సెప్ట్ లో అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు థాంక్స్" అని చెప్పారు.

## "28°C"మూవీ ప్రేక్షకుల్ని మెస్మరైజ్ చేస్తుంది

– డైరెక్టర్ డా. అనిల్ విశ్వనాథ్

"పొలిమేర" చిత్రం విజయంతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు దర్శకుడు డా. అనిల్ విశ్వనాథ్. ఆయన దర్శకత్వం వహించిన మొదటి సినిమా "28°C" ఏప్రిల్ 4న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఎమోషనల్ గా సాగే అద్భుతమైన ప్రేమ కథతో తెరకెక్కిన ఈ చిత్రంలో నవీన్ చంద్ర హీరోగా నటించగా..షాలినీ వడ్నికట్టి హీరోయిన్ గా కనిపించనుంది. "28°C" చిత్రాన్ని వీరాంజనేయ ప్రొడక్షన్స్ బ్యానర్ పై ప్రొడ్యూసర్ సాయి అభిషేక్ నిర్మిస్తున్నారు. ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో ఈ మూవీ హైలైట్స్ తెలిపారు డైరెక్టర్ డా. అనిల్ విశ్వనాథ్.



– "28°C" సినిమాతో నాకు ఎమోషనల్ కనెక్షన్ ఉంది. ఇది మొదటి సినిమా. స్క్రిప్ట్ ను బాగా లవ్ చేశాను. 2017లో స్టార్ట్ చేశాం. క్వాలిటీ పరంగా రాజీ పడకపోవ డంతో బడ్జెట్ పెరిగింది. 2020 మేలో రిలీజ్ చేయాలని ప్లాన్ చేశాం. మార్చి లో లాక్ డౌన్ వచ్చింది. ఆ తర్వాత సినిమాల రిలీజ్ ల పరిస్థితి ఎలా మారిందో మీకు తెలుసు. ఓటీటీకి ఆఫర్స్ వచ్చాయి గానీ మేము సినిమాకు పెట్టిన ఖర్చుకు వారు ఆడిగిన రేట్ కు సంబంధం లేదు. అందుకే మూవీని ఓటీటీకి ఇవ్వలేదు. పైగా మా సినిమాను థియేటర్స్ లో రిలీజ్ చేసుకోవాలనే కోరిక ఉండేది. ఏది జరిగినా మన మంచికే అనుకుంటా. "28°C" సినిమా ఇప్పుడు రిలీజ్ కావడం వల్ల మంచే జరిగిందని భావిస్తా

– ఇద్దరు మెడికల్ స్టూడెంట్స్ మధ్య జరిగే ప్రేమ కథ ఇది. థ్రిల్లింగ్ ఎలిమెంట్స్, సూపర్ న్యాచురల్ షేడ్స్ ఉంటాయి. మెడికల్ గా 28°C అనే అంశాన్ని కథలో మిక్స్ చేశాం. బ్రెయిన్ డ్యామేజీ అయిన వారు ఎక్కువ వేడి, చల్లదనం తట్టుకోలేరు. అది థియరీగా ఉంది. ఈ అంశాన్ని సినిమా కోసం ఎఫెక్టివ్ గా ఉపయోగించాం. టైటిల్ కనిపించే ప్రశ్నార్థకం మిమ్మల్ని సినిమా చివరి వరకు క్యూరియాసిటికి గురిచేస్తుంది.

– ఈ సినిమాను మొదట అడివి శేష్ కోసం అనుకున్నాం. అయితే శేష్ క్షణం తర్వాత బిజీ అవడం వల్ల కుదరలేదు. నవీన్ చంద్రకు స్క్రిప్ట్ చెబితే ఆయనకు బాగా నచ్చి చేసేందుకు ముందుకొచ్చారు. జార్జియాలో 25 డేస్ షూటింగ్ చేశాం. ఆ షెడ్యూల్ కోసం మేము పడిన కష్టం మాటల్లో చెప్పలేను. అనివార్య కారణాలతో రెండుసార్లు జార్జియాకు వెళ్లకుండా అధికారులు తిరిగి పంపేశారు. థర్డ్ టైమ్ మేము అక్కడికి వెళ్లి షూట్ చేయగలిగాం. మూడోసారి కెమెరా కిట్స్ ఉన్నబ్యాగులు మిస్ అయ్యాయి. జార్జియాలో షాపింగ్ చేసి వాటిని కొని షూటింగ్ చేశాం. ఇలాంటి ఎక్స్పీరియన్స్ లు చాలా ఉన్నాయి కాబట్టే "28°C" సినిమా అనుభవాలతో పుస్తకం రాయాలని అనుకున్నా.

– "28°C" రిలీజ్ ఆగిపోయినప్పుడు నా పర్సనల్, ప్రొఫెషనల్ కెరీర్ ప్రశ్నార్థకంలో పడింది. ఈ మూవీలో నేను కూడా ఇన్వెస్ట్ చేసి ఉన్నాను. సినిమా రిలీజ్ ఆగిపోయి నెక్ట్స్ ఏంటి అనే డైలమాలో ఉండేవాడిని. ఆత్మహత్య ఆలోచనలు కూడా కలిగేవి. అయితే బతికే సాధించాలనే పట్టుదలతో పొలిమేర స్క్రిప్ట్ చేసుకుని ఆ మూవీ బ్లాక్ బస్టర్ కావడంతో పొలిమేర 2 చేశాను. ఇప్పుడు పొలిమేర సిరీస్ లో థర్డ్ పార్ట్ చేస్తున్నాం. పొలిమేరతో వచ్చిన గుర్తింపుతో "28°C" సినిమా బాగా రిలీజ్ అవుతుందని నమ్ముతున్నా.

– నా స్నేహితుడు వంశీ నందిపాటి "28°C" సినిమా చూసి ఇంతమంచి మూవీని రిలీజ్ చేయాలని ముందుకొచ్చాడు. ఇప్పుడు మా లక్ష్యం ఈ సినిమాతో డబ్బులు సంపాదించడం కాదు మా ఫస్ట్ మూవీని థియేటర్స్ లో చూసుకోవడం. అందుకే వీలైనన్ని ఎక్కువ థియేటర్స్ ఇప్పించమని వంశీని అడిగాను. "28°C" సినిమా చూసి నవీన్ చంద్ర ఫ్యామిలీ మెంబర్స్ చాలా హ్యాపీగా ఫీలయ్యారు.

– "28°C" సినిమా రిలీజ్ కావడం ఆలస్యమైంది. అయితే అదృష్టవశాత్తూ ఇలాంటి కథతో మరే మూవీ థియేటర్స్ లో గానీ ఓటీటీలో గానీ రాలేదు. ఒకవేళ వచ్చి ఉంటే చాలా బాధపడేవాడిని. నేను యూనిక్ బ్యాక్ డ్రాప్స్ తో కథలు రాస్తాను. అదే నాకు అడ్వాంటేజ్ అయ్యిందని భావిస్తా. సినిమాను క్రిస్ప్ గా 2 గంటలు ఉంటుంది. అనవసర సన్నివేశాలు తీసేసి టు ది పాయింట్ మూవీని తెరపై చూపించబోతున్నాం.

– నా నెక్ట్స్ మూవీ పొలిమేర 3 త్వరలో సెట్స్ మీదకు తీసుకెళ్తాం. ఇది పీరియాడిక్ బ్యాక్ డ్రాప్ తో ఉంటుంది. సీజీ వర్క్ భారీగా ఉండబోతోంది. అందుకే ప్రీ ప్రొడక్షన్ కు ఎక్కువ టైమ్ పట్టింది. వచ్చే ఏడాది సంక్రాంతి సీజన్ కు రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నాం. పొలిమేర 3 పాన్ ఇండియా స్థాయిలో భారీ ప్రొడక్షన్ వ్యాల్యూతో ఉంటుంది. ఇందులో ఓ స్టార్ కీలక పాత్రలో నటిస్తారు.

– నేను షో రన్నర్ గా నా టీమ్ మెంబర్ నాని కాసరగడ్డ డైరెక్షన్ లో అల్లరి నరేష్ తో 12ఎ రైల్వే కాలనీ మూవీ చేస్తున్నాం. ఈ సినిమాకు స్క్రీన్ ప్లే రాశాను. నేను కెరీర్ మొదలుపెట్టినప్పుడు నాకు పెద్దగా సపోర్ట్ లేదు. నాకున్న గుర్తింపుతో ఇప్పుడు నా కొలీగ్స్ కు నేను ఆ సపోర్ట్ ఇవ్వాలని భావిస్తున్నా. నాకు షెర్లాక్ హోమ్స్ సాహిత్యం ఇష్టం. త్వరలో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ తో ఇన్వెస్టిగేటివ్ క్రైమ్ థ్రిల్లర్ మూవీ చేస్తున్నాను.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756